ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టము 1983

ANDHRA PRADESH LOKAYUKTA ACT 1983

*

ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (దర్యాప్తు) నియమములు 1984

ANDHRA PRADESH LOKAYUKTA AND UPA LOKAYUKTA (INVESTIGATION )RULES 1984

*

ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (అర్హత గల అథారిటీ) నియమములు 1984

ANDHRA PRADESH LOKAYUKTA AND UPA-LOKAYUKTA (COMPETENT AUTHORITY) RULES 1984

*

ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త (సవరణ) చట్టము 2019

ANDHRA PRADESH LOKAYUKTA (AMENDMENT) ACT 2019

*

ఆంధ్రప్రదేశ్ నిఘా కమిషను

(A.P. VIGILANCE COMMISSION)

*

విభాగపు దర్యాప్తుల చట్టము 1993

(DEPARTMENTAL INQUIRIES ACT 1993)

(RELEVANT SECTIONS)

*

తెలంగాణా లోకాయుక్త చట్టము 1983

(THE TELANGANA LOKAYUKTA ACT 1983)

# ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టము 1983

## (ANDHRA PRADESH LOKAYUKTA ACT 1983

## విషయసూచిక


| సెక్షన్ | శీర్షిక | పేజి సంఖ్య |
|---|---|---|
| 1. | సంక్షిప్త శీర్షిక, పరిధి మరియు ప్రారంభము | 1 |
| 2. | నిర్వచనములు | 1 |
| 3. | లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క నియామకము | 5 |
| 4. | లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త ఎటువంటి ఇతర పదవిని కలిగి ఉండుటపై నిషేధము | 6 |
| 5. | లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క పదవీకాలము మరియు ఇతర నిబంధనలు | 7 |
| 6. | లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క తొలగింపు | 8 |
| 7. | లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చేత పరిశోధించబడవలసిన విషయములు | 9 |
| 8. | లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చేత పరిశోధనకు లోబడి ఉండని విషయములు | 11 |
| 9. | ఫిర్యాదులకు సంబంధించి నిబంధన | 11 |
| 10. | పరిశోధనలకు సంబంధించి కార్యవిధానము | 12 |
| 11. | సాక్ష్యము | 14 |
| 12. | లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త యొక్క నివేదికలు | 15 |
| 13. | అబద్ధపు ఫిర్యాదులకు ప్రాసిక్యూషను | 17 |
| 13ఎ. | ఖర్చుల యొక్క విధింపు | 17 |
| 14. | లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క ఉద్యోగులు | 18 |
| 15. | సమాచారము యొక్క గోప్యత | 18 |
| 16. | లోకాయుక్త లేదా ఉపలోకాయుక్తకు ఉద్దేశ్యపూర్వక పరాభవమును లేదా ఆటంకము కలిగించుట లేదా అపకీర్తిని తీసుకొనివచ్చుట | 20 |
| 17. | మంచి నమ్మకముతో తీసుకొనిన చర్య యొక్క రక్షణ | 20 |
| 18. | లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త మొదలగువాటిపై అదనపు విధుల యొక్క ప్రదానము | 21 |
| 19. | అప్పగింతకు అధికారములు | 22 |
| 20. | నియమములు చేయుటకు అధికారములు | 22 |

..................... 23
21. అనుమానముల తొలగింపు ..................... 24
22. మినహాయింపులు ..................... 25
మొదటి షెడ్యూలు


**లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (పరిశోధన) నియమములు**

## ANDHRA PRADESH LOKAYUKTA AND UPA-LOKAYUKTA (INVESTIGATION) RULES 1984

## అధ్యాయము-1

## ప్రారంభిక వివరణ (Priliminary)


..................... 25
1. సంక్షిప్త శీర్షిక ..................... 25
2. నిర్వచనములు


## అధ్యాయము :2

## ఫిర్యాదులు, వాటి పరిశీలన మరియు సరినిరూపణ


..................... 27
3. ఫిర్యాదు ..................... 28
4. ఫిర్యాదు యొక్క పరిశీలన


## అధ్యాయము : 3


..................... 30
5. ప్రాథమిక నిజ నిరూపణ ..................... 32
6. పరిశోధన యొక్క ప్రారంభము ..................... 34
7. పరిశోధన నిర్వహించుట కొరకు కార్య విధానము ..................... 39
8. పరిశోధన పూర్తిచేయుట కొరకు కాలపరిమితిని లెక్క కట్టుట ..................... 39
9. పరిశోధన చేయుటకు తిరస్కారము మరియు పరిశోధన యొక్క నిలిపివేత ..................... 39
10. లోకాయుక్త చేత ప్రాథమిక సరి నిరూపణ మరియు పరిశోధన యొక్క బదిలీ ..................... 40
11. పత్రములు, అఫిడవిట్‌లు మరియు ప్రమాణ పూర్వక వాంగ్మూలముల నకళ్ళను ఇచ్చుట ..................... 40
12. లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క విచారణ స్థలము ..................... 40
13. పరిశోధన యొక్క ముగింపు ..................... 41
14. ఫిర్యాదు దారుని యొక్క మరణము

15. ఫిర్యాదు యొక్క ఉపసంహారణ ........ 41

15ఎ. పునఃస్థాపన మరియు పునఃసమీక్ష ........ 41

16. మధ్యంతర నివేదిక ........ 42

## అధ్యాయము : 4

## ఇతర నిబంధనలు

17. కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజరు యొక్క అమలు ........ 43

18. అబద్ధపు ఫిర్యాదులకు అభియోగము నమోదు ........ 43

19. కార్య నిర్వాహణ ........ 43

20. శేషాధికారములు ........ 44

21. కార్య వ్యవహారములు మరియు పరిశోధనలను క్రమబద్ధీకరించుటకు అధికారము ........ 44

22. నిర్దేశములు ఇచ్చుటకు లోకాయుక్త యొక్క అధికారము........ 44

23. కొన్ని రకముల ఫిర్యాదులకు నియమముల యొక్క అమలు ........ 44

24. నమూనా పత్రములు - 9........ 45- 56

## లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (అర్హత గల అధారిటీ) నియమములు

## ANDHRA PRADESH LOKAYUKTA AND UPA-LOKAYUKTA (COMPETENT AUTHORITY) RULES 1984

1. సంక్షిప్త శీర్షిక, ప్రారంభము మరియు వర్తనీయత ........ 57

2. నిర్వచనములు ........ 57

3. అర్హత గల అధారిటీ ........ 58

## ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త (సవరణ) చట్టము 2019

## ANDHRA PRADESH LOKAYUKTA (AMENDMENT) ACT 2019

1. సంక్షిప్త శీర్షిక, మరియు ప్రారంభము ........ 59

2. సెక్షను (3) యొక్క సవరణ ........ 59

## ఆంధ్రప్రదేశ్ నిఘా కమీషన్

## ( A.P. VIGILANCE COMMISSION)

1. ప్రారంభిక వివరణ ........ 60

2. స్థాపన ........................................ 60
3. అధికారములు ........................................ 60
4. విజిలెన్సు కమీషనరు నియామకము ........................................ 60
5. విజిలెన్సు కమీషనరు విధులు ........................................ 61
6. కమీషన్ యొక్క అధికార పరిధి మరియు అధికారములు ........................................ 61
7. ఉద్యోగులు ........................................ 67
8. నిఘా అధికారులు ........................................ 67
9. నిఘా అధికారుల విధులు ........................................ 68
10. జిల్లా కలెక్టర్లు ముఖ్య నిఘా అధికారులుగా ఉండుట ........................................ 68
11. విజిలెన్సు కమీషనరు విధులు ........................................ 69
12. అబద్ధపు ఫిర్యాదులు ........................................ 69

6

## విభాగపు దర్యాప్తుల చట్టము 1993

## (DEPARTMENTAL INQUIRIES ACT 1993)

## (RELEVANT SECTIONS)

## ఆంధ్రప్రదేశ్ విభాగపు దర్యాప్తుల (సాక్షుల హాజరు యొక్క అమలు మరియు పత్రముల యొక్క సమర్పణ) చట్టము 1993

1. సంక్షిప్త శీర్షిక మరియు పరిధి ........................................ 70
2. ఈ చట్టము వర్తించు విభాగపు దర్యాప్తులు ........................................ 70
5. దర్యాప్తు చేయుచున్న అధారిటీకి సాక్షుల యొక్క హాజరును అమలు చేయుటకు మరియు పత్రముల యొక్క సమర్పణను అమలుచేయుటకు అధికారము ........................................ 71
6. సెక్షను (5) లో నిర్దిష్టపరచబడిన అధికారములు వినియోగించబడగల భూభాగపు అవధులు (TERRITORIAL LIMITS) ........................................ 72
7. నమూనా పత్రములు FORMS........................................73 - 77

# తెలంగాణా లోకాయుక్త చట్టము 1983

## (THE TELANGANA LOKAYUKTA ACT 1983)

## (ACT NO. 11 OF 1983)

1. "తెలంగాణా లోకాయుక్త చట్టము 1983"ను మరింత సవరించుటకు ఒక చట్టము 2017 యొక్క సవరణ చట్టము: 31 ..... 78
2. "తెలంగాణా లోకాయుక్త చట్టము 1983" (ఇప్పటి నుండి ముఖ్య చట్టము అని ప్రస్తావించబడుచున్నది), సెక్షను (2)కు సవరణ ..... 79
3. ముఖ్య చట్టములో సెక్షను (3) లో సబ్‌సెక్షను (i) కి బదులుగా, దాని క్రింద గల మినహాయింపు నిబంధన కూడా కలుపుకొనబడి, సబ్‌సెక్షను చేర్చబడుట ..... 79
4. ముఖ్య చట్టములో సెక్షను (5) కు సవరణ ..... 80
5. ముఖ్య చట్టములో సెక్షను (21) పిదప సెక్షను (21ఎ) చేర్చబడుట ..... 80

# ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టము 1983

# (THE ANDHRA PRADESH LOKAYUKTA ACT 1983)

## 1. సంక్షిప్త శీర్షిక పరిధి మరియు ప్రారంభము :- (SHORT TITLE, EXTENT AND COMMENCEMENT) :-

(1) ఈ చట్టము "ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టము 1983" అని పిలువబడ వచ్చును.

(2) అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అంతటికి వర్తించును.

(3) అది, రాష్ట్ర ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ అధికార రాజపత్రములో నోటిఫికేషను చేత నియమించు అటువంటి తేది నుండి, అమలులోనికి వచ్చును.

(ఈ చట్టము 25/8/1983న రాష్ట్రపతి యొక్క ఆమోదము పొందినది మరియు 23/9/1983న ఆంధ్రప్రదేశ్ అధికార రాజపత్రములో మొదటిసారిగా ప్రచురించబడినది).

## 2. నిర్వచనములు - (DEFINITIONS) :-

ఈ చట్టములో సందర్భము వేరు విధముగా కోరినపుదు తప్ప;

(a) చర్య (Action)|:- అనగా, ఒక ప్రభుత్వ ఉద్యోగి చేత తీసుకొనబడిన ఒక నిర్ణయము చేత, సిఫారసు చేత లేదా పరిశీలన చేత లేదా ఏదేని ఇతర పద్ధతిలో, ఒక పరిపాలనా చర్య అని అర్థము మరియు అటువంటి చర్యకు సంబంధించి లేదా దానినుండి ఉత్పన్నమగుచున్న దానికి సంబంధించి, ఏదేని చర్యను చేయుట, చేయకుండుట లేదా వైఫల్యము కలుపుకొని; మరియు ఆ చర్యకు సంబంధించి అన్ని ఇతర వ్యక్తీకరణలు, తదనుగుణముగా అన్వయించు కొనబడవలెను;

(b) "ఆరోపణ (ALLEGATION)" ఒక ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించి అనగా, అటువంటి ప్రభుత్వ ఉద్యోగి, ఈ క్రింద పేర్కొన్న చర్యలకు పాల్పడినారను చేయు ఏదేని ధృవీకరణ (AFFIRMATION) ;

(i) తన పదవిని, తన కొరకు లేదా ఏదేని ఇతర వ్యక్తి కొరకు, ఏదేని లబ్ధిని లేదా ఉపకారమును పొందుటకు లేదా ఏదేని ఇతర వ్యక్తికి, అనుచిత హాని లేదా కష్టమును కలిగించుటకు, దుర్వినియోగపరచినారు;

(ii) అటువంటి ప్రభుత్వ ఉద్యోగిగా, తన విధులను నిర్వర్తించుటలో, అనుచిత లేదా అవినీతి ఉద్దేశ్యముతో ప్రేరేపించబడినారు మరియు దాని కారణమున ప్రభుత్వమునకు లేదా సాధారణ ప్రజానీకము చెందిన ఏదేని వ్యక్తికి లేదా ఒక వర్గమునకు నష్టమును కలిగించినారు; లేదా

(iii) అటువంటి ప్రభుత్వ ఉద్యోగిగా, అవినీతి కారణముగా, దోషిగా లేదా అతని హోదాలో, నిజాయితీ లేని కారణమున, దోషిగా నిర్ధారించబడినారు;

(c) "అర్హత కలిగిన అధారిటీ (COMPETENT AUTHORITY)", ఒక ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించి అనగా :-

| | |
|---|---|
| (i) ఒక మంత్రి,ముఖ్య కార్యదర్శి లేదా కార్యదర్శి విషయములో | ముఖ్యమంత్రి |
| (ii) శాసనసభ యొక్క ఏదేని సభ యొక్క సభ్యుడి విషయములో | శాసనసభ యొక్క స్పీకరు లేదా విషయానుసారముగా శాసన కౌన్సిలు యొక్క ఛైర్మను. |
| (iii) ఏదేని ఇతర ప్రభుత్వ ఉద్యోగి విషయములో | నిర్ధారించబడవలసిన అటువంటి అధారిటీ |

(d) "అవినీతి (CORRUPTION)" అనగా ఇండియన్ పీనల్ కోడు 1860" యొక్క అధ్యాయము 9 క్రింద, శిక్షింపబడునట్లు చేయబడిన ఏదేని లేదా వివిధ సమయములలో "అవినీతి నిరోధక చట్టము 1988", సవరించబడిన దాని క్రింద శిక్షింపబడునట్లు చేయబడిన ఏదేనిది, కలుపుకొనబడి అని అర్థము;

(e) "ప్రభుత్వము (GOVERNMENT)" అనగా ఒక రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(e-a) "ఇబ్బంది / సంకటము (GRIEVANCE)" అనగా అనుచిత పాలన ఫలితముగా తనకు అన్యాయము లేదా అనుచిత కష్టము జరిగినదని, ఒక వ్యక్తిచేత చేయబడిన ఒక క్లైము, అని అర్థము;

(f) "లోకాయుక్త" అనగా, సెక్షను (3) క్రింద లోకాయుక్తగా ఉండుటకు నియమించబడిన ఒక వ్యక్తి అని అర్థము;

(f-a) అనుచిత పరిపాలన (MALADMINISTRATION)" అనగా, ఈ క్రింద పేర్కొన్న విషయములకు సంబంధించి పరిపాలనా విధి యొక్క వినియోగములో భాగముగా తీసికొనబడిన లేదా తీసుకొనబడినట్లు పేర్కొనబడుచున్న ఒక చర్య అని అర్థము :-

(i) అటువంటి చర్య లేదా పరిపాలనా కార్య విధానము లేదా అటువంటి చర్యను పరిపాలించుచున్న అచరణ, సబబు కానిదిగా, అన్యాయమయినదిగా, అణచివేయునదిగా లేదా అనుచితముగా, వివక్ష చూపునదిగా ఉన్నది; లేదా

(ii) అటువంటి చర్య తీసుకొనుటలో లేదా పరిపాలనా కార్య విధానము లేదా అనుచిత ఆలస్యమును కలిగి ఉన్న అటువంటి పరిపాలన ఆచరణలో, ఉద్దేశ్యము పూర్వక నిర్లక్ష్యము లేదా అనుచిత ఆలస్యము జరిగినది.

(g) "మంత్రి (MINISTER)" అనగా, (ముఖ్యమంత్రి కాకుండ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కొరకు, మంత్రుల కౌన్సిలు యొక్క ఒక సభ్యుడు మరియు ఒక డెప్యూటి ముఖ్యమంత్రి, ఒక మంత్రి, ఒక మినిష్టరు ఆఫ్ స్టేటు, ఒక డెప్యూటి మంత్రి లేదా ఒక పార్లమెంటు, శెక్రటరి, కలుపుకొనబడి, అని అర్థము;

(h) "నోటిఫికేషన్" అనగా "ఆంధ్రప్రదేశ్ అధికార రాజపత్రము"లో ప్రచురించబడిన ఒక నోటిఫికేషను అని అర్థము మరియు "నోటిఫైడు" అను వ్యక్తీకరణ, తదనుగుణముగా అన్వయించుకొనబడవలెను.

(i) "అధికారి (OFFICER)" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క వ్యవహారములకు సంబంధించి, ఒక ప్రభుత్వ సేవకు నియమించబడిన, ఒక వ్యక్తి అని అర్థము;

(j) "విధించబడిన (PRESCRIBED)" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల చేత, విధించబడిన/నిర్ధారితమయిన, అని అర్థము;

(k) "ప్రభుత్వ ఉద్యోగి (PUBLIC SERVANT)" అనగా ఒక వ్యక్తి, ఎవరు, ప్రస్తుతము లేదా ఏదేని సమయములో :-

(i) క్లాజులో ప్రస్తావించబడిన ఒక మంత్రిగా ఉన్నారు;

(ii) రాష్ట్ర శాసన సభలలో, ఏదేని సభ యొక్క సభ్యుడు మరియు ఛీఫ్ విప్ కూడ కలుపుకొనబడి;

(iii) క్లాజు (i) లో ప్రస్తావించబడినట్లుగా ఒక అధికారి;

(iv) (1) జిల్లా ప్రజాపరిషత్తు యొక్క ప్రతి ఛైర్‌పర్సన్, ఉపఛైర్ పర్సన్ మరియు సభ్యులు మరియు మండల ప్రజా పరిషత్ యొక్క ప్రతి ప్రెసిడెంటు, మరియు సభ్యులు మరియు ఒక గ్రామ పంచాయితి యొక్క సర్పంచు, ఉపసర్పంచు మరియు సభ్యులు,

"ఆంధ్రప్రదేశ్ పంచాయతిరాజ్ చట్టము 1994" క్రింద లేదా దానిచేత ఏర్పాటు చేయబడిన చట్టమునకు చెందినవారు;

(2) ప్రస్తుతము అమలులో ఉన్న, సంబంధము గల శాసనము చేత లేదా ఆ శాసనము క్రింద ఏర్పాటు చేయబడిన ఒక మునిసిపల్ కార్పోరేషను యొక్క ప్రతి మేయరు, ప్రతి డెప్యూటి మేయరు మరియు ఎన్నుకొనబడిన సభ్యులు;

(3) "ఆంధ్రప్రదేశ్ మనిసిపాలిటీల చట్టము 1965" క్రింద ఏర్పాటు చేయబడిన, ఒక మునిసిపల్ కౌన్సిలు యొక్క ప్రతి ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, మరియు ఎన్నుకొనబడిన సభ్యులు;

(v) నిర్వహణ బాధ్యతలు అప్పగించబడి, ఏదేని పేరుతో పిలువబడుచున్న, పరిపాలనా మండలి (GOVERNING BODY) యొక్క ప్రతి ఛైర్మను లేదా ప్రెసిడెంటు; మరియు ఈ క్రింద పేర్కొన్న, సంస్థలకు సంబంధించిన, ప్రతి డైరెక్టరు లేదా సభ్యుడు :-

(1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉన్న ఏదేని స్థానిక అధారిటి;

(2) ఒక రాష్ట్ర శాసనము లేదా ఒక కేంద్ర శాసనము చేత లేదా వానిక్రింద స్థాపించబడిన మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్వకీయమయిన లేదా ప్రభుత్వము చేత నియంత్రించబడుచున్న (ఒక స్థానిక అధారిటీ కాని), ఏదేని శాసన బద్ధ సంస్థ లేదా కార్పొరేషను మరియు వివిధ సమయములలో రాజపత్రములో, నోటిఫికేషను చేత, దానిలోని ఆర్థిక ప్రయోజనమును పరిగణలోనికి తీసుకొని ఒక ప్రభుత్వము, నిర్దిష్ట పరచుటకు అవకాశము గల, ఏదేని ఇతర, బోర్డు లేదా కార్పొరేషను;

(3) "కంపెనీల చట్టము 1956" యొక్క సెక్షను (617) యొక్క అర్థమునకు లోబడి, ఏదేని కంపెనీ, దేనిలో 51% (శాతము)నకు తక్కువ కాకుండ, దానియొక్క చెల్లించబడిన మూలధనవాటా (PAID UPSHARE CAPITAL) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము యొక్క అధీనములో ఉన్నది లేదా అటువంటి కంపెనీ యొక్క ఒక అనుబంధ సంస్థ (SUBSIDIARY) గా ఉన్న కంపెనీ;

(4) ప్రభుత్వ నియంత్రణకు లోబడిఉన్న మరియు "ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిష్ట్రేషను చట్టము 2001" క్రింద రిజిష్టరు చేయబడిన ఏదేని సొసైటి;

(5) "ఆంధ్రప్రదేశ్ సహకార సొసైటీల చట్టము 1964" క్రింద మరియు "ఆంధ్రప్రదేశ్ పరస్పర సహకార సొసైటిల చట్టము 1995" క్రింద ఆపరేటివ్ రిజిష్టరు చేయబడిన లేదా రిజిష్టరు చేయబడినట్లు పరిగణించబడుచున్న, ఏదేని, సహకార సొసైటి, మరియు ఈ రాష్ట్రములో అంతటా లేదా ఏదేని భాగములో కార్యకలాపములు నిర్వహించుచున్నది.

(6) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము చేత స్థాపించబడిన, శాసన బద్ధమయిన లేదా శాసనబద్ధత లేని, ఒక కమిటీ లేదా బోర్డు యొక్క ఒక సభ్యుడు.

(vi) ఒక రాష్ట్ర శాసనసభ చేత చేయబడిన, శాసనము చేత స్థాపించబడిన, రాష్ట్రములోని, ఒక విశ్వవిద్యాలయమునకు చెందిన ప్రతి ఉపకులపతి (VICE CHANCELLOR) మరియు రిజిస్ట్రారు;

(vii) సబ్ క్లాజులు (iv) నుండి (vi) లలో, ప్రస్తావించబడినట్లుగా, ఒక స్థానిక అథారిటీ, విశ్వవిద్యాలయము, శాసన బద్ధ అథారిటీ లేదా కార్పొరేషను, సొసైటీ లేదా ఇతరసంస్థల, ఉద్యోగము లేదా జీతములో ఉన్న అధికారి;

(l) "కార్యదర్శి (SECRETARY)" అనగా ఒక ప్రభుత్వమునకు కార్యదర్శి, మరియు, ఒక Principal Secretary , ఒక second Secretary ఒక స్పెషల్ శెక్రటరి, ఒక అడిషనల్ శెక్రటరి, మరియు ఒక Joint Secretary కలుపుకొనబడి, అని అర్థము :-

(m) "ఉప లోకాయుక్త" అనగా సెక్షను(3) క్రింద, ఉపలోకాయుక్తగా నియమించబడిన ఒక వ్యక్తి.

## (3) <u>లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క నియామకము</u> :- <u>(APPOINTMENT OF LOKAYUKTA AND UPA-LOKAYUKTA)</u> :-

(1) ఈ చట్టము యొక్క నిబంధనలకు అనుగుణముగా, పరిశోధనను నిర్వహించు ఉద్దేశ్యము కొరకు, గవర్నరు, అతని సంతకము మరియు ముద్ర (Seal) కలిగిన వారెంటు చేత, లోకాయుక్త అని పిలువబడు ఒక వ్యక్తిని మరియు ఉప లోకాయుక్త లేదా ఉపలోకాయుక్తలు అని పిలువబడు, ఒకరు లేదా ఎక్కువ వ్యక్తులను, నియమించవలెను :-

అట్లు అయినను;

(a) ఒక లోకాయుక్తగా నియమించబడవలసిన ఒక వ్యక్తి, హైకోర్టు యొక్క ఒక న్యాయాధిపతిగా లేదా పదవీ విరమణ చేసిన ముఖ్య న్యాయాధిపతి గా ఉండవలెను;

(b) ఒక లోకాయుక్త, సంబంధిత హైకోర్టు యొక్క ముఖ్య న్యాయాధిపతితో సంప్రదించిన పిదప నియమించబడవలెను.

(c) ఒక ఉపలోకాయుక్త, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యొక్క ముఖ్య న్యాయాధిపతి చేత సమర్పించబడిన 5 పేర్లు కలిగిన, గ్రేడు (I) జిల్లా జడ్జిల పేర్లు కలిగిన, ఒక జాబితా నుండి, నియమించబడెదరు.

(2) (i) లోకాయుక్తగా నియమించబడవలసిన ప్రతివ్యక్తి అతని పదవిని చేపట్టుటకు ముందు, మొదటి షెడ్యూలు (First Schedule) లో ఈ ఉద్దేశ్యము కొరకు ఏర్పాటు చేయబడిన నమూనా (Form) నకు అనుగుణముగా, గవర్నరు ముందు, ఒక ప్రమాణమును లేదా ప్రతిజ్ఞ (Affirmation) చేయవలెను మరియు సంతకము చేయవలెను.

(ii) ఒక ఉపలోకాయుక్తగా నియమించబడవలసిన ప్రతివ్యక్తి, అతని పదవిని చేపట్టుటకు ముందు, మొదటి షెడ్యూలులో, ఈ ఉద్దేశ్యము కొరకు, ఏర్పాటు చేయబడిన నమూనా (Form) కు అనుగుణముగా, ఒక ప్రమాణము లేదా ప్రతిజ్ఞను, ఒక గవర్నరు లేదా అతని చేత ఆ విషయములో నియమించబడిన ఇతర వ్యక్తిముందు చేయవలెను మరియు సంతకము చేయవలెను.

(3) ఒక ఉపలోకాయుక్త, లోకాయుక్తా యొక్క పరిపాలనా నియంత్రణ క్రింద పనిచేయును మరియు ప్రత్యేకముగా ఈ చట్టము క్రింద, పరిశోధనల యొక్క అనుకూలమయిన పరిష్కారము కొరకు, ఒక లోకాయుక్త అతడు, అవసరమని భావించిన అటువంటి సాధారణ లేదా ప్రత్యేక నిర్దేశములను, ఉపలోకాయుక్తకు ఇవ్వవచ్చును.

అట్లయినను, ఈ సబ్‌సెక్షను లోనిది ఏదియును, ఒక లోకాయుక్తకు, ఒక ఉపలోకాయుక్త యొక్క ఏదేని, నిర్ణయము, పరిశీలన లేదా సిఫారసును ప్రశ్నించుటకు అధికారము ఇచ్చుచున్నట్లు అన్వయించుకొనబడకూడదు.

**(4) లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త ఏదేని ఇతర పదవిని కలిగి ఉండకుండుట - (LOKAYUKTA OR UPA-LOKAYUKTA TO HOLD NO OTHER OFFICE) :-**

(1) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త పార్లమెంటు యొక్క ఏదేని సభయొక్క లేదా ఏదేని రాష్ట్రము యొక్క శాసనసభ యొక్క సభ్యుడిగా ఉండకూడదు లేదా ఏదేని ట్రస్టు లేదా లాభదాయ పదవిని (లోకాయుక్త గా లేదా ఉపలోకాయుక్తగా, విషయానుసారముగా, అతని పదవి కాకుండ), కలిగియుండకూడదు లేదా ఏదేని రాజకీయ పార్టీతో సంబంధము కలిగి ఉండకూడదు, లేదా ఏదేని వ్యాపారమును నిర్వహించకూడదు లేదా ఏదేని వృత్తిని ఆచరించకూడదు.

(2) ఒక లోకాయుక్తగా నియమించబడవలసిన, లేదా విషయానుసారముగా, ఒక ఉపలోకాయుక్తగా నియమించబడవలసిన వ్యక్తి అతని పదవిని చేపట్టుటకు ముందు; :-

(a) అతడు పార్లమెంటు యొక్క లేదా ఏదేని రాష్ట్రము యొక్క శాసన సభ యొక్క సభ్యుడు అయిఉన్న ఎడల, అటువంటి సభ్యత్వమునకు రాజీనామా చేయవలెను; లేదా

(b) అతడు, ఏదేని, ట్రస్టు లేదా లాభదాయక పదవిని కలిగి ఉన్న ఎడల, రాజీనామా చేత లేదా వేరు విధముగా, అటువంటి పదవిని కలిగిఉండుట ఆపివేయవలెను; లేదా

(c) అతడు, ఏదేని రాజకీయ పార్టీతో, సంబంధము కలిగిఉన్న ఎడల దానితో ఆ సంబంధమును, త్రెంచుకొనవలెను.

(d) అతడు ఏదేని వ్యాపారమును, కొనసాగించుచున్న ఎడల, అటువంటి వ్యాపారము యొక్క నిర్వహణ మరియు యాజమాన్యములో, అతడు పాల్గొనుటను (తన యాజమాన్యమును పూర్తిగా వదిలివేయకుండ), ఆపివేయవలెను; లేదా

(e) అతడు, ఏదేని వృత్తి, అమలుచేయుచున్న ఎడల, అటువంటి వృత్తిని అవలంబించుట, నిలిపివేయవలెను.

**<u>సెక్షను (5) లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క పదవీకాలము మరియు ఇతర నిబంధనలు</u> - (<u>TERM OF OFFICE AND OTHER CONDITION OF LOKAYUKTA AND UPA-LOKAYUKTA</u>) :-**

(1) ఒక లోకాయుక్తగా లేదా ఉపలోకాయుక్తగా నియమించబడిన ప్రతివ్యక్తి, ఆపదవిలో, అతడు, ఆ పదవిని చేపట్టిన తేదీ నుండి 5 సంవత్సరములు ఉంటారు. అట్లయినను,

(a) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, గవర్నరును సంభోదిస్తూ, తన చేతితో వ్రాసిన (ఉత్తరము చేత), తన పదవికి రాజీనామా చేయవచ్చును ;

(b) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త అతని పదవినుండి, సెక్షను (6) నిర్దిష్టపరచబడిన పద్ధతిలో, తొలగించబడవచ్చును.

(2) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త యొక్క పదవి ఖాళీ అయిన ఎడల, లేదా ఒక లోకాయుక్త లేదా ఉప లోకాయుక్త, ఎటువంటి ఏదేని కారణము వలన, అతని పదవి యొక్క విధులను నిర్వర్తించలేకున్నపుడు, ఆ విధులు, సెక్షను (3) క్రింద, వేరొక ఇతర వ్యక్తి నియమించుబడునంత వరకు, మరియు అటువంటి పదవిని చేపట్టునంతవరకు, లేదా, విషయానుసారముగా, సంబంధిత లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త విధులలో మరలా చేరువరకు, వారి విధులు, ఈ క్రింద పేర్కొన్న వ్యక్తుల చేత నిర్వహించబడతాయి.

(a) ఎక్కడ, ఒక లోకాయుక్త యొక్క పదవి ఖాళీ అయినపుడు లేదా ఎక్కడ, ముందు పేర్కొనబడినట్లుగా, ఏదేని కారణము వలన, అతని పదవి యొక్క విధులను నిర్వర్తించలేనపుడు, ఆ విధులు ఉపలోకాయుక్త చేత లేదా అక్కడ, ఇద్దరు లేదా ఎక్కువ ఉపలోకాయుక్తలు ఉన్నపుడు, సంబంధిత గవర్నరు, ఆదేశము చేత, నిర్దేశించు, ఉపలోకాయుక్తలలోని, అటువంటి ఉపలోకాయుక్తచేత, నిర్వర్తించబడును;

(b) ఎక్కడ, ఒకలోకాయుక్త యొక్క పదవి ఖాళీ అయిన ఎడల లేదా ఎక్కడ, ముందు పేర్కొనబడిన ఏదేని కారణము వలన, ఒక లోకాయుక్త తన విధులను తానే స్వయముగా నిర్వర్తించలేకున్నప్పుడు, అతడు, అవిధముగా, నిర్దేశించునట్లు, ఇతర ఉపలోకాయుక్త చేత లేదా విషయానుసారముగా, ఒక నిర్దేశములో నిర్ధారించబడినట్లు, ఇతర ఉప లోకాయుక్తలలో, ఒకరిచేత, నిర్వర్తించబడును.

(3) పదవిలో ఉండుట ముగిసి పోయిన పిదప, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త ఆ పదవిలో మరలా నియమించబడుటకు అర్హత కలిగి ఉంటారు మరియు ఒక ప్రభుత్వము క్రింద లేదా సెక్షను (2) యొక్క క్లాజు (k) యొక్క సబ్ క్లాజు (v) లో ప్రస్తావించబడినట్లు, అటువంటి స్థానిక అథారిటీ, కార్పొరేషన్, ప్రభుత్వ కంపెనీ లేదా సొసైటీ క్రింద, 5 సంవత్సరములు కొనసాగించబడు ఉద్యోగమునకు కూడ, అర్హతను కలిగి ఉంటారు.

(4) ఒక లోకాయుక్తకు లేదా ఉపలోకాయుక్తకు చెల్లించబడు జీతము, వాస్తవముగా, ఉద్యోగమునకు సంబంధించి, వారు గడిపిన సమయమునకు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యొక్క ముఖ్య న్యాయాధిపతి లేదా న్యాయాధిపతి యొక్క జీతమునకు, వరుస క్రమములో, సమానముగా ఉండును.

(5) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్తకు చెల్లించబడవలసిన భత్యములు మరియు పింఛను మరియు ఇతర ఉద్యోగ షరతులు, వరుసక్రమములో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యొక్క ప్రధాన న్యాయమూర్తి లేదా న్యాయమూర్తికి చెల్లించబడువాని వలెనే ఉండును.

అట్లయినను, ఒక లోకాయుక్తకు లేదా ఉపలోకాయుక్తకు, చెల్లించబడవలసిన భత్యములు మరియు పింఛను మరియు ఇతర ఉద్యోగ షరతులు, అతని యొక్క నియామకము తదుపరి, అతనికి అననుకూలతను (disadvantage) కలిగించునట్లు మార్చబడకూడదు.

**సెక్షను (6) లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క తొలగింపు :- (REMOVAL OF LOKAYUKTA AND UPA-LOKAYUKTA) :-**

(1) ఒక లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త సంబంధిత రాష్ట్ర గవర్నరు చేత దుష్ప్రవర్తన (Mis Behaviour) లేదా అసమర్థత (incapacity) అను ఆధారము మీద తప్ప, మరి ఏ ఇతర ఆధారము, మీద తొలగించబడుటకు వీలులేదు:

అట్లయినను, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త అతనికి వ్యతిరేకముగా చేయబడిన ఆరోపణలకు సంబంధించి, ఒక విచారణలో అవి అతనికి తెలియజేయబడి మరియు, ఆ ఆరోపణల మీద తన వాదనను వినిపించుటకు ఒక అవకాశము ఇవ్వబడకుండ, తొలగించబడరు.

అట్లయినను, ఇంకను, ఏదేని అటువంటి దర్యాప్తు :-

(i) ఒక లోకాయుక్తకు సంబంధించి, ఒక గవర్నరు చేత, ప్రస్తుతము లేదా గతములో, సుప్రీంకోర్టు యొక్క న్యాయాధిపతిగా లేదా ఒక హైకోర్టు యొక్క ప్రధాన న్యాయమూర్తిగా ఉండి, ఈ విషయము కొరకు నియమించబడిన వ్యక్తిచేత మాత్రమే, నిర్వహించబడవలెను;

(ii) ఒక ఉపలోకాయుక్తకు సంబంధించి, దర్యాప్తు సంబంధిత గవర్నరు చేత, ప్రస్తుతము లేదా గతములో, సుప్రీంకోర్టు యొక్క న్యాయమూర్తిగా లేదా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యొక్క న్యాయమూర్తిగా ఉండి, ఈ దర్యాప్తు కొరకు, నియమించబడిన, ఒక వ్యక్తి చేత మాత్రమే నిర్వహించబడవలెను.

(2) పై సబ్ సెక్షను (i) యొక్క మినహాయింపు నిబంధన క్రింద, నియమించబడిన, ఒక వ్యక్తి అతడి దర్యాప్తు తదుపరి, తన నివేదికను, గవర్నరుకు, వీలు అయినంత త్వరగా, కాని 6 నెలల కాలపరిమితిని మించకుండ, శాసనసభ యొక్క ప్రతిసభ ముందు ఉంచబడుటకు, సమర్పించవలెను.

(3) పై సబ్‌సెక్షను (i) లో ఏమి ఉన్నను, ఒక గవర్నరు, ఒక లోకాయుక్తను లేదా ఉపలోకాయుక్తను, రాష్ట్ర శాసన నిర్మాణ మండలి యొక్క ప్రతిసభ యొక్క మొత్తము సభ్యులలో, మెజారిటీ సభ్యుల చేత మద్దతు ప్రకటించబడిన ప్రసంగము మీద మరియు సభలో హాజరు అయిన సభ్యులలో 2/3 వ వంతు సభ్యులు, ఆమోదమును ఓటింగు ద్వారా, అదే సమావేశములో అటువంటి తొలగింపుకు, గవర్నరుకు సమర్పించబడినపుడు తప్ప, తొలగించకూడదు.

**సెక్షను 7 - లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త చేత పరిశోధించబడవలసిన విషయములు - (MATTERS WHICH MAY BE INVESTIGATED BY LOKAYUKTA OR UPA-LOKAYUKTA) :-**

(1) ఈ చట్టము యొక్క నిబంధనలకు లోబడి ఒక లోకాయుక్త ఈక్రింద పేర్కొనబడిన వ్యక్తుల చేత లేదా వారి సాధారణ లేదా నిర్దిష్టమయిన ఆమోదముతో లేదా వారి ఆదేశముపై (BEHEST) తీసుకొనబడిన ఏదేని చర్యను, పరిశోధించవచ్చును:-

(i) ఒక మంత్రి లేదా ఒక కార్యదర్శి ;

లేదా

(ii) ఒక రాష్ట్ర శాసన నిర్మాణ మండలి యొక్క ఏదేని సభ యొక్క ఒక సభ్యుడు;

లేదా

(iii) ప్రస్తుతము అమలులో ఉన్న, సంబంధిత శాసనము క్రింద లేదా శాసనము చేత ఏర్పాటు చేయబడిన, ఒక మునిసిపల్ కార్పొరేషను యొక్క ఒక మేయరు;

లేదా

(iii-a) ఒక విశ్వ విద్యాలయము యొక్క ఒక ఉపకులపతి లేదా ఒక రిజిస్ట్రారు;

(iv) ప్రభుత్వము చేత, ఈ విషయములో, ప్రటించబడవలసిన, అటువంటి ప్రభుత్వ ఉద్యోగుల తరగతి లేదా, సెక్షనుకు చెందిన, ఏదేని ప్రభుత్వ ఉద్యోగి చేత, తీసుకొనబడిన లేదా ఆమోదించబడిన, ఏదేని చర్యకు సంబంధించి, ఎక్కడ, అటువంటి చర్యకు సంబంధించి, ఒక ఫిర్యాదును కలిగి ఉన్న ఒక ఆరోపణ చేయబడిన, ఏదేని ఒక విషయములో, ఒక లోకాయుక్తతో సంప్రదించిన మీదట లేదా అటువంటి చర్య, ఒక లోకాయుక్త అభిప్రాయములో, ఒక ఆరోపణ యొక్క విషయముగా (subject) ఉండవచ్చును లేదా ఉండుటకు అవకాశము కలదు.

(2) ఈ శాసనము యొక్క నిబంధనల కు లోబడి, ఒక ఉపలోకాయుక్త సబ్‌సెక్షను (i) లో ప్రస్తావించబడని, ఏదేని ప్రభుత్వ ఉద్యోగి చేత తీసుకొనబడిన ఏదేని చర్యను లేదా అతని యొక్క నిర్దిష్టమయిన లేదా సాధారణ ఆమోదముతో తీసుకొనబడిన ఏదేని చర్యను, ఏదేని విషయములో, ఎక్కడ, అటువంటి చర్యకు సంబంధించి ఒక ఆరోపణను కలిగి ఉన్న ఒక ఫిర్యాదు చేయబడినది, లేదా ఒక ఉపలోకాయుక్త అభిప్రాయములో, అటువంటి చర్య ఒక ఆరోపణ యొక్క విషయముగా (subject) ఉండవచ్చునో లేదా ఉండినదో, దానిని, పరిశోధించవచ్చును.

(3) పై సబ్‌సెక్షను (2) లో ఏమిఉన్నను, ఒక లోకాయుక్త, వ్రాతపూర్వకముగా నమోదు చేయబడవలసిన కారణముల మీద, ఆ సబ్‌సెక్షను క్రింద, ఒక ఉపలోకాయుక్త చేత పరిశోధించబడవలసిన ఏదేని చర్యకు సంబంధించి, ఏదేని ఆరోపణను, అటువంటి చర్యకు సంబంధించి, ఒక లోకాయుక్తకు, ఒక ఫిర్యాదు చేయబడినను లేదా చేయబడకున్నను, పరిశోధించవచ్చును.

(4) ఎక్కడ, ఈ శాసనము క్రింద, ఇద్దరు లేదా ఎక్కువ ఉపలోకాయుక్తలు నియమించబడినపుడు, ఒక లోకాయుక్త, సాధారణ లేదా ప్రత్యేక ఆదేశములు చేత, ఈ చట్టము క్రింద, వారి చేత పరిశోధించబడవలసిన విషయములను, ప్రతి ఒక్కరికి అప్పగించవచ్చును.

అట్లు అయినను, ఈ చట్టము క్రింద, ఒక ఉపలోకాయుక్త చేత చేయబడిన, ఎటువంటి నేర పరిశోధన లేదా అతనిచేత చేయబడిన ఏదేనిది లేదా తీసుకొనబడిన ఏదేని చర్య, అటువంటి పరిశోధనకు సంబంధించి తీసుకొనబడినది, అటువంటి నేరపరిశోధన, అటువంటి ఆదేశము ద్వారా, అతనికి అప్పగించబడని ఒక విషయమునకు, సంబంధించినది అను ఆధారము మీద, ప్రశ్నించబడదు.

**(8) సెక్షను 8 – (SECTION8) :- లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త చేత పరిశోధనకు లోబడి ఉండని విషయములు :-**

**(MATTERS NOT SUBJECT TO INVESTIGATION BY LOKAYUKTA OR UPA-LOKAYUKTA) :-**

(1) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఈ క్రింది విషయములకు సంబంధించి, ఏదేని ఆరోపణ పై, పరిశోధనను నిర్వహించదు :–

(a) దానిపై (ఆరోపణపై) "ప్రభుత్వ ఉద్యోగుల (దర్యాప్తుల) చట్టము 1850" క్రింద ఒక లాంఛిత ప్రాయ మరియు ఒక ప్రభుత్వ దర్యాప్తు ఆదేశించబడినది;

(b) "సదరు ఆరోపణకు సంబంధించిన ఒక విషయము "కమీషన్‌ల యొక్క దర్యాప్తు చట్టము1952" (Commissions of inquiry Act 1952) " క్రింద, దర్యాప్తుకు పరామర్శ చేయబడినది; మరియు

ఒక విషయములో, ఒక లోకాయుక్త లేదా ఉప–లోకాయుక్త, విషయానుసారముగా, అటువంటి దర్యాప్తు కొరకు, తన ముందస్తు ఆమోదమును ఇచ్చినారు.

అట్లయినను, అటువంటి ఆమోదమునకు, ఒక దరఖాస్తు యొక్క సమర్పణ, తదుపరి, లోకాయుక్త చేత లేదా ఉపలోకాయుక్త చేత, విషయానుసారముగా, అటువంటి దరఖాస్తు, దరఖాస్తు యొక్క స్వీకరణ పిదప, 90 రోజులలోపు, దర్యాప్తును నిలిపివేయుచున్న సమాచారము ఇవ్వబడని ఎడల, ఒక ఆమోదము ఇవ్వబడినట్లుగా పరిగణించబడుతుంది.

(2) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఒక ఆరోపణకు సంబంధించిన ఏదేని దర్యాప్తును, ఒక ఫిర్యాదు, అది జరిగినట్లు ఆరోపించబడిన తేదీ నుండి ఆరు సంవత్సరముల పిదప చేయబడినపుడు లేదా ఫిర్యాదు చేయుచున్న వ్యక్తికి, ఫిర్యాదు చేయబడిన చర్య, అది జరిగినదని, అతనికి తెలిసిన తేదీనుండి, ఒక సంవత్సరము తదుపరి చేయబడినపుడు, రెండింటిలో, ఏది తదుపరి సంభవించిన, అపుడు, దానికి సంబంధించి, ఎటువంటి పరిశోధనను నిర్వహించదు.

**(9) ఫిర్యాదులకు సంబంధించి నిబంధన - (PROVISION RELATING TO COMPLAINTS) :-**

(1) ఈ చట్టము యొక్క నిబంధనలకు లోబడి, ఈ చట్టము క్రింద ఒక ఫిర్యాదు ఏదేని వ్యక్తిచేత, ఒక ఆరోపణ విషయములో, ఒక లోకాయుక్తకు లేదా, ఉపలోకాయుక్తకు చేయబడువచ్చును లేదా బాధితుడయిన (aggrieved) ఒక వ్యక్తిచేత, ఏదేని చర్యకు సంబంధించి, చేయబడవచ్చును.

2) ప్రతిఫిర్యాదు, అటువంటి రూపములో (form) చేయబడవలెను మరియు నిర్ధారితమయిన అటువంటి అఫిడవిట్‌లతో కూడ సమర్పించబడవలెను.

(3) అమలులో ఉన్న ఏదేని ఇతర శాసనములోఏమి ఉన్నను, ఒక పోలీసు కస్టడీ లేదా జైలు లేదా ఏదేని శరణాలయములో, ఒక వ్యక్తి చేత లేదా పిచ్చిపట్టిన వ్యక్తులకు సంబంధించిన శరణాలయములో ఉన్న వాని చేత, ఒక లోకాయుక్తకు లేదా ఉపలోకాయుక్తకు వ్రాయబడిన ఏదేని ఉత్తరము, తెరువబడకుండగ మరియు ఎటువంటి ఆలస్యము లేకుండ, సంబంధిత పోలీస్ అధికారి లేదా అటువంటి కారాగారము, శరణాలయము లేదా ఇతర స్థలము యొక్క అధీన బాధ్యతలు కలిగియున్న ఇతర వ్యక్తి చేత, సంబోధించబడిన (addressed) వారికి సమర్పించబడవలెను మరియు ఒక లోకాయుక్త లేదా విషయానుసారముగా, ఉపలోకాయుక్త అటువంటి ఉత్తరమును సబ్ సెక్షను (2) యొక్క నిబంధనలకు అనుగుణముగా, చేయబడిన ఒక ఫిర్యాదుగా, పరిగణించెదరు.

**(10) <u>పరిశోధనలకు సంబంధించి కార్య విధానము - (PROCEDURE IN RESPECT OF INVESTIGATIONS)</u> :-**

(1) ఎక్కడ ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, అది తగినదని భావించిన, అటువంటి ప్రాథమిక పరిశీలన చేసిన పిదప, ఈ చట్టము క్రింద, ఏదేని పరిశోధనను చేయుటకు ప్రతిపాదించిన ఎడల, అతడు :–

(a) సంబంధిత ప్రభుత్వ ఉద్యోగికి మరియు సంబంధిత అర్హత గల అధారిటీకి, ఫిర్యాదు యొక్క ఒక నకలును, లేదా తానే స్వయముగా నిర్వహించుటకు ప్రతిపాదించుచున్న ఏదేని పరిశోధన విషయములో, దాని కొరకు గల ఆధారములను ప్రకటించుచున్న ఒక నివేదికను, పంపవలెను;

(b) సంబంధిత ప్రభుత్వ ఉద్యోగికి, అటువంటి ఫిర్యాదు లేదా ప్రకటన పత్రము (statement) మీద, తన వ్యాఖ్యానములను ఇచ్చుటకు, ఒక అవకాశమును ఇవ్వలెను; మరియు,

(c) సంబంధిత పరిశోధనకు సంబంధించిన పత్రముల యొక్క రక్షిత అధీనమునకు (safe custody), అతడు తగినదని భావించిన అటువంటి ఆదేశములను చేయవచ్చును.

(2-a) పై సబ్ సెక్షను (i) లో ప్రస్తావించబడిన, ప్రతి ప్రాథమిక పరిశీలన, ఆంతరంగికముగా (private) నిర్వహించబడవలెను మరియు ప్రత్యేకించి, ప్రాథమిక పరిశీలన కు ముందు లేదా ప్రాథమిక పరిశీలన జరుగు సమయములో, ఫిర్యాదుదారుని యొక్క గుర్తింపు మరియు పీడితుడు అయిన (affected) ప్రభుత్వ ఉద్యోగి యొక్క గుర్తింపు, ప్రజలకు లేదా పత్రికలకు వెల్లడించబడకూడదు; కాని, పై సబ్ సెక్షను (i) లో ప్రస్తావించబడిన నేరపరిశోధన, బహిరంగముగా నిర్వహించబడవలెను.

అట్లయినను, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, అటువంటి నేరపరిశోధనను, అంతరంగికముగా, ఆ విధముగా చేయుట తగును అని భావించిన ఎడల, నమోదు చేయబడవలసిన కారణము మీద, నిర్వహించవవచ్చును.

(b) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, ప్రభుత్వ ఉద్యోగుల నియమములలో, నిర్ధారితమయినట్లు, ఫారం నెం:7 లో, నోటీసు ఇవ్వబడిన తేది నుండి ఒక సంవత్సర కాలపరిమితి లోపల, నేరపరిశోధనను పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను; మరియు, ఆ విధముగా పూర్తిచేయలేనపుడు, అతడు అటువంటి అశక్తతకు కారణములను నమోదు చేయవలెను.

(3) ముందు పేర్కొనబడినట్లుగా తప్ప, ఏదేని నేరపరిశోధనను నిర్వహించుటకు ఒక కార్యవిధానము, ఒక లోకాయుక్త, లేదా విషయానుసారముగా, ఒక ఉపలోకాయుక్త ప్రతి కేసు యొక్క పరిస్థితులలో, తగును అను భావించిన, అటువంటి పద్ధతిలో ఉండును.

(4) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, అతని వివేచనాధికారములలో (discretion), ఒక ఆరోపణకు సంబంధించిన, ఏదేని ఫిర్యాదు యొక్క పరిశోధనను, ఆ ఫిర్యాదు, ఈ క్రింద పేర్కొనబడినట్లుగా ఉన్న ఎడల చేయుటకు తిరస్కరించ వచ్చును లేదా పరిశోధనను నిలిపివేయవచ్చును :-

(a) ఒక ఫిర్యాదు, అల్పమయినది లేదా విసుగుపుట్టించునదిగా (frivolous or vexatious) లేదా మంచి నమ్మకముతో, వేయబడలేదు; లేదా

(b) నేర పరిశోధనకు, తగిన ఆధారములు లేవు, లేదా, విషయానుసారముగా, పరిశోధనను కొనసాగించుట కొరకు తగిన ఆధారములు లేవు; లేదా

(c) ఫిర్యాదు దారునికి, ఇతర తరుణోపాయములు/ మార్గములు అందుబాటులో ఉన్నవి మరియు విషయము యొక్క పరిస్థితులలో, ఫిర్యాదు దారునికి, అటువంటి తరుణోపాయములను ఉపయోగించుకొనుట, మరింత తగినదిగా ఉండును.

(5) ఏదేని విషయములో, ఎక్కడ, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఒక ఫిర్యాదును విచారించకూడదని నిర్ణయించినపుడు లేదా ఒక ఫిర్యాదుకు సంబంధించి ఏదేని పరిశోధన కొనసాగించిన బదుటను నిలిపివేయుటకు నిశ్చయించినపుడు, అతడు, దానికిగల కారణములను, నమోదు చేసెదరు మరియు ఆ విషయమును ఫిర్యాదు దారునికి మరియు సంబంధిత ప్రభుత్వ ఉద్యోగికి తెలియచేసెదరు.

**(11) సాక్ష్యము - (EVIDENCE) :-**

ఈ సెక్షను యొక్క ఇతర నిబంధనలకు లోబడి మరియు ఈ చట్టము క్రింద చేయబడిన, ఏదేని పరిశోధన ఉద్దేశ్యము కొరకు (అటువంటి పరిశోధనకు ముందు, ఒక ప్రాథమిక పరిశీలన, ఏదేనిది కూడ కలుపుకొనబడి) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఏదేని ప్రభుత్వ ఉద్యోగిని లేదా ఏదేని ఇతర వ్యక్తిని, ఎవరు, అతడి అభిప్రాయములో, పరిశోధనలకు సంబంధించిన, ఏదేని సమాచారమును ఇవ్వగలరో లేదా పత్రములను సమర్పించగలరో, అటువంటి, ఏదేని సమాచారమును ఇవ్వమని లేదా ఏదేని అటువంటి పత్రమును, సమర్పించమని కోరవచ్చును.

(2) ఏదేని అటువంటి పరిశోధన, ఉద్దేశ్యము కొరకు (ప్రాథమిక పరిశీలన కూడ కలుపుకొని), ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త "సివిల్ ప్రొసీజరు కోడు 1908" క్రింద, ఈ క్రింది విషయములకు సంబంధించి, ఒక వ్యాజ్యమును, విచారించునపుడు, ఒక సివిల్ కోర్టు యొక్క అన్ని అధికారములను కలిగియుండును; అనగా, :-

(a) ఏదేని వ్యక్తి యొక్క హాజరును కోరుట మరియు దానిని అమలుపరచుట మరియు, ఆ వ్యక్తిని ప్రమాణము పై పరీక్షించుట;

(b) ఏదేని పత్రము యొక్క కనుగొనబడుటను మరియు సమర్పణను కోరుట;

(c) అఫిడవిట్‌ల మీద సాక్ష్యమును స్వీకరించుట ;

(d) ఏదేని న్యాయస్థానము లేదా కార్యాలయము నుండి, ఏదేని ప్రభుత్వ రికార్డు లేదా దాని యొక్క నకలును, కోరుట;

(e) సాక్షులు లేదా పత్రముల పరీక్ష కొరకు కమీషన్‌లు ఇచ్చుట;

(f) నిర్ధారించబడవలసిన అటువంటి ఇతర విషయములు.

(3) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త ముందుగల, ఏదేని కార్య వ్యవహారములు, "ఇండియన్ పీనలు కోడు 1860" యొక్క సెక్షను (193) యొక్క అర్థమునకు లోబడి, ఒక న్యాయనిర్ధారణ ప్రొసీడింగుగా పరిగణించబడును.

(4) సబ్ సెక్షను(5) యొక్క నిబంధనలకు లోబడి, ఈ చట్టము క్రింద, చేయబడిన ఏదేని, పరిశోధన ఉద్దేశ్యము కొరకు పొందబడిన లేదా ప్రభుత్వమునకు లేదా ఏదేని ప్రభుత్వ ఉద్యోగికి ఇవ్వబడిన సమాచారము యొక్క వెల్లడింపు పై, గోప్యతను లేదా ఇతర ఆంక్షను అమలుచేయుటపై, ఎటువంటి నైతిక బాధ్యత, ఏదేని శాసనము చేత లేదా శాసనము క్రింద లేదా శాసనము యొక్క బలము కలిగిన, ఏదేని పత్రము చేత విధించబడినను, సమాచారము యొక్క వెల్లడింపుకు అమలుకాదు మరియు, ఒక ప్రభుత్వము లేదా ఏదేని

ప్రభుత్వ ఉద్యోగి, ఏదేని అటువంటి పరిశోధనకు సబంధించి, న్యాయబద్ధ కార్య వ్యవహారములలో, ముందు పేర్కొనబడినట్లుగా, ఏదేని శాసనము లేదా పత్రము చేత అనుమతించబడినట్లు, పత్రముల యొక్క సమర్పణ లేదా సాక్ష్యము ఇచ్చుటకు సంబంధించి, ఏదేని అటువంటి ప్రత్యేక హక్కుకు, హక్కును కలిగి ఉండరు.

అట్లయినను, ఏ వ్యక్తి అయినను, ఈ చట్టము క్రింద, ఏదేని పరిశోధన ఉద్దేశ్యము కొరకు, సాక్ష్యము ఇచ్చుటకు లేదా ఏదేని పత్రమును సమర్పించుటకు, దేనిని, అతడు, ఒక న్యాయస్థానము ముందు, ఏదేని కార్యవ్యవహారములలో, ఇచ్చుటకు లేదా సమర్పించుటకు, బలవంత పెట్టుటకు వీలు కాలేదో, ఇక్కడ కూడ బలవంత పెట్టుటకు వీలులేదు.

(5) ఈ చట్టము యొక్క బలము చేత, ఏ వ్యక్తి అయినను, ఏదేని, అటువంటి సమాచారమును ఇవ్వమని లేదా ఏదేని అటువంటి ప్రశ్నకు సమాధానము ఇవ్వమని లేదా ఏదేని పత్రము యొక్క అటువంటి భాగమును సమర్పించమని, ఈ క్రింది విషయములకు సంబంధించిన వాటిని, కోరబడరు లేదా అధికారము పొందరు :-

(a) భారతదేశము యొక్క భద్రత లేదా రక్షణ లేదా అంతర్జాతీయ సంబంధములను (ఏదేని ఇతర దేశము యొక్క ప్రభుత్వముతో లేదా ఏదేని అంతర్జాతీయ సంస్థతో భారతదేశము యొక్క సంబంధములు కలుపుకొని) ప్రతికూలముగా చేయగలిగినది; లేదా

(b) ప్రభుత్వము యొక్క మంత్రివర్గము యొక్క లేదా ఆ సమాఖ్య యొక్క ఏదేని కమిటీ యొక్క, కార్య వ్యవహారముల యొక్క వెల్లడింపును కలిగిఉండుటకు అవకాశము కలదు; మరియు, ఈ సబ్‌సెక్షను యొక్క ఉద్దేశ్యము కొరకు, ప్రభుత్వము, యొక్క ఛీఫ్ సెక్రటరీ చేత ఇవ్వబడిన ఒక సర్టిఫికేటు, ఒక పత్రము యొక్క ఏదేని సమాచారము, జవాబు లేదా భాగము యొక్క స్వభావము (nature), క్లాజు(a) లో లేదా క్లాజు (b) లో నిర్దిష్ట పరచబడిన స్వభావమునకు చెందినదని ధృవీకరించు చున్నది, బద్ధునిగా చేయునదిగా మరియు నిర్ణాయకముగా (binding and conclusive) ఉండును.

**(12) <u>లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క నివేదికలు</u> :-**
**(<u>REPORTS OF LOKAYUKTA OR UPA-LOKAYUKTA</u>) :-**

(1) ఈ చట్టము క్రింద ఏదేని చర్యకు సంబంధించి, ఏదేని పరిశోధన తదుపరి, ఒక లోకాయుక్త లేదా ఒక ఉపలోకాయుక్త అటువంటి ఆరోపణ, పూర్తిగా లేదా పాక్షికముగా నిరూపించబడినదని సంతృప్తి చెందినపుడు, అతడు, వ్రాతపూర్వక నివేదిక చేత, అతని పరిశీలనలను మరియు సిఫారసులను (findings and recommendations), సబంధించిన పత్రములు, పదార్థములు (Materials) లేదా ఇతర సాక్ష్యముతో, సంబంధిత అర్హతగల అధారిటీకి, తెలియచేసెదరు.

(2) ఒక అర్హత గల అధారిటీ, పై సబ్‌సెక్షను (i) క్రింద, దానికి సమర్పించబడిన, నివేదికను, పరిశీలించును మరియు ఎటువంటి మరింత దర్యాప్తు లేకుండ సిఫారసు యొక్క ఆధారము మీద చర్యను తీసుకొనును మరియు నివేదిక యొక్క స్వీకరణ తేది నుండి 3 నెలలలోపు, ఒక లోకాయుక్తకు, లేదా విషయానుసారముగా ఉపలోకాయుక్తకు, నివేదిక యొక్క ఆధారము మీద, తీసుకొనబడిన చర్య లేదా తీసుకొనబడుటకు ప్రతిపాదించబడిన చర్యను, తెలియచేయవలెను.

(3) ఎక్కడ, ఒక లోకాయుక్త చేత లేదా ఉపలోకాయుక్త చేత సమర్పించబడిన, ఒక నివేదికలో, సెక్షను (2) యొక్క క్లాజు (k) యొక్క సబ్ క్లాజు (iv) లేదా సబ్ క్లాజు (v) ల లోపలకు వచ్చుచున్న ప్రభుత్వ ఉద్యోగిని, పదవి నుండి తొలగించు దండనను విధించు, ఏదేని సిఫారసు, చేయబడినపుడు, సంబంధిత ప్రభుత్వమునకు, ఏదేని మరింత దర్యాప్తు లేకుండ, పేర్కొనబడిన సిఫారసు యొక్క ఆధారము మీద, అటువంటి ప్రభుత్వ ఉద్యోగిని, అతని పదవి నుండి తొలగించుట కొరకు, చర్యను తీసుకొనుట, చట్టబద్ధము అవుతుంది మరియు అతనిని, ప్రస్తుతము అమలులో ఉన్న, ఏదేని శాసనములో ఏమిఉన్నను, ఈ విషయములో ప్రభుత్వము చేత నిర్దిష్టపరచబడిన ఏదేని పదవికి ఎన్నుకొనబడుటకు, అనర్హుడిగా చేయుట కొరకు చర్యను తీసుకొనుట కూడా చట్టబద్ధము అవుతుంది.

(4) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త అతడి పరిశీలనలపై (findings) మరియు సబ్‌సెక్షను (i)లో ప్రస్తావించబడిన సిఫారసులపై తీసుకొనబడిన లేదా తీసుకొనబడుటకు ప్రతిపాదించబడిన చర్యతో సంతృప్తి చెందిన ఎడల, అతడు ఆ కేసును, సంబంధిత ఫిర్యాదుదారునికి, ఒక ప్రభుత్వ ఉద్యోగికి మరియు అర్హత గల అధారిటీకి (competent authority), తెలియచేసిన పిదప, మూసివేసెదరు. కాని, అతడు ఆ విధముగా సంతృప్తి చెందనపుడు, మరియు, ఆ కేసు అర్హత కలిగినది అయిన ఎడల, అతడు, ఆ కేసుమీద, గవర్నరుకు, ఒక ప్రత్యేక నివేదికను తయారుచేసి సమర్పించవచ్చును మరియు సంబంధిత ఫిర్యాదుదారునికి, కూడ సమాచారము ఇవ్వవచ్చును.

(5) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త ఈ చట్టము క్రింద చేయబడిన పనిమీద, ప్రతి సంవత్సరము, గవర్నరుకు, ఒక ఏకీకరణ చేయబడిన నివేదికను (consolidated report) సమర్పించవలెను.

(6) పై సబ్ సెక్షను (4) క్రింద, ఒక ప్రత్యేక నివేదిక లేదా సబ్‌సెక్షను (5) క్రింద, ఒక వార్షిక నివేదిక యొక్క స్వీకరణ తదుపరి, రాష్ట్ర గవర్నరు, దాని యొక్క ఒక నకలును, ఒక వివరణ మెమోరాండముతో కలిపి, రాష్ట్ర శాసన నిర్మాణమండలి యొక్క ప్రతి సభ ముందు, ఉంచబడుటకు చర్యను తీసుకొనెదరు.

(7) సెక్షను(10) యొక్క సబ్‌సెక్షను (2) యొక్క నిబంధనలకు లోబడి, ఒక లోకాయుక్త అతని వివేచనాధికారము క్రింద, వివిధ సమయములలో, అతనిచేత లేదా ఒక ఉపలోకాయుక్త చేత మూసివేయబడిన లేదా వేరు విధముగా పరిష్కరించబడిన, కేసుల యొక్క సారాంశమును

(substance), ఏది అతనికి ఒక సాధారణ, జనసామాన్య (public), విద్యా విషయక (academic) లేదా వృత్తిపర ఆసక్తి / ప్రయోజనము కలిగినదిగా అగుపించిన దానిని, అతడు, ఆ విధముగా చేయుట తగును అని పరిగణించిన పద్ధతిలో మరియు అటువంటి వ్యక్తులకు, అందచేయవచ్చును.

**(13) అబద్ధపు ఫిర్యాదులకు అభియోగము నమోదు చేయబడుట :- (PROSECUTION FOR FALSE COMPLAINTS) :-**

(1) సెక్షను (10) లో ఏమి ఉన్నను లేదా ఈ శాసనము యొక్క ఇతర నిబంధనలలో ఏమి ఉన్నను, ఎవరయినను, ఈ చట్టము క్రింద, ఏదేని అబద్ధపు ఫిర్యాదును ఉద్దేశ్యపూర్వకముగా లేదా దుర్భావముతో, చేసిన ఎడల, అతడు నేరస్థాపన మీదట, ఒక సంవత్సరము వరకు పొడిగించబడగల కారాగార వాసములో శిక్షింపబడతారు మరియు అపరాధరుసుముకు కూడ బాధ్యుడు అవుతారు.

(2) పై సబ్‌సెక్షను(i) క్రింద, ఒక నేరమును, మొదటి తరగతి జ్యూడిషయల్ మేజిస్ట్రేటు యొక్క న్యాయస్థానము తప్ప, ఏ ఇతర న్యాయస్థానము, విచారణకు స్వీకరించదు.

(3) ఏదేని అటువంటి నేరమును, అటువంటి న్యాయస్థానము, ఒక తప్పుడు ఫిర్యాదుకు గురి అయిన వ్యక్తిచేత చేయబడిన ఒక ఫిర్యాదు మీద తప్ప, విచారణకు స్వీకరించదు మరియు ఒక లోకాయుక్త యొక్క లేదా విషయానుసారముగా, ఒక ఉపలోకాయుక్త యొక్క ముందస్తు ఆమోదమును పొందిన తరువాత మాత్రమే, ఒక కోర్టు, అటువంటి నేరమును, విచారణకు స్వీకరించును.

(4) అటువంటి న్యాయాస్థానము, అబద్ధపు ఫిర్యాదు చేయుచున్న వ్యక్తి యొక్క శిక్షా నిర్ధారణ పిదప, జరిమానాగా విధించబడిన మొత్తమునుండి, అది తగినదను భావించు, అటువంటి మొత్తమును, నష్టపరిహారముగా, ఫిర్యాదు చేయబడిన వ్యక్తికి, ప్రదానము చేయవచ్చును.

**(13 a) ఖర్చుల యొక్క విధింపు - (IMPOSITION OF COSTS) :-**

(1) ఒక విషయములో, చేయబడిన, ఒక ఫిర్యాదు, దురుద్దేశ్య పూర్వకమయినదిగా, అబద్ధమయినదిగా లేదా విసుగు పుట్టించునదిగా (vaxatious) కనుగొనబడినపుడు, ఒక లోకాయుక్త లేదా ఒక ఉపలోకాయుక్త, ఫిర్యాదుదారునికి వ్యతిరేకముగా, తగిన ఖర్చులను విధించవచ్చును మరియు ఆ ఖర్చులు, భూమిశిస్తు (Land Revenue) బకాయిలుగా వసూలు చేయబడవచ్చును.

(2) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఫిర్యాదు దారునికి (complainant) ఖర్చులను ప్రదానము చేయవచ్చును.

**(14) లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క ఉద్యోగులు :-**
**(STAFF OF LOKAYUKTA AND UPA-LOKAYUKTA) :-**

(1) ఒక లోకాయుక్త, స్వయముగా, అధికారులను మరియు ఇతర ఉద్యోగులను, ఈ చట్టము క్రింద, ఒక లోకాయుక్త మరియు ఒక ఉపలోకాయుక్త, వారి విధులను నిర్వర్తించుటలో సహాయము చేయుటకు, నియమించవచ్చును లేదా ఉపలోకాయుక్తకు లేదా లోకాయుక్తకు చెందిన లేదా ఉపలోకాయుక్త యొక్క ఏదేని దిగువ హోదా అధికారికి, ఆ అధికారము ఇవ్వవచ్చును.

(2) పై సబ్‌సెక్షను (i) క్రింద నియమించబడవలసిన అధికారులు మరియు ఉద్యోగస్తుల వర్గములు, వారి జీతములు, భత్యములు, మరియు ఇతర ఉద్యోగ షరతులు మరియు లోకాయుక్తల యొక్క పరిపాలనా అధికారములు, లోకాయుక్తతో సంప్రదించిన పిదప, నిర్ధారితమయినట్లుగా, ఉండవలెను.

(3) పై సబ్ సెక్షను(i) యొక్క నిబంధనలను, వ్యతిరేకించకుండ, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఈ చట్టము క్రింద, పరిశోధనలను నిర్వహించు ఉద్దేశ్యము కొరకు, నిర్ధారితమయినట్లుగా, అటువంటి పద్ధతిలో, ఈ క్రింద పేర్కొన్న ఉద్యోగుల యొక్క సేవలను వినియోగించుకొనవచ్చును.

(i) ఒక రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఏదేని అధికారి లేదా పరిశోధనా ఏజెన్సీ లేదా కేంద్ర ప్రభుత్వము యొక్క అనుమతితో, ఏదేని కేంద్ర ప్రభుత్వ అధికారి లేదా పరిశోధన ఏజెన్సీ; లేదా,

(ii) ఏదేని ఇతర వ్యక్తి లేదా ఏజెన్సీ.

**15. సమాచారము యొక్క గోప్యత-(SECRECY OF INFORMATION) :-**

(1) ఈ చట్టము క్రింద చేయబడిన ఏదేని ప్రాథమిక దర్యాప్తులో భాగముగా లేదా ఈ చట్టము యొక్క ఉద్దేశ్యముల కొరకు, ఒక లోకాయుక్త చేత లేదా ఉపలోకాయుక్త చేత లేదా వారి ఉద్యోగులలో ఏదేని సభ్యుని చేత, పొందబడిన ఏదేని సమాచారము మరియు అటువంటి సమాచారమునకు సంబంధించి, నమోదు చేయబడిన లేదా సేకరించబడిన ఏదేని సాక్ష్యము, సెక్షను (10) యొక్క సబ్‌సెక్షను (2) యొక్క క్లాజు(ఎ) యొక్క నిబంధనలకు లోబడి, గోప్యమయినదిగా పరిగణించబడును; మరియు "ఇండియన్ ఎవిడెన్సు చట్టము 1872" లో ఏమి ఉన్నను ఎటువంటి న్యాయస్థానము కూడ, ఒక లోకాయుక్తను లేదా ఉపలోకాయుక్తను లేదా ఏదేని ప్రభుత్వ ఉద్యోగిని, అటువంటి సమాచారమునకు సంబంధించి, సాక్ష్యమును ఇవ్వమని

లేదా ఆ విధముగా సేకరించబడిన లేదా నమోదు చేయబడిన సాక్ష్యమును, సమర్పించమని, బలవంత పెట్టుటకు హక్కును కలిగి ఉండదు.

(2) సబ్‌సెక్షను(1) లోనిది ఏదియును, ఈ క్రింద పేర్కొనబడిన విషయములకు సంబంధించి, ఏదేని సమాచారము లేదా వివరముల వెల్లడింపుకు అమలుకాదు:–

(a) పరిశోధన యొక్క ఉద్దేశ్యముల కొరకు లేదా దానిమీద చేయబడవలసిన ఏదేని నివేదికలో లేదా అటువంటి నివేదిక మీద తీసుకొనబడవలసిన కార్య వ్యవహారమునకు సంబంధించిన, ఏదేని సమాచారము లేదా వివరముల వెల్లడింపు ; లేదా

(b) "OFFICIAL SECRETS ACT 1923" క్రింద, ఒక నేరము కొరకు, ఏదేని కార్యవ్యవహారముల యొక్క ఉద్దేశ్యముల కొరకు లేదా "ఇండియన్ పీనలు కోడు 1860" క్రింద, తప్పుడు సాక్ష్యము ఇచ్చు లేదా తయారుచేయు నేరమునకు లేదా సెక్షను (13) క్రింద, ఒక నేరము యొక్క ఏదేని విచారణ ఉద్దేశ్యముల కొరకు లేదా ఈ చట్టము యొక్క సెక్షను (16) క్రింద, ఏదేని కార్యవ్యవహారముల ఉద్దేశ్యముల కొరకు, ఇవ్వబడిన, ఏదేని, సమాచారము లేదా వివరముల వెల్లడింపుకు; లేదా

(c) నిర్ధారించబడవలసిన, అటువంటి, ఇతర ఉద్దేశ్యముల కొరకు, సేకరించబడిన ఏదేని సమాచారము లేదా వివరముల వెల్లడింపుకు, అమలు కాదు.

(3) ఈ విషయములో నిర్ధారితమయిన, ఒక అధికారి లేదా ఇతర అథారిటీ, ఒక లోకాయుక్తకు లేదా విషయానుసారముగా ఉపలోకాయుక్తకు, నోటీసులో నిర్దేశించబడిన లేదా ఏదేని, ఇతర, అవిధముగా, నిర్దేశించబడిన, తరగతికి యొక్క పత్రములలోని, ఏదేని పత్రములు లేదా సమాచారమునకు సంబంధించి, ఒక నోటీసును ఇవ్వవచ్చును, ఏది, ఒక ప్రభుత్వము యొక్క అభిప్రాయములో, అటువంటి పత్రములు లేదా అటువంటి తరగతికి చెందిన పత్రము లేదా సమాచారము యొక్క వెల్లడింపు, ప్రజా ప్రయోజనమునకు వ్యతిరేకముగా ఉండగలదు; మరియు ఎక్కడ, అటువంటి నోటీసు ఇవ్వబడినపుడు, ఒకలోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, నమోదు చేయబడవలసిన కారణముల మీద, అటువంటి పత్రము / లేదా తరగతికి చెందిన పత్రములు లేదా సమాచారము యొక్క వెల్లడింపు, ప్రజాప్రయోజనమును కలిగి ఉన్నదా అను విషయమును నిర్ణయించును. ఆ విధముగా నిర్దిష్ట పరచబడిన, ఏదేని పత్రము లేదా సమాచారము యొక్క వెల్లడింపు, ప్రజాప్రయోజనమును (public interest) కలిగి యున్నట్లు నిర్ణయించబడిన విషయములో, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త లేదా వారి ఉద్యోగులలో ఏదేని సభ్యుడు, ఏదేని వ్యక్తికి, ఏదేని అటువంటి పత్రము లేదా సమాచారమును, తెలియచేయకూడదు.

**(16) లోకాయుక్తకు లేదా ఉపలోకాయుక్తకు ఉద్దేశ్యపూర్వక పరాభవమును లేదా ఆటంకమును కలిగించుట, లేదా అపకీర్తిని తీసుకొని వచ్చుట - (INTENTIONAL INSULT OR INTERRUPTION TO OR BRINGING INTO DIS-REPUTE LOKAYUKTA OR UPA-LOKAYUKA) :-**

(1) ఎవరు అయినను, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఈ చట్టము క్రింద ఏదేని పరిశోధనను నిర్వహించుచున్నపుడు, ఉద్దేశ్యపూర్వకముగా ఒక లోకాయుక్తకు లేదా ఉపలోకాయుక్తను, అవమానమునము కనపరచినపుడు లేదా ఆటంకము కలిగించినపుడు, అతడు నేర నిర్ణయము పిదప, 6 నెలల వరకు పొడిగించబడగల కారాగార వాసముతో లేదా జరిమానాతో లేదా రెండింటితో శిక్షింపబడతారు.

(2) ఎవరు అయినను, పలుకబడిన మాటల చేత లేదా చదువబడుటకు ఉద్దేశించబడిన మాటలచేత, ఏదేని ప్రకటనను చేసినపుడు లేదా ప్రచురించినపుడు, ఏది, ఒక లోకాయుక్తకు లేదా ఉపలోకాయుక్తకు అపకీర్తిని తెచ్చిపెట్టుటకు ఉద్దేశించినపుడు, అతడు, నేర నిర్ణయము తదుపరి, 6 నెలల వరకు పొడిగించబడగల సాధారణ కారాగార శిక్షతో లేదా జరిమానాతో లేదా రెండింటితో శిక్షింపబడతారు.

(3) "కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజరు 1973" యొక్క సెక్షను (199) యొక్క నిబంధనలు, పై సబ్ సెక్షను(1) లేదా సబ్‌సెక్షను (2) క్రింద ఒక నేరమునకు, "కోడు ఆఫ్ క్రిమినల్ ప్రొసీజరు" యొక్క సెక్షను (199) యొక్క సబ్‌సెక్షను (1) లో ప్రస్తావించబడిన ఒక నేరమునకు సంబంధించి, అవి అమలు అగునట్లు వలె, అమలు అవుతాయి; అయినను, ఆ విధముగా అమలు అగుట, అటువంటి నేరమునకు సంబంధించి, ఎటువంటి ఫిర్యాదు, ఒక పబ్లిక్ ప్రాసిక్యూటరు చేత, ఈ క్రింద పేర్కొనబడినట్లు, ముందస్తు ఆమోదము పొందకుండ చేయబడకూడదు :-

(a) ఒక లోకాయుక్తకు వ్యతిరేకముగా, ఒక నేరము విషయములో, ఆ లోకాయుక్త యొక్క ముందస్తు ఆమోదముతో;

(b) ఒక ఉపలోకాయుక్తకు వ్యతిరేకముగా, ఒక నేరము విషయములో, సంబంధిత ఉపలోకాయుక్త యొక్క ముందస్తు ఆమోదముతో తప్ప, ఎటువంటి ఫిర్యాదు చేయబడకూడదు.

**(17) మంచి నమ్మకముతో తీసుకొనబడిన చర్య యొక్క రక్షణ :- (PROTECTION OF ACTION TAKEN IN GOOD FAITH) :-**

(1) ఒక లోకాయుక్త లేదా ఒక ఉపలోకాయుక్తకు వ్యతిరేకముగా, లేదా సెక్షను(14) లో ప్రస్తావించబడిన, ఏదేని అధికారి, ఉద్యోగి, ఏజెన్సీ లేదా వ్యక్తికి వ్యతిరేకముగా, ఈ చట్టము క్రింద, మంచి నమ్మకముతో చేయబడిన లేదా చేయబడుటకు ఉద్దేశించబడిన ఏదేని విషయమునకు సంబంధించి, ఎటువంటి దావా (suit), ప్రాసిక్యూషను, లేదా ఇతర న్యాయపర కార్యవ్యవహారములు నడుపబడవు.

(2) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త యొక్క కార్యవ్యవహారములు, అతని నియామకములో, కేవలము, ఏదేని లోపము లేదా శారీరక బలహీనత కారణము చేత లేదా కార్యవ్యవహారముల నిర్వహణలో లోపము కారణము చేత, చెల్లనివిగా పరిగణించబడవు.

(3) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త యొక్క కార్య వ్యవహారములు, నిర్ణయము, పరిశీలన / కనుగొనబడుట, లేదా సిఫారసు, ఏదేని న్యాయస్థానములో లేదా ట్రిబ్యునల్‌లో సవాలు చేయుటకు, పొడిగించబడుటకు (renewed) కొట్టివేయుటకు లేదా ప్రశ్నించబడుటకు, వీలులేదు.

**(18) <u>లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త మీద అదనపు విధుల యొక్క ప్రదానము</u> :- (<u>CONFERMENT OF ADDITIONAL FUNCTIONS ON LOKAYUKTA AND UPA-LOKAYUKTA</u>) :-**

(1) రాష్ట్ర గవర్నరు, ఒక నోటిఫికేషను మరియు లోకాయుక్తతో సంప్రదించిన తదుపరి, లోకాయుక్త మీద లేదా విషయానుసారముగా, ఉపలోకాయుక్త మీద సంబంధిత నోటిఫికేషనులో, నిర్దిష్టపరచబడవలసిన విధముగా, అవినీతి నిర్మూలనకు సంబంధించి, అటువంటి అదనపు విధులను ప్రదానము చేయవచ్చును.

(2) ఒక రాష్ట్ర గవర్నరు, వ్రాతపూర్వకమయిన ఆదేశము చేత మరియు లోకాయుక్తతో సంప్రదించిన తదుపరి, ఒక లోకాయుక్త మీద లేదా ఉపలోకాయుక్త మీద, ప్రభుత్వము చేత, అవినీతి నిర్మూలన కొరకు ఏర్పాటుచేయబడిన, నియమించబడిన లేదా స్థాపించబడిన ఏజెన్సీలు, అథారిటీలు, లేదా అధికారులపై, పర్యవేక్షణ అధికారములను, అప్పగించవచ్చును.

(3) ఒక రాష్ట్ర గవర్నరు, వ్రాతపూర్వక ఆదేశము చేత మరియు దానిలో నిర్దిష్ట పరచబడవలసిన, అటువంటి షరతులు మరియు పరిమితులకు లోబడి, ఒక లోకాయుక్తను, ఏదేని చర్యను పరిశోధించమని కోరవచ్చును (అటువంటి చర్య, దేనికి సంబంధించి, ఈ చట్టము క్రింద, ఒక ఫిర్యాదు, ఒక లోకాయుక్తకు లేదా ఒక ఉపలోకాయుక్తకు చేయబడదగినదిగా ఉన్నది) మరియు ఈ చట్టములో ఏమి ఉన్నను, ఒక లోకాయుక్త అటువంటి ఆదేశమును అమలుపరచవలెను.

అట్లయినను, ఏదేని అటువంటి చర్య యొక్క పరిశోధనను, ఒక లోకాయుక్త (ఆ చర్య ఈ చట్టము క్రింద ఒక లోకాయుక్తకు ఫిర్యాదు, చేయబడదగినదిగా ఉన్నదానిని) లోకాయుక్తకు, అప్పగించవచ్చును.

(4) ఎప్పుడు, ఒక లోకాయుక్తమీద లేదా ఉపలోకాయుక్తమీద, పై సబ్ సెక్షను(i) క్రింద అదనపు విధులు ప్రదానము చేయబడినపుడు లేదా ఎపుడు ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, సబ్‌సెక్షను (iii) క్రింద, ఏదేని చర్యను పరిశోధించవలసినపుడు, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త అతడు, ఒక ఆరోపణ/అభియోగము కలిగిన ఒక ఫిర్యాదు మీద చేయబడిన, ఒక పరిశోధన విషయములో, అతడికి గల, అదే అధికారములను వినియోగించెదరు మరియు అదేవిధులను నిర్వర్తించెదరు, మరియు ఈ చట్టము యొక్క నిబంధనలు, తదనుగుణముగా అమలు అవుతాయి.

**(19) అప్పగింతకు అధికారము - (POWERS TO DELEGATE) :-**

ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త వ్రాతపూర్వక, ఒక సాధారణ లేదా ప్రత్యేక ఆదేశము ద్వారా, పరిపాలనా స్వభావము కలిగిన ఏదేని అధికారములు లేదా విధులు (ఒక గవర్నరుకు సెక్షను (12) క్రింద నివేదికలు తయారుచేయు అధికారము తప్ప) సెక్షను(14)లో ప్రస్తావించబడిన అటువంటి అధికారులు, ఉద్యోగులు లేదా ఏజెన్సీల చేత, సంబంధిత ఆదేశములో నిర్దిష్ట బడవలసినట్లు, వినియోగించబడవచ్చునని లేదా నిర్వర్తించబడవచ్చునని, నిర్దేశించవచ్చును.

**(20) నియమములు చేయుటకు అధికారము :-**
**(POWER TO MAKE RULES) :-**

(1) ప్రభుత్వము, నోటిఫికేషన్ చేత, ఈ చట్టము యొక్క అన్ని లేదా ఏదేని ఉద్దేశ్యముల కొనసాగింపుకు, నియమములు చేయవచ్చును :-

(2) ప్రత్యేకించి మరియు ముందు పేర్కొన్న నిబంధనల యొక్క సాధారణతను వ్యతిరేకించకుండ, అటువంటి నియమములు, ఈ క్రింది విషయములకు ఏర్పాటు చేయవచ్చును.

(a) సెక్షను (2) యొక్క క్లాజు(సి) యొక్క సబ్ క్లాజు (iii) క్రింద నిర్ధారించబడవలెనని కోరబడిన ఉద్దేశ్యముల కొరకు అధారిటీలు;

(b) ఒక లోకాయుక్త మరియు ఉపలోకాయుక్తకు చెల్లించబడవలసిన భత్యములు మరియు పింఛను మరియు ఇతర ఉద్యోగ షరతులు;

(c) ఫిర్యాదులు చేయబడుటకు పత్రము మరియు దానికి సంబంధించి విధించబడవలసిన, ఏదేని, రుసుము;

(d) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త చేత వినియోగించబడదగిన సివిల్ న్యాయస్థానము యొక్క అధికారములు ;

(e) ఏదేని ఇతర విషయము, ఏది నిర్ధారించబడవలెను లేదా నిర్ధారించబడవచ్చును లేదా దేనికి సంబంధించి, ఈ శాసనము, ఎటువంటి ఏర్పాటు చేయుటలేదు లేదా సరిపోని ఏర్పాటు చేయుచున్నది మరియు, ఆ ఏర్పాటు, ప్రభుత్వము యొక్క అభిప్రాయములో, ఈ చట్టము యొక్క సరి అయిన అమలుకు అవసరము.

(3) ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమము, అది చేయబడిన తదుపరి వెంటనే, తప్పనిసరిగా, శాసన నిర్మాణ మండలి యొక్క ప్రతి సభ ముందు, అది సమావేశమయి ఉన్నపుడు, ఉంచబడవలెను; మరియు అది సమావేశములో లేని ఎడల, 14 రోజుల సమావేశకాల పరిమితి కలిగిన, అనుసరించవచ్చు సమీప్య సమావేశములో, ఆ సమావేశము, మొత్తము కాలము, ఒకటి లేదా రెండు వరుస సమావేశములను కలిగి ఉన్నను, ఉంచబడవలెను మరియు అది ఆ విధముగా ఉంచబడిన సమావేశము యొక్క ముగింపుకు ముందు లేదా అనుసరించు సమీప్య సమావేశములో, రెండు సభలు, ఒక నియమమునకు, ఏదేని మార్పు చేయుటకు అంగీకరించినపుడు లేదా ఆ నియమము యొక్క రద్దుకు అంగీకరించినపుడు, మార్పు చేయబడిన అ నియమము లేదా రద్దు, అది నోటిపై చేయబడిన తేది నుండి, అటువంటి మార్పు చేయబడిన రూపములో ప్రభావము కలిగి ఉండుట లేదా విషయానుసారముగా, ఎటువంటి ప్రభావము లేకుండుట, జరుగును; ఎట్లయినను, ఏదేని అటువంటి మార్పు లేదా రద్దు, ఆ నియమము క్రింద, పూర్వము చేయబడిన ఏదేని విషయము యొక్క చెల్లుబాటును వ్యతిరేకించకుండ ఉండవలెను.

## (21) అనుమానముల తొలగింపు - (REMOVAL OF DOUBTS) :-

అనుమానముల తొలగింపుకు, ఈ చట్టములోనిది ఏదియును, ఒక లోకాయుక్తకు లేదా ఉపలోకాయుక్తకు, ఈ క్రింద పేర్కొన్న వ్యక్తులకు వ్యతిరేకముగా ఏదేని ఆరోపణను పరిశోధించుటకు, అధికారము ఇచ్చుచున్నట్లు, అర్థము చేసుకొనబడకూడదని, ఇందుమూలముగా ప్రకటించడమయినది:-

(a) ఒక హైకోర్టు యొక్క ఏదేని న్యాయాధిపతి లేదా ముఖ్యన్యాయాధిపతి లేదా రాజ్యాంగము యొక్క ఆర్టికల్ (236) యొక్క క్లాజు (b) లో నిర్వహించబడినట్లుగా, ఒక న్యాయస్థాన శాఖ సర్వీసుకు చెందిన ఒక సభ్యుడు;

(b) రాష్ట్రములోని ఏదేని న్యాయస్థానము యొక్క ఏదేని అధికారి లేదా ఉద్యోగి ;

(c) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క అకౌంటెంటు జనరల్;

(d) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ యొక్క ఛైర్మన్ లేదా ఒక సభ్యుడు;

(e) రాజ్యాంగము యొక్క ఆర్టికల్ (324) లో ప్రస్తావించబడిన ఒక ముఖ్య ఎన్నికల కమీషనరు, ఎన్నికల కమీషనరులు, ప్రాంతీయ కమీషనరులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క ముఖ్య ఎన్నిక అధికారి;

(f) శాసనసభ యొక్క స్పీకరు మరియు డెప్యూటీ స్పీకరు మరియు శాసనకౌన్సిలు యొక్క ఛైర్మన్ మరియు డెప్యూటీ ఛైర్మన్ మరియు శాసన నిర్మాణ సెక్రటేరియట్ యొక్క ఉద్యోగులు;

(g) ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ యొక్క ఛైర్మను లేదా సభ్యుడు;

(h) ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్టేటివ్ ట్రిబ్యునల్ యొక్క ఏదేని అధికారి లేదా ఉద్యోగి.

**(22) మినహాయింపులు - (SAVINGS) :-**

ఈ చట్టము యొక్క నిబంధనలు, ఏదేని ఇతర శాసనము లేదా శాసనము యొక్క ఏదేని నియమమునకు, అదనముగా ఉండవలెను, దేనిక్రింద, ఈ చట్టము క్రింద, ఒక ఫిర్యాదును చేయుచున్న వ్యక్తికి, ఏదేని ఇతర పద్ధతిలో తరుణోపాయము, అందుబాటులో ఉన్నది మరియు ఈ చట్టము లేనిది ఏదియును, అటువంటి వ్యక్తిని అటువంటి తరుణోపాయమును, పొందుటకు గల హక్కును, పరిమితము చేయుట లేదా ప్రభావితము చేయుట, చేయదు.

## FIRST SCHEDULE

## [See Section 3(27)]

I ................................. having been appointed to be LOKAYUKTA / UPA-LOKAYUKTA ......................... do ............ swear in the name of God solemnly affirm that I will bear true faith and allegiance to the constitution of INDIA as by law established and I will duly and faithfully and to the best of my ability, knowledge and judgment perform the duties of my office without fear and favour, affection or ill-will.

## SECOND SCHEDULE

## (See Section S(4)

[OMITTED BY ACT 39 OF 1987]

# లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (పరిశోధన) నియమములు

# LOKAYUKTA AND UPA-LOKAYUKTA (INVESTIGATION) RULES

## అధ్యాయము : 1

ప్రారంభిక వివరణ (PRELIMINARY)

**(1) సంక్షిప్త శీర్షిక (SHORT TITLE) :-**

ఈ నియమములు, "ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (పరిశోధన) నియమములు 1984" అని పిలువబడవచ్చును.

**(2) నిర్వచనములు - (DEFINITIONS) :-**

(i) ఈ నియమములలో, సందర్భము వేరు విధముగా కోరినపుడు తప్ప :-

"చట్టము (Act)" అనగా "ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టము 1983" అని అర్థము;

(ii) " ఫిర్యాదుదారుడు (Complainant)" అనగా, ఈ చట్టము యొక్క సెక్షను (9) క్రింద, ఒక ఫిర్యాదు చేసిన ఏదేని వ్యక్తి అని అర్థము;

(iii) "ఫిర్యాదు (Complaint)" అనగా ఒక ఫిర్యాదుదారుని చేత, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్తకు, ఒక ప్రభుత్వ ఉద్యోగికి వ్యతిరేకముగా, అటువంటి ప్రభుత్వ ఉద్యోగి చేత తీసుకొనబడిన ఒక చర్యకు సంబంధించి, ఒక ఆరోపణను కలిగిఉన్న, ఒక వ్రాతపూర్వక ప్రకటన, అని అర్థము;

(iv) "పత్రము (Form)" అనగా ఈ నియమములకు అనుబంధముగా ఒక పత్రము అని అర్థము;

(v) "గవర్నరు (Governor)" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క గవర్నరు అని అర్థము;

(v-a) "సంస్థ (Institution)" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త సంస్థ అని అర్థము;

(vi) "పరిశోధన (Investigation)" అనగా లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చేత, ఒక ఫిర్యాదుకు సంబంధించి, నిర్వహించబడిన, ఏదేని దర్యాప్తు లేదా ఇతర కార్యవ్యవహారములు లేదా తనంతట తానుగా లేదా ఒక గవర్నరు యొక్క ఆదేశముల క్రింద నిర్వహించబడినది; కాని, ప్రాథమిక సరి నిరూపణ, (preliminary verification) కలుపబడకూడనిది, అని అర్థము;

(vii) బాధపడిన / నష్టపడిన వ్యక్తి (Aggrieved Person) అనగా, ఈ చట్టము యొక్క సెక్షను(2) యొక్క క్లాజు(b) యొక్క సబ్‌క్లాజులు (i, ii, iii) ల యొక్క పరిధిలోపలకు వచ్చు, ఒక ప్రభుత్వ ఉద్యోగి యొక్క ఏదేని చర్య ఫలితముగా, అన్యాయమునకు లేదా అనుచిత కష్టమునకు గురి అయిన ఒక వ్యక్తి, అని అర్థము;

(viii) ప్రాథమిక నిజ నిరూపణ (Preliminary Verification) అనగా, ఒక లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చేత, ఒక ఫిర్యాదుకు సంబంధించి లేదా తానే స్వయముగా, అటువంటి ఫిర్యాదు లోనికి, ఏదేని పరిశోధనను నిర్వహించుటకు ఏదేని ఆధారములు (grounds) కలవా అని తనను సంతృప్తి పరచుకొను ఉద్దేశ్యము కొరకు, నిర్వహించబడిన, ఏదేని దర్యాప్తు లేదా ఇతర కార్య వ్యవహారములు, అని అర్థము;

(ix) "రిజిస్ట్రారు (Registrar)" అనగా ఒక లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క వ్యవస్థాపన యొక్క ఒక ముఖ్య పరిపాలనా అధికారి మరియు ఒక లోకాయుక్త చేత, చట్టము యొక్క సెక్షను (14) యొక్క సబ్‌సెక్షను(i) క్రింద నియమించబడిన వారు;

(x) "రాష్ట్రము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అని అర్థము.

(2) ఈ నియమములలో ఉపయోగించబడిన మాటలు మరియు వ్యక్తీకరణలు, కాని ఇక్కడ నిర్వచించబడనివి, వాటికి, భారత రాజ్యాంగము మరియు "ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టము 1983" క్రింద అప్పగించబడిన, అదే అర్థమును కలిగి ఉండును.

# అధ్యాయము :2 (CHAPTER-II)

## ఫిర్యాదులు, వాటి పరిశీలన మరియు సరి నిరూపణ

## (COMPLAINTS, THEIR SCRUTINY AND VERIFICATION)

### (3) ఫిర్యాదు - (COMPLAINT) :-

(1) ఒక ఫిర్యాదు సంబంధిత ఫిర్యాదుదారుని చేత సంతకము, చేయబడవలెను మరియు అది ఫారం I లో చేయబడవలెను మరియు ఫారం II లో, తన సొంత అఫిడవిట్‌తోను, మరియు ఏదేని, అతని సాక్షుల యొక్క అఫిడవిట్‌లతో, ఒక గెజిటెడ్ అధికారి, గ్రామమున్సబు లేదా పటేల్, లేదా రాష్ట్ర శాసన నిర్మాణమండలి యొక్క సభ్యుడు, అడ్వొకేటు, నోటరీ పబ్లికు, సర్పంచు లేదా "ఆంధ్రప్రదేశ్ జ్యూడిషియల్ మినిస్టేరియల్ సర్వీసు రూల్సు" చేత పరిపాలించబడుచున్న ఒక సెంట్రల్ నజీరు లేదా డెప్యూటీ నజీరు చేత ధృవీకరించబడి మరియు సంతకము చేయబడి, సమర్పించబడవలెను.

అట్లయినను, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, అతనియొక్క వివేచనాధికారము క్రింద, FORM-I & FORM-II ల యొక్క దాఖలా చేయబడుటను, అసలు ఫిర్యాదు (Original (Complaint) దాఖలా చేయబడిన తేదికి తదుపరి, అనుమతించవచ్చును.

(2) ప్రతి ఫిర్యాదు, లోకాయుక్త యొక్క రిజిస్ట్రారు పేరు మీద తీయబడిన ఒక మనీఆర్డరు, బ్యాంకర్లు చెక్కు లేదా డిమాండు డ్రాఫ్టు, రూ॥ 150 లకు హైదరాబాదులో గల ఏదేని బ్యాంకు యొక్క బ్రాంచి మీద తీయబడిన దానితో లేదా నూటయాభై రూపాయల నగదుతో, కలిపి సమర్పించబడవలెను.

అట్లయినను, ఒక లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త వ్రాతపూర్వకముగా నమోదు చేయబడవలసిన తగిన కారణము మీద, ఫిర్యాదు దారునిని, ఈ సబ్‌రూలు యొక్క ఆవశ్యకత నుండి మినహాయించవచ్చును.

(3) ఒక ఫిర్యాదు, రిజిస్ట్రారుకు, వ్యక్తిగతముగా సమర్పించబడవచ్చును లేదా అతని చేత, ఈ విషయములో, సక్రమముగా అధీకృతుడయిన ఏదేని ఇతర అధికారికి సమర్పించబడవచ్చును లేదా రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపబడవచ్చును.

**(4) ఫిర్యాదు యొక్క పరిశీలన - (SCRUTINY OF COMPLAINT) :-**

(1) ఒక ఫిర్యాదు యొక్క సమర్పణ లేదా స్వీకరణ తదుపరి, వీలు అయినంత వెంటనే, అది, ఒక లోకాయుక్త చేత, ఆ విషయములో, ప్రత్యేకముగా అధీకృతుడయిన లోకాయుక్త యొక్క ఉద్యోగులలో, అటువంటి సభ్యుడిచేత, పరిశీలించబడును.

(2) ఒక ఫిర్యాదు యొక్క పరిశీలన మీదట, అది లోపభూయిష్ఠమయినదిగా కనుగొనబడినపుడు లేదా కోరబడిన ఏదేని పత్రములలో, అసంపూర్ణముగా ఉన్నట్లు కనుగొనబడినపుడు, సంబంధిత ఫిర్యాదు దారుడు, Form-III లో ఆ లోపములను సరిదిద్దమని లేదా వదిలివేయబడిన వివరములను సమర్పించమని, 10 రోజుల లోపు లేదా విషయానుసారముగా, ఒక లోకాయుక్త చేత లేదా ఉపలోకాయుక్త చేత, అతని వివేచనాధికారము చేత ఇవ్వబడిన, అటువంటి అదనపు సమయము లోపు, కోరబడెదరు.

(3) పేర్కొనబడిన లోపములు సరిదిద్దబడనపుడు లేదా / మరియు, వదిలివేయబడిన వివరములు సమర్పించబడనపుడు, నిర్దిష్టపరచబడిన సమయములోపు లేదా ఒక లోకాయుక్త చేత లేదా ఉపలోకాయుక్త చేత, అనుమతించబడిన అటువంటి అదనపు సమయము లోపు, ఒక లోకాయుక్త లేదా ఉప లోకాయుక్త, ఆ ఫిర్యాదును తిరస్కరించవచ్చును మరియు ఆ తిరస్కరణను ఫారం నెం: 4 లో, సంబంధిత ఫిర్యాదు దారునికి తెలియచేసెదరు.

(4) ఒక ఫిర్యాదు, ప్రారంభములోనే, ఒక లోకాయుక్త చేత లేదా ఉపలోకాయుక్త చేత, విషయానుసారముగా, ఈ క్రింద పేర్కొనబడిన కారణములలో ఏదేని కారణముపై తిరస్కరించబడవచ్చును :-

అనగా,

(a) సంబంధిత ఫిర్యాదు, ఒక లోకాయుక్త చేత లేదా ఉపలోకాయుక్త చేత, విషయానుసారముగా, పరిశోధించబడవలసిన, ఒక ఆరోపణను వెల్లడించుట లేదు;

(b) ఒక ఫిర్యాదు :-

(i) అసంబద్ధమైనదిగా /అల్పమయినదిగా ఉన్నది.

(ii) విసుగు పుట్టించునదిగా / క్షోభ పెట్టునదిగా ఉన్నది.

(iii) మంచి నమ్మకముతో చేయబడలేదు.

(c) ఆ ఫిర్యాదును పరిశోధించుటకు సరిపోవునంత ఆధారములు అక్కడ లేవు;

(d) ఫిర్యాదు చేయుచున్న వ్యక్తికి, ఇతర తరుణోపాయములు అందుబాటులో ఉన్నవి మరియు ఆ విషయము యొక్క పరిస్థితులలో, ఫిర్యాదుచేయుచున్న వ్యక్తికి అటువంటి తరుణోపాయములను ఉపయోగించుకొనుట, మరింత సబబుగా ఉండును.

(e) ఒక ఫిర్యాదు చేయబడిన ఒక ప్రభుత్వ ఉద్యోగి, ఒక లోకాయుక్త చేత లేదా ఒక ఉపలోకాయుక్త చేత, విచారించబడదగిన, ఒక వ్యక్తి కాదు;

(f) ఒక ఫిర్యాదు, జరిగినట్లు ఆరోపించబడిన చర్య, జరిగిన తేదీ నుండి 6 సంవత్సరములు ముగింపు తదుపరి, చేయబడినది;

(g) ప్రస్తుతపు ఫిర్యాదులో చేయబడిన అదే ఆరోపణల ఆధారముపై పూర్వము చేయబడిన ఒక ఫిర్యాదు, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త చేత లేదా ఏదేని ఇతర అథారిటీ చేత పరిష్కరించబడి ఉన్నది.

(5) ఒక లోకాయుక్త లేదా ఉప లోకాయుక్త, విషయానుసారముగా, అతడి వివేచనాధికారములో, ఫిర్యాదు చేయుచున్న వ్యక్తికి, సబ్ రూలు (4) లో పేర్కొనబడిన, ఏదేని కారణముల మీద, ఆ ఫిర్యాదు ఎందుకు తిరస్కరించబడకూడదో కారణము చూపుటకు, ఒక అవకాశమును, ఇవ్వవలెను.

## అధ్యాయము: 3 (CHAPTER-III)

## ప్రాథమిక నిజ నిరూపణ మరియు పరిశోధన

## (PRELIMINARY VERIFICATION AND INVESTIGATION)

(5) ప్రాథమిక నిజ నిరూపణ :-

(PRELIMINARY VERIFICATION) :-

(1) ఫిర్యాదు యొక్క రిజిస్ట్రేషను తదుపరి, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త విషయానుసారముగా, ఫారం:5 లో, ఫిర్యాదు చేయుచున్న వ్యక్తికి తెలియచేసెదరు మరియు అతడు, తగినదని భావించిన, అటువంటి ప్రాథమిక నిజ నిరూపణను, ఫిర్యాదులోని ఆరోపణకు సంబంధించి మరియు ఫిర్యాదు చేయబడిన చర్యకు సంబంధించి, ఫిర్యాదు ద్వారా ఇవ్వబడిన సమాచారము మీద మరియు ఫిర్యాదుకు కలుపబడిన, ఏదేని అఫిడవిట్‌లు, పత్రములు మరియు వాటి యొక్క నకళ్ళ ద్వారా ఇవ్వబడిన సమాచారము ఆధారము మీద మరియు, తనంతట తానుగా, అతడు ఏదేని పరిశోధన నిర్వహించుటకు, ప్రతిపాదించుటకు ముందు, చేయవచ్చును.

(2) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ప్రాథమిక సరి నిరూపణ కార్యక్రమములో అతడి సంస్థకు అనుసంధానము చేయబడవలసిన, అటువంటి న్యాయ అధికారులను ఏదా ఇతర న్యాయ శాస్త్ర పరముగా శిక్షణ పొందిన వ్యక్తుల యొక్క సేవలను, వినియోగించుకొన వచ్చును.

(3) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ప్రాథమిక నిరూపణ యొక్క దశలోనే, ఒక ఫిర్యాదు చేయుచున్న వ్యక్తి యొక్క ఫిర్యాదును, తిరస్కరించుటకు ఒక ఆదేశమును ఇచ్చుటకు ముందు, ఆ ఫిర్యాదు చేయుచున్న వ్యక్తికి ఫారం :6 లో, ఒక నోటీసును ఇచ్చిన పిదప, అతనిని విచారించ వచ్చును.

(4) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, నిబంధన (4) యొక్క సబ్‌రూలు (3) లేదా సబ్‌రూలు (4) క్రింద, ఒక ఫిర్యాదును తిరస్కరించనపుడు, మరియు అతడి అభిప్రాయములో, సంబంధిత ఫిర్యాదు, మరింత చర్యను సమర్థించగల వివరములను కలిగి ఉన్నపుడు, అతడు, ఈ క్రింది చర్యలను తీసుకొన వచ్చును :-

(i) ఫిర్యాదులో చేయబడిన ఆరోపణల యొక్క "సత్యము లేదా ఇతర విషయమును గురించి, సంబంధిత విభాగ అధారిటీ లేదా అధికారి నుండి ఒక రహస్య దర్యాప్తు పిదప, విశేషాంశములు (remarks), సమాచారము లేదా నివేదికను కోరవచ్చును; మరియు, అటువంటి విశేషాంశములు, సమాచారము లేదా నివేదిక యొక్క సమర్పణకు, ఒక కాలపరిమితిని నిశ్చయించవచ్చును; మరియు / లేదా

(ii) లోకాయుక్త సంస్థకు అనుబంధముగా ఉన్న, పరిశోధన సెక్షను లేదా ఏదేని పరిశోధన ఏజెన్సీని, ఫిర్యాదులో ఉన్న ఆరోపణలోనికి ఒక రహస్య దర్యాప్తును చేయమని మరియు నిర్దిష్ట పరచబడిన సమయములోపు, ఒక నివేదికను సమర్పించమని, కోరవచ్చును.

(5) సబ్‌రూలు (4) లో ప్రస్తావించబడిన విశేషాంశములు, సమాచారము లేదా నివేదిక, లోకాయుక్త సంస్థ చేత స్వీకరించబడిన పిదప, సంస్థకు అనుబంధముగా ఉన్న న్యాయశాఖ చేత పరీక్షించబడును మరియు అటువంటి పరీక్ష తదుపరి, వారు, వారి నివేదికను, సబ్‌రూలు (4) లో ప్రస్తావించబడిన విశేషాంశములు, సమాచారము మరియు నివేదికను, ఒక లోకాయుక్తకు లేదా ఉపలోకాయుక్తకు, విషయానుసారముగా, కోరినట్లు, సమర్పించెదరు.

(6) సబ్‌రూలు (4) మరియు (5) లలో ప్రస్తావించబడిన విశేషాంశములు (remarks), సమాచారము మరియు / లేదా నివేదికలను పరిశీలించిన పిదప, మరియు ఫిర్యాదు చేసిన వ్యక్తి, అందుబాటులో ఉన్న ఎడల / అందుబాటులో ఉన్నపుడు మరియు అవసరమయిన ఎడల, విచారించిన పిదప మరియు న్యాయ సెక్షను యొక్క అధికారులను కూడ విచారించిన పిదప, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, పరిశోధనను ఆదేశించుటకు ఏదేని తగిన ఆధారములు ఉన్నవా లేవా అను విషయమును నిశ్చయించును మరియు అతడు పరిశోధనను నిర్వహించుటకు తగిన ఆధారములు లేవని కనుగొనినపుడు, అతడు ఆ ఫిర్యాదును తిరస్కరించుచూ ఒక ఆదేశమును ఇచ్చెదరు.

అట్లయినను, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, సబ్‌రూల్సు (4) మరియు (5)లలో ప్రస్తావించబడిన విషయములు / పత్రములను సమీక్షించిన పిదప, ఫిర్యాదు చేయబడిన అన్యాయము లేదా ఆరోపించబడిన బాధ / కష్టము, విభాగపు హోదాలో (Department Level) సరిదిద్దబడవచ్చునని లేదా నివారించబడవచ్చునని భావించినపుడు, అతడు, ఆ ఫిర్యాదును మూసివేయ వచ్చును మరియు దానికి సంబంధించిన అన్ని రికార్డులను, సబంధిత విభాగపు అధారిటీకి (Departmental Authority), తగిన నిర్దేశములు మరియు సరి అయిన చర్య కొరకు, పంపవచ్చును.

(7) పైన పేర్కొనబడిన నివేదికలు మొదలగు వాటి యొక్క పరిశీలన తదుపరి, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, ఫిర్యాదులోని, ఆరోపణలలోనికి పరిశోధనను నిర్వహించుటకు, ప్రైమా ఫేసీ (Prima Facie) ఒక కేసు ఉన్నదని సంతృప్తి చెందినపుడు, అతడు, దానికి సంబంధించి, ఒక ఆదేశమును ఇవ్వవచ్చును మరియు లోకాయుక్త యొక్క సంబంధిత అధికారులను, అ విషయములో, అవసరమయిన చర్యలు తీసుకొనమని ఆదేశించవచ్చును.

(8) ఒక ఫిర్యాదును, ఏదేని దశలో మూసివేసి మరియు దానిని, సంబంధిత విభాగపు అధారిటీలకు, సరి అయిన చర్య కొరకు పంపుటకు, ఒక లోకాయుక్తను లేదా ఉపలోకాయుక్తను, ఎవరు అయినను, నిరోధించలేరు.

**(6) <u>పరిశోధన యొక్క ప్రారంభము</u> :-**

**(<u>COMMENCEMENT OF INVESTIGATION</u>) :-**

(1) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, అవసరమయిన ప్రాథమిక నిజ నిరూపణ చేసిన పిదప, ఒక ఫిర్యాదులోనికి, ఏదేని పరిశోధనను నిర్వహించుటకు ప్రతిపాదించిన ఎడల, అతడు ఫిర్యాదు చేయుచున్న వ్యక్తికి, తదనుగుణముగా తెలియచేసెదరు మరియు ఒక ఫిర్యాదు యొక్క నకలును, ఆ ఫిర్యాదు దారుడు పరీక్షించుటకు ప్రతిపాదించుచున్న సాక్షుల యొక్క ఒక జాబితాతో కలిపి మరియు ఫిర్యాదుచేయుచున్న వ్యక్తి చేత సమర్పించబడిన, ఏదేని, అఫిడవిట్ లను కూడ, సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి కి మరియు అర్హత గల అధారిటీకి, పంపవలెను.

అట్లుఅయినను, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, వ్రాతపూర్వకముగా నమోదు చేయబడవలసిన, ఏదేని కారణముల వలన, సంబంధిత ప్రభుత్వ ఉద్యోగికి సమాచారము ఇవ్వబడిన ఆరోపణ యొక్క నివేదికలో ప్రస్తావించబడిన సాక్షులకు అదనముగా, ఏదేని, అదనపు సాక్షుల పరీక్షను, అనుమతించ వచ్చును.

(2) ఎక్కడ, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఒక ప్రభుత్వ ఉద్యోగికి వ్యతిరేకముగా, తనంతట తానుగా, ఒక పరిశోధనను నిర్వహించుటకు ప్రతిపాదించినపుడు, అతడు, సంబంధిత ప్రభుత్వ ఉద్యోగికి మరియు ఒక అర్హత గల అధారిటీకి, అటువంటి ప్రభుత్వ ఉద్యోగికి ఆపాదించబడిన చర్య యొక్క వివరములను కలిగియున్న ఒక వివరణ నివేదికను లేదా అతనికి వ్యతిరేకముగా చేయబడిన ఆరోపణ యొక్క వివరములు కలిగి ఉన్న దానిని, ఏ సమాచారము, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్తకు, ఒక ఫిర్యాదు ద్వారా కాకుండ, వేరు విధముగా వచ్చి ఉన్నపుడు, ఒక లోకాయుక్త లేదా, ఉపలోకాయుక్త పరీక్షించుటకు ప్రతిపాదించుచున్న ఏదేని సాక్షుల యొక్క ఒక జాబితాతో కలిపి పంపవలెను:

(3) ఎక్కడ, రాష్ట్ర గవర్నరు, లోకాయుక్త చట్టము యొక్క సెక్షను (18) యొక్క సబ్ సెక్షను(3) క్రింద, ఒక ఆదేశము చేసినపుడు, దానియొక్క సవివర ఆధారములు, సాక్షుల యొక్క ఏదేని ఒక జాబితాతో, పేర్కొనబడిన ఆదేశములో ప్రకటించబడవలెను మరియు దానియొక్క ఒక నకలు, లోకాయుక్త చేత లేదా విషయానుసారముగా, ఉపలోకాయుక్త చేత, సబంధిత ప్రభుత్వ ఉద్యోగికి మరియు సంబంధిత అర్హత గల అధారిటీకి పంపబడును.

(4) సంబంధిత ప్రభుత్వ ఉద్యోగికి, అతని వ్యాఖ్యానములను (comments), ఫారము:7లో ఇచ్చుటకు ఒక అవకాశము ఇవ్వబడును మరియు అతడి సాక్షుల యొక్క అఫిడవిట్‌లు కూడ సమర్పించుటకు మరియు పరిశోధనలో మరిన్ని చర్యలు ఆదేశించబడుటకు ముందు, అతడు, పరీక్షించబడవలెనని మరియు విచారించబడవలెనని కోరుచున్న పత్రములను, 15 రోజులలోపు లేదా ఒక లోకాయుక్త చేత లేదా ఉపలోకాయుక్త చేత, అతని వివేచనాధికారములో (discretion), సబ్‌రూలు (1) లో ప్రస్తావించబడిన లేదా దానియొక్క ఏదేని భాగములలో నిర్దిష్ట పరచబడవలసిన అటువంటి వాటిలో ప్రస్తావించబడిన లేదా సబ్‌రూలు(2)లో ప్రస్తావించబడిన నివేదిక మీద లేదా సబ్‌రూలు (3) లో ప్రస్తావించబడిన ఆధారములు మరియు ఆదేశములోని ఫిర్యాదు మీద, ఇవ్వబడవలసిన అటువంటి పొడిగించబడిన కాలపరిమితి లోపు సమర్పించుటకు, అవకాశము ఇవ్వబడుతుంది.

(5) సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి నుండి, సబ్‌రూలు(4) క్రింద, అతనికి ఇవ్వబడిన ఒక అవకాశమునకు, ఎటువంటి వ్యాఖ్యానములు ఇవ్వబడని ఎడల, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, అందుబాటులో ఉన్న పత్రముల ఆధారము మీద, పరిశోధనను కొనసాగించుటకు, ఉపక్రమించ వచ్చును.

(6) సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి నుండి, అతని వ్యాఖ్యానములను స్వీకరించిన పిదప, మరియు వాని యొక్క ఒక సమీక్ష పిదప, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఆ విషయము మరింత పరిశోధన నిర్వహించబడుటకు అర్హతను కలిగిలేదని ఒక తాత్కాలిక తీర్మానమునకు వచ్చిన ఎడల, ఆ లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, మరింత పరిశోధన, కొనసాగింపును నిలిపివేయవచ్చును.

అట్లయినను, మరింత పరిశోధన నిర్వహించబడుటను నిలిపివేయుటకు ముందు, ఆ విషయములో ఫిర్యాదు చేయుచున్న వ్యక్తి విచారించబడెదరు.

(7) 7400 రూపాయలు లేదా తక్కువ కనిష్ట జీతపు స్కేలు కలిగిఉన్న ఒక ఉద్యోగమును కలిగి ఉన్న, ఒక అధికారి యొక్క ప్రవర్తన లోనికి, దర్యాప్తు అవసరమయిన ఎడల, పరిశోధనను నిర్వహించుటకు "లోకాయుక్త చట్టము 1983" యొక్క సెక్షను (2) యొక్క క్లాజు (కె) యొక్క ఐటం (3) యొక్క పరిధిలోనికి వచ్చు ఒక ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించి ఒక ఆరోపణ కొరకు, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, అటువంటి అధికారి యొక్క ప్రవర్తన లోనికి కూడ దర్యాప్తు చేయవచ్చును.

**(7) పరిశోధనను నిర్వహించుటకు కార్య విధానము :-**

**(PROCEDURE FOR CONDUCTING INVESTIGATION) :-**

(1) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త "లోకాయుక్త చట్టము 1983" క్రింద ఏదేని పరిశోధనను నిర్వహించుటకు నిర్ణయించినపుడు, సంబంధిత ఫిర్యాదు దారునికి మరియు ప్రభుత్వ ఉద్యోగికి, ఫారం: 8 లో నోటీసులు, ప్రతిపాదించబడిన పరిశోధనను గురించి తెలియచేయుచూ మరియు ఆ నోటీసులో పేర్కొనబడిన తేదీన, వ్యక్తిగతముగా, వారిని హాజరు కమ్మని కోరుచూ, పంపబడును.

(2) ఒక ఫిర్యాదు మీద నిర్వహించబడిన పరిశోధనలో, ఫిర్యాదు చేయుచున్న వ్యక్తి కోరుకున్న ఎడల, అతని తరపున కేసును సమర్పించుటకు, ఒక న్యాయవాదిని నియమించుకొనుటకు, అనుమతించబడవచ్చును. సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి కూడ, అతనిని, సమర్థించుటకు, ఒక న్యాయవాదిని నియమించు కొనవచ్చునని లేదా ఏదేని ప్రభుత్వ ఉద్యోగి యొక్క సహాయమును తీసుకొనవచ్చునని, తెలియపరచబడెదరు.

(3) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త విషయానుసారముగా, ఏదేని న్యాయవాది యొక్క లేదా లోకాయుక్త సంస్థ యొక్క లేదా న్యాయ విభాగము యొక్క అధికారి యొక్క సేవలను లేదా న్యాయపరముగా శిక్షణ పొందిన వ్యక్తి యొక్క సేవలను పరిశోధన లో సహాయము చేయుటకు, ప్రభుత్వ ఉద్యోగికి తెలియజేయబడిన ఆరోపణల యొక్క ప్రకటన పత్రములో ఉన్న ఆరోపణలను సమర్థించు మౌఖిక మరియు పత్ర సంబంధ సాక్ష్యము ఆధారముపై, సాక్షులను Cross-Examine చేయుట ద్వారా ప్రభుత్వ ఉద్యోగి తరపున మరియు ప్రభుత్వ ఉద్యోగిచేత పరీక్షించబడిన వారిని, మరియు వాదనలను నడిపించుట ద్వారా, వినియోగించుకొనవచ్చును.

(4) హాజరు అగుటకు నిర్ణయించబడిన తేదీన, సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి హాజరు అయి ఉండవలెను మరియు అతడు, తనకు ప్రాతినిధ్య ముద్ర వహించుటకు, అతని ప్రతివాద సహాయకుడిని కూడ తెచ్చుకొన వచ్చును. ఎక్కడ, ఒక ఫిర్యాదు మీద, పరిశోధన ప్రారంభించబడిన ఒక విషయములో, సంబంధిత ఫిర్యాదు దారుడు మరియు అతని న్యాయ సలహాదారుడు కూడ, ఎవరైన ఉన్న ఎడల, హాజరులో ఉండవలెను.

(5) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, సంబంధిత ప్రభుత్వ ఉద్యోగిని, అతడికి పూర్వము తెలియపరచబడిన ఫిర్యాదు లేదా నివేదిక లేదా ఆధారములలో ఉన్న ఆరోపణలను, అంగీకరించు చున్నారా లేదా తిరస్కరించుచున్నారా అని అడుగుతారు మరియు అతడి సమాధానము నమోదు చేయబడుతుంది. అతడు అంగీకరించిన ఎడల, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, అర్హత గల అధారిటీకి (Competent Authority) తన పరిశీలనలు (findings) మరియు సిఫారసులను తెలియచేసెదరు మరియు అతడు తిరస్కరించిన ఎడల, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త విషయానుసారముగా, పరిశోధనను నిర్వహించెదరు.

(6) సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి, ఆరోపణలకు ప్రోత్సాహము ఇచ్చుచున్న మరియు ఆధారపడుటకు ప్రతిపాదించబడుచున్న పత్రములను తనిఖీ చేయుటకు అనుమతిని కోరిన ఎడల, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, అటువంటి తనిఖీకి, తగినదని భావించిన, అటువంటి సముచితమయిన సమయమును, అనుమతించ వచ్చును. ఒక సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి, అతడి ప్రతివాద ఉద్యేశ్యము కొరకు, సంబంధము కలిగినవిగా భావించుచున్న ఏదేని పత్రముల హాజరును కోరుచున్నపుడు, అతడు, ఒక వ్రాతపూర్వక వినతిని, ఆ పత్రముల యొక్క వివరములను ఇచ్చుచూ మరియు అవి ఎందుకు కోరబడుచున్నవో వివరించు, ఉద్దేశ్యము మరియు సముచిత తత్వమును తెలియచేసెదరు మరియు దానిమీదట, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఆ పత్రముల యొక్క సముచితత్వము మరియు అనుమతి యోగ్యతపై సంతృప్తి చెందిన పిదప, అటువంటి పత్రముల యొక్క దాఖలాకు సమ్మనులు ఇవ్వవచ్చును మరియు పరిశోధనను వేరొక తేదీకి వాయిదా వేయవచ్చును.

(7)(i) "లోకాయుక్త చట్టము 1983" క్రింద ఏదేని పరిశోధనను నిర్వహించు ఉద్దేశ్యము కొరకు, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త క్రింద పేర్కొనబడిన ఉద్యోగులు/ఏజెన్సీల యొక్క సేవలన వినియోగించుకొన వచ్చును :-

(a) ఒక రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఏదేని అధికారి లేదా పరిశోధనా ఏజెన్సీ లేదా వారు కేంద్ర ప్రభుత్వమునకు చెందిన వారయిన ఎడల, ఆ ప్రభుత్వము యొక్క ఆమోదముతో;

(b) ఏదేని ఇతర వ్యక్తి లేదా ఏజెన్సీ మరియు అటువంటి అధికారి, పరిశోధన ఏజెన్సీ, ఇతర వ్యక్తి లేదా ఏజెన్సీ, ఒక లోకాయుక్త లేదా విషయానుసారముగా, ఒక ఉపలోకాయుక్త యొక్క నిర్దేశముల క్రింద పనిచేసెదరు.

(ii) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఒకరు లేదా ఎక్కువ మదింపుదారులను (Assessors), పరిశోధనకు సంబంధము కలిగి ఉన్న, ఏదేని విషయము మీద, అతనికి సహాయము చేయుటకు మరియు సలహా ఇచ్చుటకు, నియమించవచ్చును :

అట్లయిన ఎడల, ఆ మదింపు దారులచేత ఇవ్వబడిన సలహాకు, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త బద్ధులై ఉండెదరు.

(iii) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త "లోకాయుక్త చట్టము 1983" క్రింద, ఏదేని పరిశోధనలో, ఏదేని సాంకేతిక పరిజ్ఞానము గల వ్యక్తి యొక్క సేవలను వినియోగించుకొన వచ్చును.

(iv) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, సంబంధిత కేసులో సాక్ష్యముగా, సంబంధిత ఫిర్యాదు దారుడు మరియు ప్రభుత్వ ఉద్యోగి చేత సమర్పించబడిన, అఫిడవిట్‌లను మరియు వారు సమర్పించిన పత్రములను సాక్ష్యముగా, వాటిలో గల సమాచారము యొక్క

లాంఛనప్రాయ ఋజువు (Formal Proof) ను కోరకుండ, ఏదేని పత్రము యొక్క విషయములు లేదా చేతివ్రాతయ యొక్క వాస్తవికత, ఇరుప్రక్కల గల పార్టీలలో, ఎవరి చేతనయినను సవాలు చేయబడినపుడు తప్ప, ఆమోదించవచ్చును; విషయములు లేదా చేతివ్రాతయు వాస్తవికత, సవాలు చేయబడినపుడు, అతడు, అవసరమయిన మౌఖిక (Oral) సాక్ష్యమును, అటువంటి పత్రముల యొక్క ఋజువుగా అనుమతించ వచ్చును.

(v) పరిశోధనా విభాగము యొక్క అధికారులు, ఒక లోకాయుక్త చేత లేదా విషయానుసారముగా, ఒక ఉపలోకాయుక్త చేత, వారికి అప్పగించబడిన ఆరోపణలలోనికి, ఒక రహస్య సమగ్ర పరిశోధన (probe) చేయుచున్నపుడు, మరియు, అటువంటి రహస్య సమగ్ర పరిశోధన పిదప, ఒక నివేదికను సమర్పించునపుడు, మరియు న్యాయ విభాగము యొక్క అధికారులు, రూలు (5) యొక్క సబ్ రూలు(4) మరియు (5)లలో చేయబడిన, విశేషాంశములు (remarks), సమాచారము లేదా నివేదికలను పరీక్షించిన పిదప, నివేదికలను సమర్పించునపుడు, మరియు పత్రములు మరియు రికార్డులు, ఏదేనివి, ప్రాథమిక నిజ నిరూపణ క్రమములో పొందబడిన వాటిని సమర్పించునపుడు, ఒక ప్రభుత్వ ఉద్యోగి తరఫున లేదా అతనిచేత పరీక్షించబడిన, ఏదేని సాక్షులను cross-examine చేయుచున్నపుడు లేదా సాక్ష్యమును అనుసరించునపుడు మరియు వాదనలను వినిపించునపుడు, స్వతంత్రముగా వ్యవహరించెదరు మరియు వారి సొంత బాధ్యతపై చర్య తీసుకొనెదరు.

(8) (i) "లోకాయుక్త చట్టము 1983" క్రింద, ఏదేని ప్రాథమిక నిరూపణ లేదా పరిశోధన ఉద్దేశ్యము కొరకు, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఏదేని ప్రభుత్వ ఉద్యోగికి లేదా ఏదేని ఇతర వ్యక్తికి, ఎవరి హాజరు, సాక్ష్యము ఇచ్చుటకు లేదా పత్రములను సమర్పించుటకు, కోరబడుచున్నదో వారికి, ఫారం : 9లో, సమ్మనులను ఇవ్వవచ్చును.

(ii) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త చేత ఇవ్వబడిన, ప్రతి హాజరును కోరు నోటీసు (summons), రెండు ప్రతులను కలిగి ఉండును మరియు రిజిస్ట్రారు చేత సంతకము చేయబడి మరియు విషయానుసారముగా, లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త యొక్క ముద్రతో సీలు చేయబడి ఉండును మరియు ఆ నోటీసు, హాజరు అవవలెనని కోరబడుచున్న వ్యక్తి, హాజరు అవవలసిన సమయము మరియు స్థలమును నిర్దిష్ట పరచవలెను మరియు అతడి వ్యక్తిగత హాజరు, సాక్ష్యము ఇచ్చుటకు కోరబడుచున్నదా లేదా ఒక పత్రమును దాఖలు చేయుటకు లేదా రెండు ఉద్దేశ్యముల కొరకా, అను విషయమును కూడ నిర్దిష్ట పరచును.

(iii) ఒక వ్యక్తి కేవలము, ఒక పత్రమును దాఖలు చేయుటకు మాత్రమే, సాక్ష్యమును ఇచ్చుటకు హాజరు అవమని కోరబడకుండ, కోరబడవచ్చును. ఏదేని వ్యక్తి, కేవలము ఒక పత్రమును మాత్రమే దాఖలా చేయుటకు, హాజరు అవమని కోరబడిన వారు, వ్యక్తిగతముగా హాజరు కాకుండ, దానిని దాఖలు చేయుటకు, ఆ పత్రము దాఖలు చేయబడుటకు చర్యలు తీసుకొనిన ఎడల, హాజరు నోటీసును అమలుపరచినట్లు పరిగణించబడెదరు.

(iv) ప్రతి, అటువంటి, హాజరు కోరు నోటీసు, సాధారణముగా రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపబడి సమర్పించబడుతుంది లేదా అవసరమని భావించిన ఎడల, ఉద్దేశించబడిన వ్యక్తికి, ఒక వార్తాహరుడి ద్వారా (messenger) పంపబడుతుంది.

(v) ఎప్పుడు, ఒక వ్యక్తి ప్రస్తుతము ప్రభుత్వ సర్వీసులో లేనివారు, ఒక లోకాయుక్త చేత లేదా ఉపలోకాయుక్త చేత, అతని ముందు, ఫిర్యాదు దారునికి సాక్షిగా లేదా ప్రతివాదిగా లేదా కోర్టుకు సహాయము చేయుటకు, అతడు ఒక ఫిర్యాదు దారుడు అయిఉన్నందున, మరియు ప్రజా ప్రయోజనము కొరకు ఒక ఫిర్యాదు దాఖలా చేసి ఉన్నందున, సాక్ష్యము ఇచ్చుటకు హాజరు అవమని కోరబడినపుడు, అతడి ప్రయాణము కొరకు, రవాణా భత్యము మరియు రోజుభత్యము, ప్రయాణము లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగికి సాధారణ నియమముల క్రింద లెక్కకట్టబడినట్లు ఆ విధముగా, చెల్లించబడును మరియు స్థానిక వ్యక్తుల విషయములో, వాస్తవమయిన రవాణా ఖర్చులు చెల్లించబడును మరియు ఈ ఉద్దేశ్యము కొరకు, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ప్రత్యేక ఆదేశము ద్వారా అటువంటి వ్యక్తి, అతని జీవితము హోదా ఆధారముగా ఎటువంటి గ్రేడు క్రింద పరిగణించబడవలెనో, ప్రకటించెదరు మరియు ఈ విషయమునకు సంబంధించి అతని నిర్ణయము అంతిమమయినదిగా ఉండును.

(vi) "లోకాయుక్త చట్టము 1983" క్రింద పరిశోధన ఉద్దేశ్యము కొరకు, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త ఈ క్రింద పేర్కొనబడిన విషయములకు సంబంధించి, "సివిల్ ప్రొసీజరు కోడు 1908" క్రింద ఒక దావాను విచారించునపుడు, ఒక సివిల్ న్యాయస్థానము యొక్క అన్ని అధికారములను కలిగి ఉండెదరు: అనగా :–

(a) ఏదేని వ్యక్తి యొక్క, ఒక సమ్మను ద్వారా హాజరును కోరుట మరియు దానిని అమలుచేయుట మరియు ప్రమాణము మీద అతనిని పరీక్షించుట ;

(b) ఏదేని పత్రము కనుగొనబడుటను కోరుట మరియు దాని సమర్పణను అమలుచేయుట;

(c) అఫిడవిట్‌ల మీద సాక్ష్యమును స్వీకరించుట;

(d) ఏదేని న్యాయస్థానము లేదా కార్యాలయము నుండి ఏదేని ప్రభుత్వ రికార్డును లేదా దాని యొక్క నకలును కోరుట;

(e) సాక్షులు మరియు పత్రముల యొక్క పరీక్ష కొరకు కమీషన్‌ను జారీచేయుట.

(9) అధికారికముగా కోరబడిన పత్రము యొక్క స్వీకరణ పిదప, సాక్ష్యమును నమోదు చేయుటకు ఒక తేది నిర్ణయించబడును. సాధ్యమయినంత వరకు, సాక్షులు రోజువారీ

విధానములో పరీక్షించ బడెదరు. సబ్‌రూలు(10) యొక్క నిబంధనలకు లోబడి, ఒక ఆరోపణను, సమర్థించు లేదా వ్యతిరేకముగా చేయబడిన మౌఖిక లేదా పత్రముపై ఆధారపడిన సాక్ష్యము, నిరూపించబడవలెను. పరిశోధనకు సంబంధించిన పార్టీలు, సాక్షులను పరీక్షించుటకు లేదా క్రాసు పరీక్ష చేయుటకు లేదా పున:పరీక్ష చేయుటకు, ఒక అవకాశమును కలిగి ఉండెదరు. ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త లేదా అతని న్యాయసహాయకుడు, కూడ, సాక్షులకు, అవసరమని భావించబడిన అటువంటి ప్రశ్నలను, వేయవచ్చును.

(10) ఆరోపణను సమర్థించుచున్న సాక్ష్యము యొక్క ముగింపు తదుపరి, సంబంధిత ఒక ప్రభుత్వ ఉద్యోగి, అతడి తరపున పరీక్షించబడవలసిన సాక్షుల ఒక జాబితాను మరియు అతడి ప్రతివాదమును సమర్థించుటకు దాఖలా చేయబడవలసిన పత్రములను, దాఖలా చేయమని కోరబడతారు.

(11) ప్రతివాద సాక్ష్యము యొక్క ముగింపు తదుపరి, ఒక లోకాయుక్త లేదా విషయానుసారముగా, ఒక ఉపలోకాయుక్త, అతడు అవసరమని భావించిన ఎడల, రెండువైపులా, మౌఖిక (oral) వాదనలను వినవచ్చును. రెండుప్రక్కల గల పార్టీలు, వారి సంబంధిత కేసుల యొక్క వ్రాతపూర్వక క్లుప్త వివరణలను, దాఖలా చేయవచ్చును.

(12) ఎప్పుడయినను, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, పైన పేర్కొనబడిన కార్యవిధానమును అనుసరించుట, అత్యవసరము కాదని భావించినపుడు, అతడు, పరిశోధనను నిర్వహించుటకు కార్య విధానమును, ప్రతి వ్యాజ్యము యొక్క పరిస్థితులకు, అతడు తగును అని భావించిన, అటువంటి పద్ధతిలో (లోకాయుక్తకు చెందిన ఒక గెజిటెడ్ అధికారిని, ఒక కమీషనరుగా, ఈ చట్టము క్రింద, నిర్వహించబడిన పరిశోధనలలో పత్ర సాక్ష్యమును స్వీకరించుటకు మరియు మౌఖిక సాక్ష్యమును నమోదు చేయుటకు "కోడు ఆఫ్ సివిల్ ప్రొసీజరు" యొక్క ఆర్డరు (xxvi) క్రింద, ఒక సివిల్ న్యాయస్థానము యొక్క అధికారములు కలుపుకొనబడి, మరియు, ఈ చట్టము క్రింద నిర్వహించబడిన పరిశోధనల కార్యక్రమములో, వాదాంశములోని, ఏదేని అంశముల యొక్క వివరణ ఉద్దేశ్యముల కొరకు, పరీక్షించబడిన, ఏదేని సాక్షికి వేయు, అటువంటి ప్రశ్నలకు నియమించుటను కూడ కలుపుకొని) క్రమబద్ధీకరించ వచ్చును; అట్లయినను, అటువంటి కార్యవిధానము, స్వాభావిక న్యాయము యొక్క సూత్రములను అనుసరించి ఉండవలెను మరియు సంబంధిత ప్రజలకు వర్తింపచేయబడవలసిన, ఏదేని, నియమములు మరియు ఇతర ఉద్యోగ షరతులకు, వ్యతిరేకముగా ఉండకూడదు.

**(8) పరిశోధన పూర్తి చేయుటకు కాలపరిమితిని లెక్కకట్టుట :-**

**(RECKONING OF TIME LIMIT FOR COMPLETING INVESTIGATION) :-**

"లోకాయుక్త చట్టము 1983" యొక్క సెక్షను (10) యొక్క సబ్‌సెక్షను(2) యొక్క క్లాజు (b)లో పేర్కొనబడిన కాలపరిమితి, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, సంబంధిత ప్రభుత్వ ఉద్యోగికి మరియు ఒక అర్హత గల అధారిటీకి, ఈ చట్టము యొక్క సెక్షను (10) యొక్క సబ్‌సెక్షను(1) యొక్క క్లాజు (a) క్రింద ఫిర్యాదు యొక్క లేదా నివేదిక / ప్రకటన యొక్క ఒక నకలు, పంపబడుటకు, ఒక ఆదేశము జారీచేయబడిన తేది నుండి, లెక్కకట్టబడును.

**(9) పరిశోధన జరుపుటకు తిరస్కరణ మరియు పరిశోధన యొక్క నిలిపివేత :-**

**(REFUSAL TO INVESTIGATE AND DISCONTINUANCE OF INVESTIGATION) :-**

(1) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఏదేని ఆరోపణను, "లోకాయుక్త చట్టము 1983" యొక్క సెక్షను (8) యొక్క సబ్‌సెక్షను(1) యొక్క క్లాజులు (a) మరియు (b) లలో పేర్కొనబడిన కారణములలో, ఏదేని దానివలన, పరిశోధనను, ప్రారంభించదు.

(2) ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా "లోకాయుక్త చట్టము 1983" క్రింద, ఏదేని పరిశోధన యొక్క ప్రారంభము తదుపరి, ఏదేని సమయములో, ఒక ఆరోపణ కలిగి ఉన్న ఏదేని ఫిర్యాదుపై మరింత పరిశోధన యొక్క కొనసాగింపును, "లోకాయుక్త చట్టము 1983" యొక్క సెక్షను (10) యొక్క జబ్‌సెక్షను(4) యొక్క క్లాజులు (a) నుండి (c)లలో పేర్కొనబడిన కారణములలో, ఏదేని దానివలన, నిలిపివేయబడుటకు, ఆదేశించ వచ్చును.

**(10) లోకాయుక్త చేత ప్రాథమిక నిజ నిరూపణ మరియు పరిశోధన యొక్క బదిలీ :-**

**(TRANSFER OF PRELIMINARY VERIFICATION AND INVESTIGATION BY LOKAYUKTA) :-**

ఒక లోకాయుక్త "లోకాయుక్త చట్టము 1983" క్రింద, ఏదేని ప్రాథమిక నిజనిరూపణ లేదా పరిశోధనను, ఉపలోకా యుక్తకు, నమోదు చేయబడవలసిన, వ్రాతపూర్వక కారణముల మీద, అతడి అభిప్రాయములో, ఆ విధముగా చేయుట, స్వాభావిక న్యాయ సూత్రములు మరియు నిష్పక్షపాత చర్యతో అనుకూలముగా ఉండునని భావించినపుడు, ఉపలోకాయుక్తకు, బదిలీ చేయవచ్చును.

**(11) పత్రములు, అఫిడవిట్‌లు మరియు ప్రమాణపూర్వక వాంగ్మూలముల నకళ్ళను ఇచ్చుట :-**

**(FURNISHING COPIES OF DOCUMENTS, AFFIDAVITS AND DEPOSITIONS) :-**

ఒక ఫిర్యాదు దారుడు మరియు ఒక ప్రభుత్వ ఉద్యోగి "లోకాయుక్త చట్టము 1983" క్రింద, ఏదేని పరిశోధన యొక్క కార్యక్రమములో, ప్రదర్శించబడిన పత్రములు, ఆధారపడిన అఫిడవిట్‌లు మరియు నమోదు చేయబడిన ప్రమాణ పూర్వక వాంగ్మూలముల నకళ్ళను, వారి సొంత ఖర్చుల మీద, పొందుటకు హక్కును కలిగి ఉంటారు. అటువంటి నకళ్ళ యొక్క సరఫరాకు, రుసుము, ఈ క్రింది విధముగా, నిర్ణయించబడినది.

| | | |
|---|---|---|
| (1) | సాధారణ దరఖాస్తుకు రుసుము | 0.25 p |
| (2) | అత్యవసర దరఖాస్తు నకలుకు రుసుము | 2.25 p |
| (3) | సరఫరా చేయబడిన ప్రతి 175 మాటలు లేదా తక్కువ విషయము యొక్క నకలు చార్జీలు | 0.60 p |
| (4) | ప్రతి పేజి యొక్క జిరాక్సు నకలు రుసుము | 1.25 p |

**(12) లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త యొక్క విచారణ స్థలము :-**

**(PLACE OF SITTING OF LOKAYUKTA AND UPA-LOKAYUKTA) :-**

లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త అతడి వివేచనాధికారములో, "లోకాయుక్త చట్టము 1983" క్రింద, ఏదేని నిజ నిరూపణను లేదా ఏదేని పరిశోధనను, సంపూర్ణముగా లేదా ఏదేని పరిశోధనను, సంపూర్ణముగా లేదా పాక్షికముగా, హైదరాబాదులో గల అతని ముఖ్య ధర్మాసనము లో లేదా అతని చేత వివిధ సమయములలో, ప్రకటించబడవలసిన, రాష్ట్రము లోని, అటువంటి ఇతర స్థలము లేదా స్థలములలో, నిర్వహించవచ్చును.

**(13) పరిశోధన యొక్క ముగింపు :-**

**(COMPLETION OF INVESTIGATION) :-**

(1) "లోకాయుక్త చట్టము 1983" క్రింద, ఏదేని చర్యకు సంబంధించి, పరిశోధన యొక్క ముగింపు తదుపరి, ఒక లోకాయుక్త లేదా విషయానుసారముగా, ఒక ఉప లోకాయుక్త ఒక ఆరోపణ, సంపూర్ణముగా లేదా పాక్షికముగా నిరూపించబడినదని సంతృప్తి చెందినపుడు, ఒక వ్రాతపూర్వక నివేదిక ద్వారా, అతని పరిశీలనలను మరియు సిఫారసులను, సంబంధిత పత్రములు, ఇతర సామగ్రి లేదా ఇతర సాక్ష్యముతో, సంబంధిత అర్హత గల అధారిటీకి, తెలియచేసెదరు.

(2) "లోకాయుక్త చట్టము 1983" క్రింద, ఏదేని చర్యకు సంబంధించి ఏదేని ఆరోపణ యొక్క పరిశోధన తదుపరి, ఒక లోకాయుక్త లేదా విషయానుసారముగా ఒక ఉప లోకాయుక్త, సంబంధిత ఆరోపణ, సాక్షికముగా కూడ నిరూపించబడలేదని సంతృప్తి చెందినపుడు, అతడు తదనుగుణముగా, సంబంధిత ఫిర్యాదుదారునికి, మరియు ప్రభుత్వ ఉద్యోగికి మరియు సంబంధిత అర్హత గల అధారిటీకి తెలియచేసెదరు.

**(14) <u>ఫిర్యాదు దారుని యొక్క మరణము</u> :-**

**<u>(DEATH OF THE COMPLAINANT)</u> :-**

ఎపుడు, ఒక ఫిర్యాదు దారుడు, ఒక ఫిర్యాదు చేసిన పిదప, మరణించిన ఎడల లేదా ఆరోపణను నిరూపించుట నుండి అసమర్ధుడు అయినపుడు లేదా ఆరోపణ నిరూపణకు మరింత చర్యలు తీసుకొననపుడు, ఒక లోకాయుక్త లేదా విషయానుసారముగా, ఒక ఉపలోకాయుక్త, వ్రాతపూర్వకముగా నమోదు చేయబడవలసిన కారణముల మీద, అందుబాటులో ఉన్న సామగ్రి / పత్రముల ఆధారము మీద, ఫిర్యాదును విచారించుటకు, ముందుకు సాగవచ్చును.

**(15) <u>ఫిర్యాదు యొక్క ఉపసంహరణ</u> :-**

**(WITHDRAWAL OF COMPLAINT) :-**

ఏ ఫిర్యాదు అయినను, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త విషయానుసారముగా, ఆ ఫిర్యాదు, ఒక సదుద్దేశ్య పూర్వకమయిన తప్పువలన చేయబడినదని లేదా ఆ ఫిర్యాదుకు సంబంధించిన సంకటము / ఇబ్బంది, తగినట్లు నివారించబడినదని సంతృప్తి చెందినపుడు తప్ప, ఉపసంహరించబడుటకు, అనుమతి ఇవ్వదు.

**(15 ఎ) <u>పునఃస్థాపన మరియు పునఃసమీక్ష - (RESTORATION AND REVIEW)</u> :-**

ఎక్కడ, ఒక ఫిర్యాదు, నియమము (4) యొక్క సబ్‌రూలు (3) క్రింద తిరస్కరించబడినపుడు లేదా రూలు(4) యొక్క సబ్‌రూలు (5) క్రింద ఇవ్వబడిన నోటీసుకు సంబంధించి, లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త ముందు, సంబంధిత ఫిర్యాదుదారుని యొక్క గైర్హాజరు కారణమున తిరస్కరించబడినపుడు, సదరు ఫిర్యాదుదారుడు, అదే వాస్తవముల మీద, ఒక క్రొత్త ఫిర్యాదు తీసుకువచ్చుట నుండి నిషేధించబడతారు. కాని అతడు, ఆ తిరస్కరణను రద్దుచేయుటకు, ఒక ఆదేశము కొరకు, దరఖాస్తు చేసుకొనవచ్చును మరియు, అతడు, ఒక లోకాయుక్తను, లేదా విషయానుసారముగా, ఒక ఉపలోకాయుక్తను, లోపములను సరిదిద్దుటకు మరియు / లేదా, నిర్దేశించబడిన సమయము లోపు వదిలివేయబడిన విషయములను, సమర్పించనందుకు, తగిన కారణము కలదని లేదా లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త ముందు, హాజరు కానందుకు, రూలు (4) యొక్క సబ్‌రూలు

(5) క్రింద, ఇవ్వబడిన నోటీసుకు స్పందనగా, సంతృప్తి పరచినపుడు, ఆ లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, అతడు తగినవను భావించిన, అటువంటి షరతులు మీద, ఆ ఫిర్యాదు యొక్క తిరస్కరణ రద్దు చేయు ఒక ఆదేశమును చేసెదరు మరియు ఆ విషయములో, మరింత విచారణ కొనసాగించుటకు ఒక రోజును నిర్ణయించెదరు.

## (16) మధ్యంతర నివేదిక - (INTERIM REPORT) :-

(1) ఒక లోకాయుక్త లేదా విషయానుసారముగా, ఒక ఉపలోకాయుక్త సంబంధిత అర్హతగల అధారిటీకి, ఒక మధ్యంతర నివేదికను, ఫిర్యాదుదారునికి మధ్యంతర పరిహారమును, సిఫారసు చేయుచూ, ప్రాథమిక నిజనిరూపణ లేదా పరిశోధన దశలోనే, సంబంధిత ఫిర్యాదుదారుడు, ఒక ప్రభుత్వ ఉద్యోగి యొక్క ఏదేని చర్య ఫలితముగా, అన్యాయమునకు లేదా అనుచిత కష్టమునకు గురి అయినారని సంతృప్తి చెందినపుడు, సమర్పించవచ్చును మరియు ఫిర్యాదు చేయబడిన కష్టము/సంకటము సత్వరముగా నివారించబడెవలెనని కూడ సిఫారసు చేయవచ్చును.

(2) ఒక అర్హతగల అధారిటీ, ఒక లోకాయుక్తకు లేదా సందర్భానుసారముగా, ఉపలోకాయుక్తకు, పై సబ్‌రూలు (1) లో ప్రస్తావించబడిన మధ్యంతర నివేదిక అందుకొనిన తేది నుండి ఒక నెలలోపల, ఆ నివేదికకు అనుగుణముగా తీసుకొనబడిన చర్యను, తెలియచేయవలెను.

## అధ్యాయము:4 (CHAPTER-IV)

## ఇతర నిబంధనలు (MISCELLANEOUS)

**(17) కోడు ఆఫ్ క్రిమినల్ ప్రొసీజరు యొక్క అమలు :-**

**(APPLICATION OF THE CODE OF CRIMINAL PROCEDURE) :-**

"కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజరు 1973 యొక్క సెక్షను (340) యొక్క సబ్ సెక్షను (1)లో, నిర్ధారితమయిన కార్య విధానము "లోకాయుక్త చట్టము 1983" యొక్క సెక్షను(19) యొక్క సబ్ సెక్షను (1) యొక్క క్లాజు (బి) లో ప్రస్తావించబడిన నేరములకు సంబంధించి , అనుసరించబడుతుంది; మరియు "కోడు ఆఫ్ క్రిమినల్ ప్రొసీజరు 1973" యొక్క సెక్షను (340) క్రింద చేయబడిన ఒక ఫిర్యాదు, సంబంధిత రిజిస్ట్రారు చేత సంతకము చేయబడవలెను.

**(18) అబద్ధపు ఫిర్యాదులకు అభియోగము నమోదు :-**

**(PROSECUTION FOR FALSE COMPLAINTS) :-**

ఎపుడు, అతనికి వ్యతిరేకముగా ఫిర్యాదు చేయబడిన ఒక వ్యక్తి, అతడు చేసిన, ఒక దరఖాస్తు మీద, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, విషయానుసారముగా, అతడు తగినదను భావించిన, అటువంటి దర్యాప్తు పిదప, "లోకాయుక్త చట్టము 1983" క్రింద, అటువంటి వ్యక్తికి వ్యతిరేకముగా, ఒక అబద్ధపు ఫిర్యాదు ఉద్దేశ్య పూర్వకముగా లేదా దురుద్దేశ్య పూర్వకముగా చేయబడినదని సంతృప్తి చెందినపుడు, మరియు అటువంటి వ్యక్తికి, ఫిర్యాదు చేసిన వ్యక్తిని, "లోకాయుక్త చట్టము 1983" క్రింద, అతనికి వ్యతిరేకముగా, ఉద్దేశ్య పూర్వకముగా లేదా దురుద్దేశ్య పూర్వకముగా చేయబడిన ఫిర్యాదుకు, అటువంటి వ్యక్తిని, ప్రాసిక్యూటు చేయుటకు, మంజూరును ఇచ్చుట అత్యవసరము మరియు న్యాయప్రయోజనముల కొరకు అవశ్యకము అని సంతృప్తి చెందినపుడు, ఫిర్యాదు చేయబడిన వ్యక్తికి, ఒక మొదటి తరగతి జ్యూడిషియల్ మేజిస్ట్రేటు యొక్క న్యాయస్థానములో, ఫిర్యాదు చేసిన వ్యక్తికి, వ్యతిరేకముగా, ఒక ఫిర్యాదు చేయుటకు, మంజూరు ఇవ్వవచ్చును.

**(19) కార్యనిర్వహణ - (TRANSACTION OF BUSINESS) :-**

ఒక లోకాయుక్త, వివిధ సమయములలో సాధారణ లేదా ప్రత్యేక ఆదేశము చేత, పరిపాలన వ్యవస్థ మీద ఉత్పన్నమగుచున్న, సౌకర్యవంతమయిన మరియు సమర్థవంతమయిన, కార్య నిర్వహణ కొరకు మరియు ఈ నియమముల అమలు కొరకు

మరియు ఆ ఉద్దేశ్యము కొరకు, అనుసరించబడవలసిన కార్య విధానమునకు, ఏర్పాటు చేయవచ్చును.

అట్లయినను, అటువంటి ఆదేశము, ఏదేని ఆదేశములు ఇవ్వబడుటకు ముందు, ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త యొక్క వ్యక్తిగత నోటీసుకు తీసుకొని రాబడవలసిన ఒక విషయము లేదా విషయముల యొక్క తరగతిని కూడ నిర్ధారించవచ్చును.

**(20) మిగిలిన అధికారములు - (RESIDUARY POWERS) :-**

ఈ నియమములలో, నిర్దిష్టముగా ఏర్పాటు చేయబడని అన్ని విషయములు, ఈ నియమముల యొక్క నిబంధనలకు అనుబంధముగా లేదా యధాలాపముగా ఉన్నవి లేదా వేరు విధముగా ఉన్నవి, ఒక లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త కొరకు, శెలవు దినములు నిశ్చయించబడుట; వారి కార్యాలయము మరియు ఉద్యోగుల కొరకు శెలవు దినములు మరియు విశ్రాంతి కాలము (vacation) ను నిర్ణయించుట కూడ కలుపుకొనబడి, ఒక లోకాయుక్త, వివిధ సమయములలో చేయు, అటువంటి ఆదేశములకు అనుగుణముగా, క్రమబద్ధీకరించబడును.

**(21) కార్య వ్యవహారములు మరియు పరిశోధనలను క్రమ బద్ధీకరించుటకు అధికారము :- (POWER TO REGULATE PROCEEDINGS AND INVESTIGATIONS) :-**

ఒక లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, "లోకాయుక్త చట్టము 1983" యొక్క నిబంధనలు మరియు ఈ నియమములను లోబడి, కార్య వ్యవహారముల నిర్వహణకు, ప్రాథమిక నిజనిరూపణలను, పరిశోధనలను, మరియు దర్యాప్తులకు, ఈ నియమములలో ఏర్పాటు చేయబడని అన్ని విషయములను, క్రమబద్ధీకరించుటకు, అధికారము కలిగి ఉండును.

**(22) నిర్దేశములు ఇచ్చుటకు లోకా యుక్త యొక్క అధికారము :- (POWER OF LOKAYUKTA TO GIVE DIRECTIONS) :-**

ఒక లోకాయుక్త, ఈ నియమములతో విభేదించని ఒక ఆదేశముచేత, ఈ నియమములలో ఏర్పాటు చేయబడని విషయములకు, ఏర్పాటు చేయవచ్చును మరియు "లోకాయుక్త చట్టము 1983" యొక్క నిబంధనలకు, నియమములకు మరియు అటువంటి ఆదేశముల అమలుకు, అవసరమయిన, అటువంటి నిర్దేశములను ఇవ్వవచ్చును.

**(23) కొన్ని రకముల ఫిర్యాదులకు నియమముల యొక్క అమలు :- (APPLICATION OF RULES TO CERTAIN COMPLAINTS) :-**

ఈ నియమములు చేయబడుటకు ముందు, ఒక లోకాయుక్త చేత స్వీకరించబడిన ఫిర్యాదులు, ఈ నియమములకు అనుగుణముగా పరిష్కరించబడును.

# FORM No.1

# COMPLAINT

*[See Rule 3(1)]*

Before the Lokayukta/Lokayukta for Andhra Pradesh

1. Name and address of the complainant for all correspondence in respect of the complaint :
2. Name and address of the public servant complained against :
3. Brief facts relating to the action complained of :

   (Complainant's affidavit in the prescribed form to be enclosed):
4. If the complainant or the person for whom he is acting is aggrieved, the nature of the grievance should be specifically mentioned :
5. Names and addresses of the witnesses whom the complainant desires to examine in support of the allegations :

   [AFFIDAVITS IF ANY OF THE WITNESSES MAY BE PRODUCED]
6. Particulars of the documents relied upon by the complainant in support of the allegations :
7. If the documents relied upon or their true copies are available with the complainant, they should be enclosed and details thereof should be furnished :
8. If the documents relied upon are not in the custody of or cannot be produced by the complainant, the office or other place or individual from whom they may be secured, should be specified :
9. Did the complainant make a complaint previously to the Lokayukta or the Upa-Lokayukta or any other authority for redressal of his

grievance, in respect of the action now complained of and against the public servant mentioned in col. (3) :

(Particulars to be furnished together with the result of the previous complaint)

10. Remarks, if any.

Note :- Copies of affidavits and documants shall b e enclosed in duplicate for office use and in as many sets as there are public servants complained against.

Place :

Dated :

Signature of thumb mark of the

complainant

# Form No. II

# COMPLAINANT'S AFFIDAVIT

*[See Rule 3(1)]*

**Before the Lokayukta/Upa-Lokayukta for Andhra Pradesh**

I,..........................................son of Shri.............aged.........years, profession.............................resident of ..............P.S....District.....at present at..........P.S..................District.............do hereby solemnly affirm and state as follows :

1. That : I am the complainant in this case.

2. I have enclosed hereto a complaint making allegation against Sri/Srimathi.............the contents of my complaint may be read as part and parcel of this affidavit.

3. That the statements of this complainant petition have been read by/read over to me and understood by me and thatg I declare and affirm that they are true to the best of my knowledge and belief.

Dated : Signature or thumb mark of the Deponent

Solemnly affirmed before me this ......... day of .....198 ......at......

Signature of Attestor

# FORM NO. III

*[See Rule 4(3)]*

**Office of the Lokayukta/Lokayukta for Andhra Pradesh at Hyderabad**

Proceedings No. :.............. Dated :.................

To

Sri/Srimathi...................

Sir/Madam,

Ref :- Your complaint dated....................................

Your complaint dated............against Sri/Srimathi....................is found to be deficient in the following particulars. You are hereby requested to supply the omissions and rectify the defects mentioned below within ten days after receipt of this communication, failing which your complaint will be disposed of on the basis of the available material.

Yours faithfully,

Registrar

for the Lokayukta of Andhra Pradesh

*Omissions to be supplied* :-

1. Prescribed fee of Rs.25 to be paid.
2. Complaint is not signed by the complainant.
3. Affidavit of the complainant in the prescribed form and/or of the witnesses not enclosed.
4. Name, designation and address of the public servant complained against not furnished.

5. Documents relied on or true copies thereof in the custody and control of the complainant not enclosed.

6. Particulars of documents relied on, not in custody or control of the complainant not furnished.

7. Required sets of copies of affidavits and documents not enclosed.

8. Other reasons :

# FORM NO. IV

*[See Rule 4(3)]*

**Office of the Lokayukta / Upa-Lokayukta for Andhra Pradesh at**

Hyderabad

Proceedings No..............................dated............

To

Sir/Srimathi

Sir/Madam,

Your complaint, dated...............containing certain allegations against Sri/Srimathi..........is rejected for the reasons mentioned below:

Lokayukta/Upa-Lokayukta

*Reasons for rejection of the complaint :-*

1. The defects and/or omissions pointed out in proceedings No.... dated.... have not been rectified and/or supplied.

2. The complaint does not disclose an allegation which can be investigated by the Lokayukta/Upa-Lokayukta.

3. The complaint is :

   (a) frivolous

   (b) vexatious

   (c) not made in good faith.

4. There are no sufficient grounds for investigating the complaint.

5. Other remedies are available to the complainant and in the circumstances of the case, if would be more proper for the complainant to avail of such remedies.

6. The public servant against whom the complaint is made is not one in respect of whom a complaint can be entertained by the Lokayukta/Upa Lokayukta.

7. The complaint is made after the expiry of six years from the date on which the action complained against is alleged to have taken place.

8. An earlier complaint based on the same allegation as those made in the present complaint was previously disposed of by the Lokayukta/UpaLokayukta or any other authority through proceedings No...... dated .............

9. The prescribed fee of Rs.25 has not been paid.

# FORM NO.V

*[See Rule 5(1)]*

Office of the Lokayukta/Upa-Lokayukta for Andhra Pradesh at Hyderabad

Proceedings No...................... Dated......................

To

Sri/Srimathi

Sir/Madam,

Ref :- Your complaint dated...............

Your complaint, dated.................. against Sri/Srimathi....hasbeen registered and numbered as........... Intimation will be sent to you in due course regarding the further action on your complaint.

Yours faithfully,

Registrar

Office of the Lokayuka for Andhra Pradesh

# FORM NO. VI

*[See Rule 5(3)]*

## Proceedings of the Lokayukta/Lokayukta for A.P. at Hyderabad

No............... Dated......................

To

Sri/Srimathi......

Sir/Madam,

Ref :- Complaint No............... of 199............

Your complaint dated...............against Sri/Srimathi....registered as complaint No.............of 199......stands posted to .....at 10-30 A.M. for preliminary verification by the Honourable Lokayukta/Upa-Lokayukta.

You are hereby informed that you may appear in person at the time mentioned above if you wish to be heard at the time of such preliminary verification.

You may take the assistance of a legal practitioner to present your case.

If you fail to appear as aforesaid either in person or through a legal practitioner, the matter will be decided in your absence.

Yours faithfully,

Registrar

for the Lokayukta of Andhra Pradesh

# FORM NO. VII

*[See Rule 6(4)]*

**Proceedings of the Lokayukta/Upa-Lokayukta for Andhra Pradesh**

**at Hyderabad**

No.............. Dated..............

To

Sri/Srimathi............

Sir/Madam,

Ref :- Complaint No...................... of 19.....................

After conducting a preliminary verification into the above complaint the Honourable Lokayukta/Upa-Lokayukta proposes to conduct any investigation into it. So you are hereby afforded an opportunity to offer your comments on :

(i) the complaint, dated...........sent against you by Sri/Srimathi...

A copy of which is herewith enclosed along with copies fo affidavits produced by the complainant;

(ii) the enclosed statement containing an allegation against you, which the Honourable Lokayukta/Upa-Lokayukta has on his own motion proposed to investigate, for the grounds mentioned therein;

(iii) the action in respect of which the Governor of Andhra Pradeshhas required the Honourable Lokayukta to conduct an investigation as per the enclosed copy.

You may therefore submit your comments as aforesaid on........ at 10-30 A.M. before the Honourable Lokayukta/Upa-Lokayukta at his office together with such affidavits of witnesses and documents in the original and three sets of copies thereof, as you may desire to be

examined and considered before further steps in the investigation are ordered.

You may engage another public servant a legal practitioner to represent you.

If you fail to appear in the aforesaid manner and submit your comments as aforesaid, further investigation may be proceeded with on the basis of the material available.

Yours faithfully,

Registrar,

for the Lokayukta for Andhra Pradesh

# FORM NO. VIII

*[See Rule 7(1)]*

**Proceedings of the Lokayukta/Upa-Lokayukta for Andhra Pradesh at Hyderabad**

No.................. Dated.............

To

Sri/Srimathi...............

Sir/Madam,

Ref :- Your Complaint, dated......... against Sri/Srimathi..........

I am to inform you that the Honourable Lokayukta/Upa-Lokayukta proposes to conduct an investigation into your complaint cited in the above reference.

The matter stands posted to .......................

You are directed to appear before the Honourable Lokayukta/Upa-Lokayukta at his office on the date mentioned above at 10-30 A.M.

You may engage a legal practitioner to present your case if you so desire.

If you fail to appear as aforesaid, the investigation may be proceeded with in your absence.

yorus faithfully,

Registrar

For the Lokayukta of Andhra Pradesh

# FORM NO. IX

## [See Rule 7(8)

Before the Lokayukta/Upa-Lokayukta for Andhra Pradesh

Complaint No........ of

To

Whereas your attendance is required as a witness before the Lokayuka/Upa-Lokayukta of Andhra Pradesh in the above complaint-

(a) to give oral evidence; and/or

(b) to produce the documents mentioned in the annexure hereto.

You are hereby required to appear personally before him and produce or cause production of the required documents at 10-30 A.M. on.................. You will be paid travelling allowance and daily allowance at the admissible rates.

If you fail to comply with this order without valid reason you will be subjected to the consequences of non-compliance with the summons as laid down in Rule 12 of Order XVI of the Code of Civil Procedure, 1908.

Given under my hand and the seal of the Lokayukta/Upa-Lokayukta of Andhra Pradesh this................ day of ...................... 199............

Lokayukta/Upa-Lokayukta

ANNEXURE

Description of the documents required to be produced.

1.

2.

3.

# ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (అర్హత గల అధారిటీ) నియమములు 1984

# ANDHRA PRADESH THE LOKAYUKYA AND UPA-LOKAYUKTA (COMPETENT AUTHORITY) RULES 1984

"ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టము 1983" యొక్క సెక్షను (20), సెక్షను (2) యొక్క క్లాజు (c) యొక్క సబ్‌క్లాజు (iii) తో చదువబడిన దానితో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క గవర్నరు, ఇందుమూలముగా, పేర్కొనబడిన సబ్‌క్లాజు (iii) యొక్క ఉద్దేశ్యము కొరకు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి, అర్హత గల అధారిటీకి సంబంధించిన క్రింద పేర్కొనబడిన నియమములను చేయుచున్నారు.

**(1) సంక్షిప్త శీర్షిక మరియు ప్రారంభము మరియు వర్తనీయత :-**

**(SHORT TITLE, COMMENCEMENT AND APPLICATION) :-**

(1) ఈ నియమములు, "ఆంధ్రప్రదేశ్ లోకాయక్త మరియు ఉపలోకాయుక్త (అర్హత గల అధారిటీ) నియములు 1984" అని పిలువబడ వచ్చును.

(2) అవి వెంటనే అమలులోనికి వచ్చును.

(3) అవి, ఒక మంత్రి, ముఖ్య కార్యదర్శి లేదా శెక్రటరీ, మరియు "ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టము 1983" యొక్క సెక్షను (7) యొక్క సబ్‌సెక్షను (i) యొక్క క్లాజు (iv) తో చదువబడిన, సెక్షను (2) యొక్క క్లాజు (c) యొక్క సబ్‌క్లాజులు (i) మరియు (ii) లలో నిర్దిష్ట పరచబడిన, రాష్ట్ర శాసన నిర్మాణ మండలి యొక్క ఏదేని సభ యొక్క, ఒక సభ్యుడు కాని, అందరు ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అవుతాయి.

**(2) నిర్వచనములు - (DEFINITIONS) :-**

(1) ఈ నియమములలో, సందర్భములు వేరు విధముగా కోరినపుడు తప్ప :

(i) "చట్టము" (ACT) అనగా "ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టము 1983" అని అర్థము;

(ii) "సెక్షను (Section)" అనగా లోకాయుక్త చట్టము యొక్క ఒక సెక్షను అని అర్థము ;

(2) ఈ నియమములలో, వినియోగించబడిన మాటలు మరియు వ్యక్తీకరణలు, కాని, ఇక్కడ నిర్వచించబడనివి "లోకాయుక్త చట్టము 1983" లో, వాటికి ఆపాదించబడిన, అదే అర్థమును కలిగి ఉండును.

(3) ఈ క్రింద పేర్కొన్న వ్యక్తులు, సెక్షను (2) యొక్క క్లాజు (c) యొక్క సబ్‌క్లాజు (iii) లో నిర్దిష్ట పరచబడిన ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి, ఒక అర్హత గల అధారిటీగా ఉండెదరు.

**<u>అర్హత గల అధారిటీ</u>**

| | అధికారులు (Officers) | అర్హత గల అధారిటీ |
|---|---|---|
| (a) | ఆల్ ఇండియా సర్వీసు అధికారులు | ముఖ్యమంత్రి |
| | ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ఉద్యోగ అధికారులు మరియు శాఖాధిపతులు, ముఖ్య ఇంజనీర్లు కలుపుకొని | ముఖ్యమంత్రి |
| | ఇతర అందరు అధికారులు | వారిని నియమించు అధారిటీ |
| (b) | ఛైర్మన్, జిల్లా పరిషత్ | ముఖ్యమంత్రి |
| (c) | మేయరు, మునిసిపల్ కార్పోరేషన్ | ముఖ్యమంత్రి |
| (d) | ఛైర్మన్ / ప్రెసిడెంటు, ఒక డైరెక్టరుగా కూడ ఉన్న ఒక మేనేజింగ్ డైరెక్టరు (పైన పేర్కొన్న (a) వర్గమునకు చెందని వారు) | ముఖ్యమంత్రి |
| (e) | వైస్ చాన్సలర్ | ఛాన్సలర్ |
| (f) | విశ్వ విద్యాలయ రిజిస్ట్రారు | వైస్ ఛాన్సలర్ |
| (g) | ప్రెసిడెంటు, పంచాయతి సమితి | మినిస్టర్ – ఇన్‌ఛార్జి |
| (h) | ఛైర్మన్, మునిసిపల్ కౌన్సిలు మొదటిగ్రేడు మరియు ఆపైన | మినిస్టరు ఇన్‌ఛార్జి |
| (i) | సెక్షను 2 (k) (v) క్రిందకు వచ్చు ఒక గవర్నింగు బాడీలో ఒక డైరెక్టరు | మినిస్టరు ఇన్‌ఛార్జి |

# ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త (సవరణ) చట్టము 2019

# ANDHRA PRADESH LOKAYUKTA (AMEND-MENT) ACT 2019 ACT.NO.220 F 2019

ఈ క్రింద పేర్కొన్న, ఆంధ్రప్రదేశ్ శాసన నిర్మాణ మండలి యొక్క శాసనము, రాష్ట్ర గవర్నరు యొక్క ఆమోదమును 14-8-2019 న పొందినది మరియు పేర్కొనబడిన ఆమోదము మొట్టమొదటిగా, ఆంధ్రప్రదేశ్ అధికార రాజపత్రములో 16-8-2019 న సాధారణ సమాచారము కొరకు ప్రచురించ బడుచున్నది.

**2019 యొక్క చట్టము సంఖ్య.22**

"ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టము 1983" ను మరింత సవరించుటకు ఒక చట్టము

**1. సంక్షిప్త శీర్షిక మరియు ప్రారంభము :-**

**(SHORT TITLE AND COMMENCEMENT) :-**

(1) ఈ చట్టము "ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త (సవరణ) చట్టము 2019" అని పిలువబడవచ్చును.

(2) అది, రాష్ట్ర ప్రభుత్వము, నోటిఫికేషను చేత, నియమించు, అటువంటి తేదీన అమలులోనికి వచ్చును.

**(2) సెక్షను (3) యొక్క సవరణ - (AMENDMENT OF SECTION:3) :-**

"ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టము 1983" లో సెక్షను (3) సబ్ సెక్షను (1) కి మినహాయింపు నిబంధన యొక్క క్లాజు (a) కు బదులు, ఈ క్రింద పేర్కొనబడిన, క్లాజు, చేర్చబడవలెను :- అనగా,

(a) :- లోకాయుక్త గా నియమించబడవలసిన ఒక వ్యక్తి, ఒక హైకోర్టు యొక్క న్యాయాధిపతి లేదా ఒక పదవీ విరమణ చేసిన న్యాయాధిపతి, అయి ఉండవలెను.

# ఆంధ్రప్రదేశ్ నిఘా కమిషన్

# ANDHRA PRADESH VIGILANCE COMMISSION

## ఆంధ్రప్రదేశ్ నిఘా కమిషన్ - నిఘా కమీషను యొక్క అధికార పరిధి, అధికారములు మొదలగు వాటిని నిర్వచించు పథకము

## ANDHRA PRADESH VIGILANCE COMMISSION - SCHEME DEFINING JURISDICTION, POWERS etc.. OF VIGILANCE COMMISSION G.O. MS.NO.421 GAD 3-8-1993)

**1. ప్రారంభిక వివరణ – (PREAMABLE) :-**

రాష్ట్ర ప్రభుత్వము, గతములో, ఉనికిలో ఉన్న నిఘా కమీషన్‌ను పునరుద్ధరించుటకు నిశ్చయించినది మరియు దాని యొక్క ఆదిలోని, పాత్ర మరియు విధులను కూడ పూర్వ స్థితికి తెచ్చుటకు నిశ్చయించినది.

**(2) స్థాపన - (CONSTITUTION) :-** రాష్ట్ర నిఘా కమీషను "ఆంధ్రప్రదేశ్ నిఘా కమీషను" గాను మరియు ఆహోదాకు, నియమించబడిన వ్యక్తి "నిఘా కమీషనరు" గాను పిలువబడతారు మరియు, అతడు, ఒక పూర్ణకాల అధికారిగా (full time officer) ఉండెదరు (ఇప్పటి తదుపరి ఒక కమీషన్‌గా ప్రస్తావించబడు వారు)

**(3) అధికారములు - (POWERS) :-**

నిఘా కమీషను, ఒక ముఖ్య కార్యదర్శిని, ప్రిన్సిపల్ సెక్రటరీని, ఎక్స్ అఫిషియో, ప్రిన్సిపల్ సెక్రటరీని, ప్రత్యేక కార్యదర్శిని, కార్యదర్శిని, మరియు ఎక్స్ అఫిషియో కార్యదర్శిని, విషయానుసారముగా, వారికి సంబంధించిన విషయములు / నివేదికలకు సంబంధించి, సంబోధించెదరు (address). దాని అధికారములు మరియు విధుల వినియోగములో, అది ఏదేని విభాగమునకు అయినను, విధేయ హోదా (sub-ordinate) లో ఉండదు మరియు అది ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను వలె స్వతంత్రత మరియు స్వయంప్రతిపత్తిని, (Independence and Autonomy) కలిగి ఉండును.

**(4) నిఘా కమీషనరు - THE VIGILANCE COMMISSIONER :-**

ఒక నిఘా కమీషనరు :–

(a) రాష్ట్ర గవర్నరు చేత, అతని సంతకము మరియు ముద్ర కలిగిన ఒక వారెంటు చేత నియమించబడెదరు.

(b) అతని పదవి నుండి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను యొక్క ఒక ఛైర్మను లేదా ఒక సభ్యుడిని తొలగించుటకు ఏర్పాటు చేయబడిన పద్ధతిలో తప్ప, తొలగించబడుటకు లేదా తాత్కాలికముగా తొలగించబడుటకు వీలు లేదు.

**(5) <u>నిఘా కమీసనరు విధులు</u> :-**

**(DUTIES OF VIGILANCE COMMISSIONER) :-**

ఒక నిఘా కమీషనరు, వివిధ సమయములలో, కమీషన్ కు కేటాయించబడిన విధులు మరియు బాధ్యతల యొక్క సరి అయిన నిర్వహణకు బాధ్యత వహించవలెను మరియు ప్రభుత్వము చేత, వివిధ సమయములలో, ప్రకటించబడవలసిన, పరిపాలనలో నైతిక నిష్ఠ మరియు నిష్పక్ష పాతత్వము యొక్క నిర్వహణకు సంబంధించిన అన్ని విషయములకు సంబంధించి విభాగములు / ప్రభుత్వ అధీనబద్ధ సంస్థ / ప్రభుత్వ కంపెనీలు మరియు అటువంటి ఇతర సంస్థలకు సలహా ఇచ్చుట మరియు సాధారణముగా, పనిని సమన్వయించుటకు బాధ్యత వహించవలెను.

**(6) <u>కమీషన్ యొక్క అధికార పరిధి మరియు అధికారములు</u> :-**

<u>(JURISDICTION AND POWERS OF THE COMMISSION)</u> :-

ఒక నిఘా కమీషన్, రాష్ట్రము యొక్క కార్య నిర్వహణాధికారములు విస్తరించు విషయములకు సంబంధించి, అధికార పరిధి మరియు అధికారములు కలిగి ఉండును. నిఘా కమీషను యొక్క అధికారములు మరియు విధులు ఈ క్రింద, పేర్కొనబడిన విధముగా ఉండును :–

(i) ఒక ప్రభుత్వ ఉద్యోగి, ఒక All India Service యొక్క సభ్యుడు కూడ, కలుపుకొనబడి, ఒక అనుచిత ఉద్దేశ్యము కొరకు లేదా ఒక అవినీతి పద్ధతిలో వ్యవహరించినారని, అనుమానించబడిన లేదా ఆరోపించబడిన, ఒక వ్యవహారము లోనికి, ఒక విచారణను ఆదేశించుట ;

(ii) ఒక విచారణ లేదా ఒక పరిశోధనను ఈ క్రింద పేర్కొనబడిన విషయములకు/ / వ్యక్తులకు సంబంధించి, చేయబడుటకు ఒక చర్య తీసుకొనుట :–

(a) ఒక ప్రభుత్వ ఉద్యోగి, అతడి అధికారములను, అనుచితమయిన లేదా అవినీతి ఉద్దేశ్యములకు వినియోగించినారు లేదా వినియోగించుట నుండి నిలువరించబడినారు;

(b) ఒక ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించి, అవినీతి, దుష్ప్రవర్తన లేదా నిజాయితీ లేకపోవుట లేదా ఇతర రకముల అనుచిత చర్య (malpractice) లేదా తగనిపని (misdemeanour) యొక్క ఏదేని ఫిర్యాదు.

వివరణ :- ముందు పేర్కొనబడిన క్లాజులలో వినియోగించబడిన "అవినీతి" అనుమాట, "అవినీతి నిరోధకచట్టము, 1988" యొక్క నిబంధనల క్రింద, అధికార విధుల యొక్క నిర్వహణలో, నేరపూరిత దుష్ప్రవర్తన (criminal misconduct) వలె, అదే అర్థమును, కలిగి ఉండును :

(iii) ఒక కమీషనరును, ప్రభుత్వము చేత వివిధ సమయములలో ప్రకటించబడిన విధముగా, డిపార్టుమెంటులు/ప్రభుత్వ అధీనబద్ధ సంస్థలు / ప్రభుత్వ కంపెనీలు మరియు ఇతర అటువంటి సంస్థలలోని, నిఘా మరియు అవినీతి పనిమీద, ఒక సాధారణ నియంత్రణ మరియు అజమాయిషీని వినియోగించుటకు సహాయము చేయుటకు, అటువంటి అన్ని, డిపార్టుమెంటులు/ప్రభుత్వ అధీన సంస్థలు/ ప్రభుత్వ కంపెనీలు/ మరియు అటువంటి ప్రభుత్వము చేత వివిధ సమయములలో, ప్రకటించ బడవలసిన ఇతర సంస్థల నుండి, రికార్డులు, నివేదికలు మరియు వివరణ నివేదికలు కోరుట;

(iv) అతని ప్రత్యక్ష నియంత్రణ క్రింద, మరింత చర్యకు, అతడు అవసరమని, భావించిన అటువంటి ఫిర్యాదులు, సమాచారము లేదా విషయములను, ఈ క్రింద పేర్కొనబడిన, ఏదేని రకమయిన వాటిని, ఇచ్చివేయవచ్చును :-

(a) అవినీతి నిరోధక శాఖను, ఒక క్రమమయిన కేసును రిజిష్టరు చేసి మరియు పరిశోధన చేయమని కోరుట; లేదా

(b) ఒక ఫిర్యాదును, సమాచారమును, లేదా కేసును, దర్యాప్తు కొరకు;

(1) అవినీతి నిరోధక శాఖకు అప్పగించుట; లేదా

(2) సంబంధిత విభాగమునకు / ప్రభుత్వ అధీన బద్ధ సంస్థకు / సంబంధిత ప్రభుత్వ కంపెనీకి మరియు, ప్రభుత్వము చేత, వివిధ సమయములలో, ప్రకటించబడవలసిన, అటువంటి ఇతర సంస్థలకు, అప్పగించవచ్చును;

(v) పై ప్యారాగ్రాఫ్ (iv) (b) (i)లో ప్రస్తావించబడిన వ్యాజ్యములలో మరియు, అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు చేసిన అన్ని ఇతర వాజ్యములలో, స్వయం ప్రేరిత (suomoto) దర్యాప్తులు కలుపుకొనబడి, దర్యాప్తు యొక్క ప్రాథమిక నివేదిక, అవినీతి నిరోధక శాఖ చేత, నిఘా కమీషన్‌కు, సమర్పించబడుతుంది. దాని ఒక నకలు, ACB చేత సాధారణ పరిపాలనా విభాగము (GAD) (SC-F) కు మరియు సంబంధిత విభాగము/ / ప్రభుత్వ అధీన బద్ధ సంస్థకు / ప్రభుత్వ కంపెనీకి / మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో, ప్రకటించబడవలసిన అటువంటి ఇతర సంస్థలకు కూడ పంపబడువచ్చును. ఒక నిఘా కమీషను, ఒక క్రమమయిన దర్యాప్తు, అవసరమా? లేదా అను విషయమును పరిశీలించును. ఒక సక్రమమయిన దర్యాప్తు, నిఘా కమీషను, చేత All India Service సభ్యులు మరియు విభాగ అధిపతులు (HOD's) కాకుండ, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు

వ్యతిరేకముగా, అవసరమని భావించబడిన ఎడల, అది, అవినీతి నిరోధక శాఖకు, ఒక సక్రమ దర్యాప్తును నిర్వహించుటకు, అధికారము ఇచ్చును మరియు ఆ సమాచారము సాధారణ పరిపాలనా విభాగము (GAD) (SC-F) కు, మరియు సంబంధిత విభాగము/ ప్రభుత్వ అధీనబద్ధ సంస్థ/ప్రభుత్వ కంపెనీ మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో ప్రకటించబడవలసిన అటువంటి సంస్థలకు, ఇవ్వబడవలెను. ఎట్లయినను, ఒక సక్రమమయిన దర్యాప్తు, నిఘా కమీషను చేత అవసరము లేదని, భావించబడిన ఎడల, అది మరింత తదుపరి చర్యకు, సంబంధిత విభాగము / ప్రభుత్వ అధీనబద్ధ సంస్థ/ /ప్రభుత్వ కంపెనీ / మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో ప్రకటించబడవలసిన, అటువంటి, ఇతర సంస్థకు, తగిన సలహా ఇచ్చును.

All India Services సభ్యులు మరియు విభాగ అధిపతులు (HOD's)ల విషయములకు సంబంధించి, నిఘా కమీషను చేత ఒక సక్రమమయిన దర్యాప్తు అవసరమని భావించబడినపుడు, కమీషను, ప్రభుత్వము యొక్క ముఖ్య కార్యదర్శితో సంప్రదించిన పిదప మాత్రమే, అవినీతి నిరోధక విభాగమును, దర్యాప్తు ప్రారంభించుటకు అధికారము ఇచ్చును మరియు ఆ విషయమును, సాధారణ పరిపాలనా విభాగము (GAD) (SC-D) కు మరియు సంబంధిత సెక్రటేరియట్ యొక్క విభాగమునకు తెలియచేయును. ఎట్లయినను, నిఘా కమీషను చేత, ఒక సక్రమమయిన దర్యాప్తుకు అవసరము లేదని భావించబడినపుడు, అది ప్రభుత్వము యొక్క ముఖ్య కార్యదర్శికి, మరింత చర్యకు, సలహాను ఇచ్చును.

అన్ని వ్యాజ్యములలో, అవినీతి నిరోధక విభాగము చేత దర్యాప్తు యొక్క ఒక అంతిమ నివేదిక, సంబంధిత విభాగమునకు / ప్రభుత్వ అధీన సంస్థకు / ప్రభుత్వ కంపెనీ మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో, ప్రకటించబడవలసిన, అటువంటి ఇతర సంస్థకు, నిఘా కమీషను ద్వారా, పంపబడవలెను; అట్లయినను, అటువంటి నివేదికలు, All India Services Officer సభ్యులు మరియు విభాగ అధిపతులకు వ్యతిరేకముగా సమర్పించబడినవి, నిఘా కమీషను ద్వారా, ప్రభుత్వము యొక్క ముఖ్య కార్యదర్శికి సమర్పించబడును; మరియు దానివలన, ఆ నివేదిక మరియు ఇతర సంబంధిత ఆ రికార్డు యొక్క సమీక్ష మీదట, నిఘా కమీషను, సంబంధిత విభాగము / ప్రభుత్వ అధీన బద్ధ సంస్థ / ప్రభుత్వ కంపెనీ మరియు వివిధ సమయములలో ప్రభుత్వము చేత ప్రకటించబడవలసిన అటువంటి ఇతర సంస్థ / ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి, విషయానుసారముగా, మరింత కొనసాగింపు చర్యకు సలహా ఇవ్వవచ్చును. దర్యాప్తు యొక్క నివేదిక యొక్క ఒక నకలు, అవినీతి నిరోధక బ్యూరో చేత, సాధారణ పరిపాలనా విభాగము (SC-F) నకు మరియు సంబంధిత విభాగము / ప్రభుత్వ అధీన బద్ధ సంస్థ / ప్రభుత్వ కంపెనీ మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో నోటిఫై చేయబడవలసిన, అటువంటి ఇతర సంస్థలకు / ప్రభుత్వము యొక్క ముఖ్య కార్యదర్శికి, విషయానుసారముగా, పంపబడును.

ప్యారాగ్రాఫ (iv) (b)(2) లో ప్రస్తావించబడిన కేసులకు సంబంధించి, ఒక విభాగము చేత / ప్రభుత్వ అధీన బద్ధ సంస్థ చేత / ప్రభుత్వ కంపెనీ చేత మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో, ప్రకటించబడిన అటువంటి ఇతర సంస్థల చేత చేయబడిన దర్యాప్తు యొక్క నివేదిక, నిఘా కమీషన్‌కు, దానిమీద మరింత చర్యకు, దాని సలహా కొరకు, సమర్పించబడును.

ఒక అవినీతి వ్యతిరేక బ్యూరో, జాగ్రత్తతో కూడిన విచారణలను/చట్ట ప్రకారము నిర్ణయించబడిన విచారణలను / పరిశోధనను నిర్వహించ వలెను మరియు గవర్నమెంటు మెమోలు 163/ SC-D/83-2, GA (SC-D) Dept, Dt:30-3-1983 మరియు 163/SC-D/83-2 లలో అప్పగించబడిన స్వయం నిర్ణయ (suo moto) అధికారములకు అనుగుణముగా, కేసులను రిజిష్టరు చేయవలెను.

అట్లయినను, అవినీతి వ్యతిరేక బ్యూరో చేత, తనకు తానుగా, దర్యాప్తుకు తీసుకొనబడిన కేసులలో, వేనిలో, ఆ కేసులలో మరింత దర్యాప్తుకు ఆధారము లేదు అనునది, బ్యూరో యొక్క పరిశీలన అయిఉన్నపుడు, సంబంధిత ప్రాథమిక/వివేక పూరిత విచారణ నివేదికలు, నిఘాకమీషనుకు సమర్పించబడతాయి మరియు సాధారణ పరిపాలనా విభాగమునకు, రెండు నకళ్ళు, సలహా కొరకు కూడ సమర్పించబడతాయి.

(vi) అవినీతి వ్యతిరేక బ్యూరో యొక్క అంతిమ నివేదికల మీద తదుపరి చర్య, మరియు ప్రభుత్వ విభాగము / ప్రభుత్వ అధీనబద్ధ సంస్థ (undertaking) ప్రభుత్వ కంపెనీ మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో ప్రకటించబడవలసిన అటువంటి ఇతర సంస్థల యొక్క అంతిమ నివేదికల మీద, తదుపరి చర్య, ఈ క్రింది విధముగా ఉండును.

(i) ఒక శాసన బద్ధ న్యాయస్థానములో ప్రాసిక్యూషను;

(ii) All India Service Officer లు మినహాయించబడి, అందరు గెజిటెడ్ అధికారులకు సంబంధించి, క్రమశిక్షణా కార్య వ్యవహారముల కొరకు, ట్రిబ్యునల్ చేత విచారణలు;

(iii) విభాగీయ దర్యాప్తు కొరకు (Department Enquiry), ప్రభుత్వము చేత నియమించబడవలసిన కమీషనరుల చేత విచారణ;

(iv) విభాగీయ విచారణ కొరకు, ఒక కమీషనరు చేత కాకుండ, విభాగీయ విచారణ;

(vii) అవినీతి వ్యతిరేక బ్యూరో, దానిచేత, పరిశోధన చేయబడిన అన్ని కేసులలో, అంతిమ నివేదికలను, వేటిలో ప్రాసిక్యూషను ప్రారంభించబడవలెనని అది భావించిన వాటిని, విజలెన్సు విభాగము ద్వారా, సంబంధిత విభాగము / ప్రభుత్వ అధీనబద్ధ సంస్థ/ ప్రభుత్వ కంపెనీ మరియు ప్రభుత్వము చేత ప్రకటించబడవలసిన అటువంటి ఇతర సంస్థకు

సమర్పించును మరియు ఒక నకలును కూడ, అదే సమయములో, సాధారణ పరిపాలనా విభాగము (SC-F) నకు, మరియు సంబంధిత విభాగమునకు / ప్రభుత్వ అధీన బద్ధ సంస్థకు / ప్రభుత్వ కంపెనీకి మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో ప్రకటించబడవలసిన అటువంటి ఇతర సంబంధిత సంస్థలకు, ఏదేని వ్యాఖ్యానముల కొరకు (comments), నివేదిక స్వీకరించబడిన తేదీ నుండి 21 రోజులలోపు, ఒక విభాగము / ప్రభుత్వ అధీనబద్ధ సంస్థ / ప్రభుత్వ కంపెనీ/ మరియు ప్రభుత్వము చేత, వివిధ సమయములలో, ప్రకటించబడవలసిన అటువంటి ఇతర సంస్థల చేత, వేటిని, అటువంటి సంస్థలు, విజిలెన్సు కమీషన్‌కు సమర్పించుటకు, కోరవచ్చును;

(viii) నిఘా కమీషను, కేసును పరీక్షించిన పిదప మరియు క్రమశిక్షణ అధారిటీ నుండి స్వీకరించబడిన, ఏదేని వ్యాఖ్యానములను విచారించిన మీదట, సంబంధిత, విభాగము/ ప్రభుత్వ అధీన బద్ధ సంస్థ / ప్రభుత్వ కంపెనీ మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో ప్రకటించవలసిన అటువంటి ఇతర సంస్థలను, సాధారణ పరిపాలనా విభాగము (SC-F) నకు, ఒక నకలుతో, ప్రాసిక్యూషను మంజూరు చేయబడవలెనా, వద్దా అను విషయముపై సలహా ఇచ్చును. దాని తదుపరి, ఆదేశములు, ప్రభుత్వములోని, సంబంధిత పరిపాలనా విభాగము చేత, అన్ని గెజిటెడ్ అధికారులు మరియు నాన్‌గెజిటెడ్ అధికారులు మరియు విషయానుసారముగా, ప్రభుత్వ అధీన బద్ధ సంస్థ / ప్రభుత్వ కంపెనీ మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో ప్రకటించబడవలసిన, అటువంటి ఇతర సంస్థల చేత, ఇవ్వబడును. ప్రభుత్వము చేత / ప్రభుత్వ అధీన బద్ధ సంస్థ చేత / ప్రభుత్వ కంపెనీ చేత మరియు ప్రభుత్వము చేత ప్రకటించబడవలసిన, వివిధ సమయములలో, అటువంటి సంస్థ చేత ఇవ్వబడిన, అంతిమ ఆదేశముల యొక్క ఒక నకలు, తప్పనిసరిగా, అన్ని అటువంటి కేసులలో, నిఘా కమీషనుకు, సమర్పించబడవలెను:

(ix) క్రమశిక్షణ కార్యవ్యవహారములకు సంబంధించి, ట్రిబ్యునల్‌కు ప్రస్తావించబడిన అన్ని కేసులలో, దాని యొక్క అంతిమ నివేదిక, సంబంధిత పరిపాలనా విభాగము చేత, సలహాకు, సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి మీద విధించబడవలసిన జరిమానాకు సంబంధించి, తాత్కాలిక తీర్మానమునకు మరియు అంతిమ తీర్మానమునకు వచ్చుటకు ముందు, నిఘా కమీషన్‌కు ప్రస్తావన చేయబడును. నిఘా కమీషను, సంపూర్ణ రికార్డు ను పరీక్షించును మరియు తదుపరి చర్యకు పరిపాలన విభాగమునకు సలహా ఇచ్చును. ప్రభుత్వము చేత ఇవ్వబడిన అంతిమ ఆదేశముల యొక్క ఒక నకలు, అటువంటి అన్ని విషయములలో, తప్పని సరిగా నిఘా కమీషన్‌కు సమర్పించబడవలెను.

(x) రాష్ట్ర ప్రభుత్వము, నిఘా కమీషన్‌లో సంప్రదించిన పిదప, అన్ని విభాగముల కొరకు, విభాగ దర్యాప్తు కొరకు (Departmental Enquiry) ఒక కమీషనర్‌ల జాబితాను (Panel) తయారుచేయును. నిఘా కమీషను, ప్రభుత్వమునకు, ఒక ప్రభుత్వ ఉద్యోగికి వ్యతిరేకముగా, ఒక దర్యాప్తును నిర్వహించుటకు, క్రమశిక్షణ కార్యవ్యవహారముల కొరకు ట్రిబ్యునల్‌కు ప్రస్తావించబడని అన్ని కేసులను, ఆ జాబితాలోని ఒక కమీషనర్‌కు సమర్పించమని, సలహా ఇవ్వవచ్చును. అటువంటి కమీషనరు యొక్క అంతిమ నివేదిక, నిఘా కమీషన్ కు సలహా కొరకు, సమర్పించ బడును. సంబంధిత ప్రభుత్వ విభాగము, విభాగ దర్యాప్తుల కొరకు కమీషనరు యొక్క నివేదికను పరిశీలించిన పిదప మరియు దానిమీద, నిఘా కమీషనరు యొక్క సలహాను పరిశీలించిన పిదప, అంతిమ ఆదేశములను, A.P.Civil Services (CCA) Rules లేదా All India Services (D&A) Rules క్రింద జరిమానాను/ దండనను విధించుచూ, ఇచ్చును. ప్రభుత్వము చేత ఇవ్వబడిన అంతిమ ఆదేశముల యొక్క ఒక నకలు, అటువంటి అన్ని కేసులలో, నిఘాకమీషన్‌కు, దాని రికార్డు కొరకు, సమర్పించబడవలెను ;

(xi) నిఘాకమీషను, ఒక ప్రత్యేక కేసు యొక్క వాస్తవములను పరిగణలోనికి తీసుకొని, రాష్ట్ర ప్రభుత్వమును లేదా ప్రభుత్వ అధీన బద్ధ సంస్థను / ప్రభుత్వ కంపెనీని / ప్రభుత్వము చేత వివిధ సమయములలో ప్రకటించబడవలసిన అటువంటి ఇతర సంస్థను దర్యాప్తును, విభాగ దర్యాప్తుల యొక్క కమీషనరు (Commissioner for Departmental Enquiries) లేదా క్రమశిక్షణా కార్యవ్యవహారముల యొక్క ట్రిబ్యునల్ చేత కాకుండ, విభాగపరముగా (Departmentally) నిర్వహించమని సలహా ఇవ్వవచ్చును. అటువంటి విభాగ దర్యాప్తునకు సంబంధించిన, అంతిమ నివేదిక, సలహా కొరకు, నిఘా కమీషనుకు సమర్పించబడుతుంది. సంబంధిత ప్రభుత్వ విభాగము, అటువంటి నివేదికను పరిశీలించిన పిదప మరియు దానిమీద నిఘా కమీషనరు యొక్క సలహాను విచారణ చేసిన పిదప, A.P.C.S. (C.C.A) Rules క్రింద జరిమానాను విధించుచూ, అంతిమ ఆదేశములు ఇచ్చును. అటువంటి, అన్ని కేసులలో, ఇవ్వబడిన అంతిమ ఆదేశముల యొక్క ఒక నకలు, నిఘా కమీషన్‌కు, రికార్డు కొరకు, సమర్పించబడవలెను;

(xii) ఎట్లయినను, ఎక్కడ, వివేచనాధికారములు, అనుచిత లేదా అవినీతి ఉద్దేశ్యములు / ప్రయోజనముల కొరకు వినియోగించబడినవని, అగుపించినపుడు, నిఘా కమీషను, సంబంధిత విభాగమును / ప్రభుత్వ అధీన బద్ధ సంస్థను / ప్రభుత్వ కంపెనీని మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో ప్రకటించబడవలసిన అటువంటి ఇతర సంస్థలను, సంబంధిత ప్రభుత్వ ఉద్యోగికి వ్యతిరేకముగా, తగిన చర్య తీసుకొనబడవచ్చునని,

సలహా ఇచ్చును; మరియు, ఆచరణ యొక్క కార్య విధానము, అవినీతిని లేదా దుష్ప్రవర్తనను ప్రోత్సహించునదిగా లేదా వాటిని అవకాశము ఇచ్చునదిగా ఉన్నదని, అగుపించినపుడు, నిఘా కమీషను, అటువంటి కార్యవిధానము లేదా ఆచరణ, ఒక ప్రత్యేకమయిన పద్ధతిలో, తగిన విధముగా మార్పు చేయబడవలెనని, సలహా ఇవ్వవచ్చును;

(xiii) నిఘా కమీషను, అది తగినదని భావించిన అటువంటి, విరామములలో (intervals), పరిపాలన యొక్క కార్య విధానము మరియు ఆచరణ యొక్క పున:సమీక్షను, పరిపాలన యొక్క అన్ని విభాగములలో నైతిక నిష్టత/చిత్తశుద్ధి యొక్క అమలుకు, అవి సంబంధము కలిగి ఉన్నంతవరకు, ప్రారంభించవచ్చును;

(xiv) నిఘాకమీషను, అవసరమని భావించిన, అటువంటి గణాంకములు మరియు ఇతర సమాచారమును సేకరించ వచ్చును;

(xv) నిఘా కమీషను, దాని సిఫారసుల మీద తీసుకొనబడిన చర్య యొక్క సమాచారమును, పొందవచ్చును ;

(xvi) ఒక నిఘా కమీషను, సాధారణ పరిపాలనా విభాగము (SC-D) లో గల ప్రభుత్వమునకు, దాని యొక్క కార్య కలాపములపై, ఒక వార్షిక నివేదికను, దానిచేత చేయబడిన ఏదేని, సిఫారసులకు, ఏవి, ఆమోదించబడలేదో మరియు తగిన చర్యలు తీసుకొనబడలేదో వాటిపై ప్రత్యేకమయిన సావధానమును కోరుచూ, సమర్పించును మరియు ఆ నివేదిక మరియు నిఘా కమీషను యొక్క ఏదేని సిఫారసులను ఆమోదించనందుకు కారణములను వివరించు, ఒక మెమోరాండముతో కలుపుకొని, సాధారణ పరిపాలనా విభాగముచేత, రాష్ట్ర శాసన నిర్మాణ మండలి ముందు ఉంచబడవలెను.

**(7) <u>ఉద్యోగులు - (STAFF)</u> :-**

నిఘా కమీషను చేత నిఘా కమీషనరు తో సంప్రదించిన మీదట, దానియొక్క సరి అయిన విధులు మరియు బాధ్యతల యొక్క నిర్వహణ కొరకు, అవసరమయిన, అటువంటి ఉద్యోగులు, ఏర్పాటు చేయబడెదరు.

**(8) <u>నిఘా అధికారులు - (VIGILANCE OFFICERS)</u> :-**

ప్రతి శెక్రటేరియట్ విభాగమునకు, ఒక ముఖ్య నిఘా అధికారి (Chief Vigilance Officer) ఉంటారు మరియు అన్ని దిగువ హోదా మరియు అనుబంధ కార్యాలయములు మరియు అన్ని ప్రభుత్వ అధీన సంస్థలు / ప్రభుత్వ కంపెనీలు మరియు ప్రభుత్వము చేత ప్రకటించబడవలసిన అన్ని అటువంటి సంస్థలలో, నిఘా

అధికారులు ఉంటారు. ఒక ముఖ్య నిఘా అధికారి, ప్రభుత్వము యొక్క ఒక డెప్యూటి సెక్రటరీ హోదాకు తక్కువగాని, హోదాను కలిగి ఉంటారు మరియు ఒక నిఘా అధికారి, విభాగము, (Department) యొక్క సీనియరు అధికారులనుండి ఎంపిక చేయబడతారు. ప్రభుత్వ అధీన బద్ధ సంస్థలు / ప్రభుత్వ కంపెనీలు మరియు ప్రభుత్వము చేత వివిధ సమయములలో ప్రకటించబడవలసిన అటువంటి సంస్థలలో, నిఘా అధికారులు, నిఘా కమీషన్‌తో సంప్రదించిన పిదప, అధీనబద్ధ సంస్థ యొక్క ముఖ్యాధికారి చేత నిర్ణయించబడినట్లుగా, అటువంటి హోదాను కలిగి ఉండెదరు. ముఖ్య నిఘా అధికారులు (Chief Vigilance Officers), నిఘా కమీషన్‌తో సంప్రదించిన పిదప నియమించబడతారు మరియు దిగువ హోదా మరియు అనుబంధ కార్యాలయములలో నిఘా అధికారులు, సంబంధిత విభాగము యొక్క ముఖ్య నిఘా అధికారి (Chief Vigilance Officer) తో సంప్రదించిన మీదట, నియమించబడెదరు. నిఘా కమీషను చేత అభ్యంతరము లేవనెత్తబడిన, ఏ వ్యక్తి కూడ, ముఖ్య నిఘా అధికారిగా నియమించబడరు.

**(9) నిఘా అధికారుల విధులు - (DUTIES OF VIGILANCE OFFICERS) :-**

ముఖ్య నిఘా అధికారులు మరియు నిఘా అధికారులు, నిఘా కమీషను మరియు విభాగముల మధ్య ఒక అనుసంధానముగా ఉండుటకు అదనముగా, ప్రభుత్వమునకు శెక్రటరీకి, సంబంధిత విభాగములో, లేదా ప్రభుత్వము యొక్క అధీన బద్ధ సంస్థ యొక్క ముఖ్యఅధికారికి, (head) / ప్రభుత్వ కంపెనీకి / ప్రభుత్వము చేత వివిధ సమయములో ప్రకటించబడవలసిన అటువంటి సంబంధిత ఇతర సంస్థలలోని, ఒక విభాగము / ప్రభుత్వ అధీన బద్ధ సంస్థ / ప్రభుత్వ కంపెనీ / వివిధ సమయములలో ప్రభుత్వము చేత ప్రకటించబడవలసిన అటువంటి ఇతర సంస్థలలో, అవినీతి, దుష్ప్రవర్తన మరియు అనుచిత చర్యలతో (malpractices) పోరాటము చేయుటలో, ప్రత్యేక సహాయకులుగా, వ్యవహరించెదరు. ఒక ముఖ్య నిఘా అధికారి అనుబంధ మరియు దిగువ హోదా కార్యాలయములోని, ఇతర నిఘా అధికారుల యొక్క కార్యకలాపములను సమన్వయించుటకు మార్గదర్శకము చేయుటకు (guiding) బాధ్యత వహించెదరు మరియు ఇతర సంస్థ యొక్క నిఘా అధికారుల కార్యకలాపములను కూడ, వేటికి సంబంధించి, అతని విభాగము, శాసన నిర్మాణమండలికి బాధ్యత వహించవలెనో, వాటిని కూడ, సమన్వయించెదరు.

**(10) జిల్లా కలెక్టర్లు ముఖ్య నిఘా అధికారులుగా ఉండుట - (DISTRICT COLLECTORS TO BE CHIEF VIGILANCE OFFICERS) :-**

జిల్లాల యొక్క కలెక్టర్లు వారి అధికార పరిధిలో ముఖ్య నిఘా అధికారులుగా (Chief Vigilance Officers) ఉండెదరు; వారి విధులు ఈ క్రింద పేర్కొనబడిన విధముగా ఉండును :-

(1) ప్రభుత్వము చేత వివిధ సమయములలో ఇవ్వబడిన ఆదేశముల ప్రకారము జిల్లా ప్రమాణములో (level), ఏదేని ఫిర్యాదులు, సమాచారము లేదా విషయమును సత్వర దర్యాప్తుకు, సంబంధిత విభాగ అధికారులకు, అప్పగించుట;

అట్లయినను, గెజిటెడ్ అధికారులకు సంబంధించి, సంబంధిత కలెక్టరు, తానే స్వయముగా దర్యాప్తును నిర్వహించెదరు ;

అట్లయినను, ఇంకను, ఎక్కడ ఒక కలెక్టరు, అటువంటి దర్యాప్తు / విచారణ, అవినీతి వ్యతిరేక బ్యూరోకు అప్పగించుట అవసరమని భావించినపుడు, అతడు, సంబంధిత ఫిర్యాదు, సమాచారము, లేదా కేసును, అతని అభిప్రాయములతో, తదుపరి చర్యకు, నిఘా కమీషన్‌కు (Vigilance Commission) సమర్పించెదరు;

(ii) అతడి అధికార పరిధిలోని, అవినీతి వ్యతిరేక బ్యూరో యొక్క అధికారులతో, అవినీతిని నిరోధించు ప్రయత్నములను, సమన్వయ పరచుట; మరియు

(iii) జిల్లా కార్యాలయములలోని ప్రస్తుతము ఉన్న కార్య విధానములలో అవినీతి మరియు అనుచిత చర్యలకు అవకాశము ఇచ్చు అంశములను తొలగించు ఉద్దేశ్యమునకు, వాటిని పరిశీలించబడుటకు చర్యలు తీసుకొనుట.

**(11) <u>నిఘా కమీషనరు విధులు - (DUTY OF VIGILANCE COMMISSIONER)</u> :-**

ఒక నిఘా కమీషనరు, ముఖ్య నిఘా అధికారుల యొక్క పనిని నిర్ధారించెదరు/మదింపు చేసెదరు (assess) మరియు ఆ మదింపు, ప్రభుత్వము చేత, వివిధ సమయములలో నిర్ధారించబడిన కార్య విధానమునకు అనుగుణముగా, పేర్కొనబడిన అధికారుల యొక్క ప్రవర్తనా జాబితా (character roll) లో నమోదు చేయబడును.

**(12) <u>అబద్ధపు ఫిర్యాదులు - (FALSE COMPLAINTS)</u> :-**

నిఘా కమీషను, ప్రభుత్వ ఉద్యోగులకు వ్యతిరేకముగా, అవినీతి లేదా చిత్తశుద్ధి లేమిపై అబద్ధపు ఫిర్యాదులు చేసినట్లు కనుగొనబడిన వ్యక్తులపై, అభియోగముల నమోదుకు చర్యలు తీసుకొనును.

# విభాగపు దర్యాప్తుల చట్టము 1993
# (DEPARTMENTAL ENQUIRIES ACT 1993)

## లోకాయుక్తకు సంబంధము కలిగిన సెక్షనులు :-
## (SECTIONS RELEVANT TO LOKAYUKTA ACT) :-

**ఆంధ్రప్రదేశ్ విభాగపు దర్యాప్తుల (సాక్షుల యొక్క హాజరు యొక్క అమలు మరియు పత్రముల యొక్క సమర్పణ) చట్టము 1993**

**(THE ANDHRA DEPARTMENTAL ENQUIRIES (ENFORCEMENT OF ATTENDANCE OF WITNESSES AND PRODUCTION OF DOCUMENTS) ACT 1993 (ACT 70 F 1993)**

కొన్ని విభాగపు దర్యాప్తులలో, సాక్షుల యొక్క హాజరు యొక్క అమలు కొరకు మరియు పత్రముల యొక్క సమర్పణ కొరకు ఏర్పాటుకు మరియు దానికి సబంధించిన లేదా దానికి అనుబంధమయిన విషయముల ఏర్పాటుకు చట్టము.

**1. సంక్షిప్త శీర్షిక మరియు పరిధి - (SHORT TITLE AND EXTENT) :-**

(1) ఈ చట్టము "ఆంధ్రప్రదేశ్ విభాగపు దర్యాప్తుల (సాక్షుల యొక్క హాజరు యొక్క అమలు మరియు పత్రముల సమర్పణ) చట్టము 1983 అని పిలువబడవచ్చును.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అంతటికి వర్తించును.

**2. ఈ చట్టము అమలు అగు విభాగపు దర్యాప్తులు :-**

**(DEPARTMENTAL INQUIRIES TO WHICH THE ACT SHALL APPLY) :-**

ఈ చట్టము యొక్క నిబంధనలు, ఈ క్రింది వ్యక్తులు మరియు సంస్థలకు సంబంధించి, వర్తించును :-

(a) రాష్ట్రములోని హైకోర్టు యొక్క అధికారులు మరియు ఉద్యోగులకు మరియు హైకోర్టు యొక్క దిగువ హోదా కోర్టులకు వర్తించును;

(b) రాష్ట్రములో న్యాయనిర్ణయ సేవకు నియమించబడిన వ్యక్తులకు;

(c) రాష్ట్ర వ్యవహారములకు సంబంధించి, ప్రభుత్వ ఉద్యోగము లేదా సేవకు నియమించబడిన వ్యక్తులకు;

(d) ప్రభుత్వ వ్యవహారములకు సంబంధించి, ఏదేని ఉద్యోగము లేదా సేవకు నియమించబడి ఉండి, క్రింద పేర్కొనబడిన సంస్థలకు డెప్యుటేషనులో ఉన్న వ్యక్తులకు ;

(i) రాష్ట్రములోని ఏదేని స్థానిక అధారిటీ ;

(ii) ప్రస్తుతము అములులో ఉన్న ఏదేని శాసనము చేత లేదా శాసనము క్రింద స్థాపించబడిన (ఒక స్థానిక అధారిటీ కాని) ఏదేని కార్పోరేషను, మరియు రాష్ట్ర ప్రభుత్వము చేత నియంత్రించబడుచున్నది లేదా స్వకీయమయినది (owned) ;

(iii) "కంపెనీల చట్టము 1956" యొక్క సెక్షను (617) యొక్క అర్థమునకు లోబడి ఉన్న ఏదేని కంపెనీ, దేనిలో 50 శాతము తక్కువ కాకుండ, చెల్లించబడిన మూలధనము (paid up capital) రాష్ట్ర ప్రభుత్వము యొక్క నియంత్రణలో ఉన్నది లేదా అటువంటి కంపెనీకి అనుబంధముగా ఉన్న ఏదేని కంపెనీ;

(iv) "సొసైటీల రిజిస్ట్రేషను చట్టము 1860" క్రింద లేదా "ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ఏరియా) పబ్లిక్ సొసైటీల రిజిస్ట్రేషను చట్టము 1350 ఎఫ్" క్రింద రిజిష్టరు చేయబడిన మరియు దాని అమలు / వర్తనీయతలో రాష్ట్ర ప్రభుత్వము యొక్క నియంత్రణకు లోబడి ఉన్నది.

**(5) <u>దర్యాప్తు చేయుచున్న అధారిటీకి సాక్షుల యొక్క హాజరును అమలుచేయుటకు మరియు పత్రముల యొక్క సమర్పణను అమలు చేయుటకు అధికారము</u> :-**

**<u>(POWER TO AUTHORISE, INQUIRING AUTHORITY TO ENFORCE ATTENDANCE OF WITNESSES AND PRODUCTION OF DOCUMENTS</u> :-**

(1) సెక్షను (4) క్రింద, అధీకృతుడయిన, ప్రతి దర్యాప్తు అధారిటీ (ఇప్పటి తదుపరి "ఒక అధీకృతుడయిన దర్యాప్తు" అధారిటీ అని ప్రస్తావించబడినవారు), ఈ క్రింద పేర్కొనబడిన విషయములకు సంబంధించి, ఒక దావాను (suit), విచారించునపుడు "కోడు ఆఫ్ సివిల్ ప్రొసీజరు 1908" క్రింద, ఒక సివిల్ న్యాయస్థానములో నిహితమయిన (vested) అదే అధికారములను కలిగి ఉంటారు :– అనగా

(a) ఏదేని సాక్షి యొక్క హాజరును కోరుట మరియు అమలుచేయుట మరియు అతనిని ప్రమాణము మీద పరీక్షించుట ;

(b) సాక్ష్యముగా సమర్పించబడదగిన, ఏదేని పత్రము / దస్తావేజు లేదా ఇతర వస్తువు యొక్క (material) కనుగొనబడుటను మరియు సమర్పించబడుటను (discovery and production) కోరుట;

(c) అఫిడవిట్‌ల మీద సాక్ష్యమును స్వీకరించుట;

(d) ఏదేని న్యాయస్థానము లేదా కార్యాలయము నుండి, ఏదేని ప్రభుత్వ రికార్డు లేదా దాని యొక్క ఒక నకలును కోరుట ;

(e) సాక్షులు లేదా పత్రములు / దస్తావేజుల పరీక్ష కొరకు కమీషన్‌ను ఇచ్చుట; మరియు

(f) నిర్దిష్ట పరచబడవలసిన అటువంటి ఇతర విషయములు.

**(2) పై సబ్‌సెక్షను (1)లో ఏమి నిర్దేశించబడినను, ఒక అధీకృతుడయిన దర్యాప్తు అధారిటీ :-**

(i) "ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టము 1983" క్రింద ఏదేని పరిశోధన/దర్యాప్తు ఉద్దేశ్యముల కొరకు లేదా దాని యొక్క కార్యనిర్వహణలో భాగముగా, వారి చేత పొందబడిన, ఏదేని సమాచారమునకు సంబంధించి ఏదేని సాక్ష్యమును ఇచ్చుటకు, అతని ముందు హాజరు అవమని, ఒక లోకాయుక్తను లేదా ఉపలోకాయుక్తను లేదా వారి ఉద్యోగులలో ఏదేని సభ్యుడిని, బలవంత పెట్టకూడదు లేదా అటువంటి సమాచారమునకు సంబంధించి, వారిచేత, నమోదు చేయబడిన లేదా సమకూర్చుకొనబడిన సాక్ష్యమును సమర్పించమని, బలవంత పెట్టకూడదు;

(3) ఒక అధీకృతుడయిన దర్యాప్తు అధారిటీ చేత, ఏదేని సాక్షి యొక్క హాజరు కొరకు లేదా ఏదేని పత్రము యొక్క సమర్పణకు ఇవ్వబడిన ప్రతి సమ్మనులు (process), సదరు సాక్షి లేదా ఇతర వ్యక్తి, స్వచ్ఛందముగా, నివసించుచున్న లేదా వ్యాపారము నిర్వహించుకొనుచున్న లేదా వ్యక్తి గత లాభము కొరకు పనిచేయుచున్న, ప్రదేశముపై అధికార పరిధి గల ఒక జిల్లా జడ్జి, ద్వారా బట్వాడా చేయబడవలెను మరియు అమలు చేయబడవలెను మరియు ఏదేని అటువంటి సమ్మనుల యొక్క అవిధేయత (disobedience) కొరకు ఏదేని చర్యను తీసుకొను ఉద్దేశ్యము కొరకు, అటువంటి ప్రతి సమ్మనులు (process), ఒక జిల్లా న్యాయాధిపతి చేత ఇవ్వబడిన ఒక సమ్మనులుగా పరిగణించబడును.

(4) ఈ చట్టము క్రింద, ఏదేని విభాగపు దర్యాప్తు చేయుచున్న ప్రతి అధీకృతుడు అయిన దర్యాప్తు అధారిటీ, "కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజరు 1973" యొక్క సెక్షనులు 345 మరియు 346ల ఉద్దేశ్యములు / ప్రయోజనముల కొరకు, ఒక సివిల్ న్యాయస్థానముగా పరిగణించబడతారు.

**(6) సెక్షను(5)లో నిర్దిష్ట పరచబడిన అధికారములు వినియోగించబడగల భూభాగపు అవధులు :-**

**(TERRITORIAL LIMITS IN WHICH POWERS SPECIFIED IN SECTION 5 MAY OF EXERCISED) :-**

సెక్షను(5) లో నిర్దిష్ట పరచబడిన అధికారముల వినియోగము యొక్క ఉద్దేశ్యము కొరకు, ప్రతి అధీకృతుడయిన దర్యాప్తు అధారిటీ యొక్క భూభాగపు అధికార పరిధి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మొత్తమునకు విస్తరించును :

**MODEL FORMS :-**

# FORMS OF SUMMONS TO WITNESS

[Under Section 5(3) of A.P. Departmental Inquires (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1993 (Act 7 of 1993)

(vide Memo. No. 394/Ser.C/96, Genl. Admn.(Ser.C) Dept. dated 3-7-1996

Departmental Inquiry being held in relation to Sri/Smt/Kumari .................. (name) ..............(designation) working in the ....(name of the Dept./office)

To

................................

................................

................................

(name and Address of the witness)

Whereas your attendance is required to give evidence/produce documents .................... on behalf of ............................... (name of the defendant/Dept. concerned) .....................in the above departmental Inquiry, you are hereby required (personally) to appear before this inquiring authority on the ....................day of.............(name of the month) ...........................at .................O' clock in the forenoon/afternoon, and to bring with you (or to send to this enquiry authority) ..........................(description of documents required). Your travelling allowance and daily allowance will be paid by the Inquiring Authority

on the conclusion of your evidence. If you fail to comply with this order without lawful excuse, you will be subject to the consequences of non-attendance laid down in Rule 12 Order XVI of the Code of Civil Procedure, 1908 (Act V of 1908).

Given under my hand and the seal of this inquiring authority this...... day of (name of the month)...............(year) ........................

Inquiring Authority

Note :-If you are summoned only to discover and produce a document or other material and not to give evidence, you shall be deemed to have complied with the summons if you cause such document or other material to be discovered and produced before this Inquiry Authority on the day and hour aforesaid.

Explanation :- Rule of travelling allowance and daily allowance.

(1) Travelling Allowance : Not printed.

(11) Daily Allowance: Not Printed.

(111) The witness should bring along with him proof of his monthly income like certificate of assessment of income by Income Tax Officer, certificate of employer, etc. Where no proof is brought, he will be paid TA/DA at the lower rates.

# FORM OF REQUEST FOR TRANSMITTING OF SUMMONS TO BE SERVED ON A WITNESS IN A DEPARTMENTAL INQUIRY

[Under Section 5(3) of A.P. Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1993 (Act 7 of 1993)

(vide Memo.No. 394/Ser.C/96, Genl. Admn.(Ser.C) Dept. dated 3-7-1996.

To

..............................................

(name and address of the District Judge concerned)

Sir,

Under the provisions of sub-section (3) of Section 5 of the Andhra Pradesh Departmental Inquiries (Enforcement of attendance of Witnesses and Production of Documents) Act, 1993 (Act No.7 of 1993), a summons in duplicate is herewith forwarded for service on the witness ................(name)..................... (address). You are requested to cause a copy of the said summons to be served upon the said witness and return the original to this Inquiring Authority signed by the said witness, with a statement of service endorsed threon by you.

2. A copy of the Notification No. .................. dated ........... issued by the Department ...................... of the Competent Authority under sub section(1) of Section 4 of the Andhra Pradesh Departmental. Inquiries (Enforcement of Attendance of witnesses and production of Documents) Act, 1993, conferring on the undersigned the powers specified in Section 5 of the Act, is enclosed.

Signature

Designation

Rubber Stamp bearing

name and designation.

## FORM OF AUTHORISATION TO THE INQUIRING AUTHORITY TO EXERCISE POWERS SPECIFIED IN SECTION 5 OF THE ACT

[Under Section 5(3) of A.P.Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1993 (Act 7 of 1993)]

(vide Memo. No.394/Ser.C/96, Genl.Admn. (Ser.C) Dept. dated 3-7-1996)

*(To be published in the A.P.Gazette)*

No. ..........................

Government of Andhra Pradesh

Department .................

### NOTIFICATION

Whereas the Government is of the opinion that for the purposes of the Departmental Inuiry relating to Sri ............. it is necessary to summon as witnesses/call for any document from ............

Now therefore, in exercise of the powers conferred by Section 4 of the Andhra Pradesh Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1993 (Act No.7 of 1993), the Government hereby authorises Sri ........ as the inquiring authority to exercise the power specified in Section 5 of the said Act in relation to .................

Signature

Designation

To

The Commissioner,

printing, Stationery & Stores Purchase, Hyderabad)

# FORM OF AUTHORISATION TO AN AUTHORITY NOT LOWER THAN THE APPOINTING AUTHORITY TO EXERCISE THE POWER SPECIFIED IN SECTION 4 OF THE ACT

[Under Section 4 of A.P. Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1993 (Act 7 of 1993)]

(vide Memo. No. 394/Sec.C/96, Genl. Admn.(Ser.C) Dept. dated 3-7-1996)

*(To be published in the A.P. Gazette Extraordinary)*

No ..........................

Government of Andhra Pradesh

Department ....................

## NOTIFICATION

In exercise of the powers conferred by Section 4 of the Andhra Pradesh Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1993 (Act No.7 of 1993) the Government hereby specifies .................. as an authority to exercise the power conferred on the Government in respect of (category, of Government servants) against whom a departmental Inquiry may be held.

Signature

Designation

To

The Commissioner,

Printing, Stationery & Stores Purchase, Hyderabad.

# తెలంగాణా లోకాయుక్త చట్టము 1983

# (THE TELANGANA LOKAYUKTA ACT 1983)

# ACT NO. 11 OF 1983

"ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టము 1983" భారత రాష్ట్రపతి యొక్క ఆమోదమును 25-08-1983న పొందినది. ఈ చట్టము, సంక్షిప్త శీర్షికలో "ఉపలోకాయుక్త" అను మాట తొలగించబడి మరియు సంయుక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అమలులో ఉన్న సవరణలతో 02-06-2014 తేదీన తెలంగాణా రాష్ట్రము చేత "ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ చట్టం 2014" (కేంద్ర చట్టము 6, 2014) యొక్క సెక్షను (101) క్రింద, తెలంగాణా శాసనముల యొక్క అనుసరణీయ ఆదేశము 2016 (TELANGANA ADAPTATION OF LAWS ORDER 2016) (G.O. MS NO. 45 DT 01-06-2016) ప్రకారము, అనుసరణకు (ADAPTATION) స్వీకరించబడినది.

పైన పేర్కొనబడిన అనుసరణీయ ఆదేశము ప్రకారము, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టములో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము" అను మాటకు బదులు "తెలంగాణా రాష్ట్రము", "ఆంధ్రప్రదేశ్ హైకోర్టు"కు బదులుగా "తెలంగాణా రాష్ట్ర హైకోర్టు", "ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965"కు బదులుగా "తెలంగాణా మునిసిపాలిటీల చట్టము 1965" అను మాటలు, "ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము 1994"కు బదులుగా "తెలంగాణా పంచాయతీ రాజ్ చట్టము 1994" అను మాటలు మరియు "ఆంధ్రప్రదేశ్" అను మాటకు బదులుగా "తెలంగాణా" అను మాట చేర్చబడుచూ, ఇతర అన్ని చట్టములకు, వర్తించు వాటికి కూడా, మార్పులు చేయబడినవి.

అట్లయినను, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము, "తెలంగాణా లోకాయుక్త (సవరణ) చట్టము 2017" (2017 యొక్క యాక్టు 31) చేత (తేది 02-12-2017) ముఖ్య చట్టములోని సెక్షనులు 2, 3, 5 లకు సవరణలు చేసినది మరియు సెక్షను (21A) అను అదనపు సెక్షనును కూడా చేర్చినది. ఈ సవరణలు, చేర్పులు, ఈ క్రింద పేర్కొనబడుచున్నవి.

## 1. "తెలంగాణా లోకాయుక్త చట్టము 1983"ని మరింత సవరించుటకు ఒక చట్టము 2017 యొక్క చట్టము 31:

## (AN ACT FURTHER TO AMEND THE TELANGANA LOKAYUKTA ACT 1983 ACT NO. 31 OF 2017):

1. ఈ చట్టము "తెలంగాణా లోకాయుక్త (సవరణ) చట్టము 2017" అని పిలువబడవచ్చును.

2. ఇది ప్రభుత్వము చేత, ప్రకటన ద్వారా నియమించబడవలసిన, అటువంటి తేది నుండి అమలులోనికి వచ్చును.

## 2. "తెలంగాణా లోకాయుక్త చట్టము 1983" (ఇప్పటి నుండి ముఖ్య చట్టము అని ప్రస్తావించబడుచున్నది), సెక్షను (2) లో:

(a)క్లాజు (b) లో 'సబ్‌క్లాజు (i) తదుపరి, ఈ క్రింది 'సబ్‌క్లాజు (ia), చేర్చబడవలెను. అనగా, (ia) అతని పదవికి సంబంధించిన విధులు నిర్వర్తించుటలో విఫలుడయినాడు.

(b) క్లాజు (K) లో సబ్‌క్లాజు (v) లో, ఐటం (4) లో "ప్రభుత్వము యొక్క నియంత్రణకు లోబడి ఉన్నది" అను మాటలు తొలగించబడవలెను.

(c)క్లాజు (L) కు బదులుగా, ఈ క్రింద పేర్కొనబడిన క్లాజు చేర్చబడవలెను.

(L) "శెక్రటరీ" అనగా, ప్రభుత్వమునకు పని చేయుచున్న ఒక శెక్రటరీ మరియు ఒక ముఖ్య శెక్రటరీ, ప్రత్యేక ముఖ్య శెక్రటరీ, ప్రిన్సిపల్ శెక్రటరీ, ఒక అదనపు శెక్రటరీ మరియు ఒక సంయుక్త శెక్రటరీ కూడా కలుపుకొనబడి, అని అర్థము.

## 3. ముఖ్య చట్టములో సెక్షను (3) లో సబ్‌సెక్షను (i) కి బదులుగా, దాని క్రింద గల మినహాయింపు నిబంధన కూడా కలుపుకొనబడి, క్రింద పేర్కొనబడిన, సబ్‌సెక్షను చేర్చబడవలెను, అనగా :

(1)ఈ చట్టము యొక్క నిబంధనలకు అనుగుణముగా, పరిశోధనను నిర్వహించు ఉద్దేశ్యముల కొరకు, గవర్నరు, అతని సంతకము మరియు సీలు గల ఒక వారెంటు చేత, "లోకాయుక్త" మరియు "ఉపలోకాయుక్త" లేదా "ఉపలోకాయుక్తలు" అని పిలువబడవలసిన ఒకటి లేదా ఎక్కువ వ్యక్తులను నియమించెదరు.

అట్లయినను,

(a) లోకాయుక్తగా నియమించబడవలసిన వ్యక్తి ఒక విశ్రాంత హైకోర్టు ముఖ్య న్యాయాధిపతి అయి ఉండవలెను (RETIRED CHIEF JUSTICE OF A HIGH COURT);

(b) "ఉపలోకాయుక్త" గా నియమించబడవలసిన వ్యక్తి, హైకోర్టు యొక్క ఒక విశ్రాంత న్యాయాధిపతి లేదా ఒక విశ్రాంత జిల్లా న్యాయాధిపతి అయి ఉండవలెను;

(c) లోకాయుక్త లేదా ఉపలోకాయుక్త, ఈ క్రింద పేర్కొనబడిన వ్యక్తులు కలిగి ఉన్న ఒక కమిటీ సిఫారసు మీద నియమించబడవలెను.

(i) రాష్ట్రము యొక్క ముఖ్యమంత్రి,

(ii) రాష్ట్రము యొక్క శాసన అసెంబ్లీ యొక్క స్పీకరు,

(iii) శాసన అసెంబ్లీలోని ప్రతిపక్ష నేత,

(iv) శాసన మండలి యొక్క ఛైర్మను,

(v) శాసన మండలిలోని ప్రతిపక్షనేత (LEADER OF THE OPOSITION).

## 4. ముఖ్య చట్టములో సెక్షను (5) లో:

(a) సబ్‌సెక్షను (3) కి బదులుగా, ఈ క్రింది సబ్‌సెక్షను చేర్చబడవలెను; అనగా,

(3)ఈ చట్టము క్రింద నియమించబడిన ఒక లోకాయుక్త లేదా ఒక ఉప లోకాయుక్త వారి పదవీ కాలము ముగిసిపోయిన పిదప, మరలా ప్రభుత్వము క్రింద లేదా ఏదేని అటువంటి స్థానిక అథారిటీ, కార్పొరేషను, ప్రభుత్వ కంపెనీ లేదా సొసైటీలో, సెక్షను (2) యొక్క క్లాజు (k) యొక్క సబ్‌క్లాజు (v) లో ప్రస్తావించబడినట్లు, పదవికి అర్హతను కలిగి ఉండరు.

(b) సబ్‌సెక్షను (4) లో, "ఆంధ్రప్రదేశ్ హైకోర్టు" అను మాటలకు బదులు, "తెలంగాణా రాష్ట్రమునకు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు హైదరాబాదులో గల హైకోర్టు" అను మాటలు చేర్చబడవలెను.

(c) సబ్‌సెక్షను (5) లో, "ఆంధ్రప్రదేశ్ యొక్క హైకోర్టు" అను మాటలకు బదులు "హైదరాబాదులో తెలంగాణా రాష్ట్రము యొక్క మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క హైకోర్టు" అను మాటలు చేర్చబడవలెను.

## 5. ముఖ్య చట్టములో సెక్షను (21) పిదప ఈ క్రింద పేర్కొనబడిన సెక్షను చేర్చబడవలెను. అనగా,

(21–A) ఒక లోకాయుక్త, ఉపలోకాయుక్త అధికారులు మరియు లోకాయుక్త యొక్క ఇతర ఉద్యోగులు ఈ చట్టము యొక్క ఏదేని నిబంధనలకు అనుగుణముగా పని చేయుచున్నప్పుడు లేదా పని చేయుటకు ఉద్దేశించునపుడు, "ఇండియన్ పీనల్ కోడ్ 1860" యొక్క సెక్షను (21) యొక్క అర్ధమునకు లోబడి, ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించబడతారు.